

ధ్రసచిత్రవార పత్రిక

40, పైసలు
13-3-70



"చదువులోనూ ఆటలోనూ ఆమె నేర్పు గలది!"





కాని, కొన్నాళ్లకు ముందు ఆమెకు ఎంతో నీరసంగా వుండేది. నేను ఆమెను డాక్టరికి చూపించాను.

డాక్టరు ఇలా అన్నారు: "అదనపు శక్తి కోసం మీ అమ్మాయికి రోజూ హార్లిక్స్ ఇవ్వండి."

హార్లిక్స్ త్రాగటం వల్ల ఇప్పుడు ఆమె ఉత్సాహంతో ఉబ్బి పోతున్నది!




హార్లిక్స్ ఆమెకు శక్తి ఉత్సాహములని యిచ్చింది!

పెరిగే పిల్లలకు చురుకుగా వుండుటకు కావలసిన అదనపు శక్తిని యిచ్చుటలో హార్లిక్స్ సహాయపడుతుంది. డాక్టర్లు పిల్లలకు హార్లిక్స్‌ను సిఫార్సు చేస్తారు. ఎందుకంటే అది వారికి దృఢత్వాన్నీ బలాన్నీ యిస్తుంది. మీ అమ్మాయికి కూడ హార్లిక్స్ అవసరము!

పూర్తి మీగడ గల పాలతో గోధుమ పిండి మరియు మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారములు చేర్చి తయారు చేయబడినది

హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!





NVKR

ఉత్తరాలు

కథలు

"ప్రయాణం" కథ తీసి పెట్టుకొని మళ్లీ మళ్లీ చదువ తగ్గది. బుద్ధిజీవియమైన మానవ జీవితంలో గల భయంకర సత్యాన్ని చిన్న కథలో ఇమిడ్చి రాసిన రచయిత అభినందనీయులు. చావు పుట్టుకల మధ్య మజిలీ జీవితమనే నిజాన్ని మరొక సారి జ్ఞాపకం చేశారు. వేదాలలోని సారమంతా మామూలు మాటలలో చెప్పారా అనిపించింది.

ఎస్. రంగనాయకి (ఇండోర్)

* * *

ఈమధ్య దీపావళి కథల పోటీలలో మూడవ బహుమతి పొందిన "రంగధామ్" గారు వ్రాసిన కథ చదువుట తటస్థించింది. అయితే ఆ కథ, వ్రాయడంలో ఆయన మీరు వివరించిన మొదటి నిబంధనకు కట్టుబడి వ్రాయలేదు. అది కేవలం కల్పితం కాదు. ఒక జరిగిన సంఘటన ఆధారంగా తీసుకుని ఆయన కనుగుణ్యంగా కథలోని పాత్రలను చిత్రీకరించారు. హాస్పిటలునందు జరిగిన విషయమంతా ఇంతకుముందు ఫారిన్‌లో జరిగిన ఒక సంఘటన. ఆ సంఘటన గూర్చి ఇదివరకే ఏలూరు నుండి, ఏటా వెలువడే 'తెలుసుకో తగ్గవి', అనే పుస్తకమునందు అచ్చు వేయబడింది.

ఆర్. కృష్ణ, (విశాఖపట్నం)

*** రచయిత జవాబు**

మీరు నా కథ గురించి ఆంధ్రసచిత్ర వార పత్రిక వారికి వ్రాసిన ఉత్తరం, వారు నాకు, పంపారు.

మీ ఉత్తరంలో, నా కథ గురించి, 'ఒక జరిగిన సంఘటన ఆధారంగా తీసుకుని ఆయన కనుగుణ్యంగా కథలోని పాత్రలను చిత్రీకరించారు' అని వ్రాశారు. అందుకు చాలా కృతజ్ఞుణ్ణి.

ఆనాటి కాళిదాసాది మహాకవుల దగ్గర్నుంచి ఈనాటి, సోమర్సెట్ మామ్‌లాంటి మహారచయితల వరకూ, కథా రచన, నాలాగే, జరిగిన సంఘటనలను ఆధారంగా తీసుకుని తమ కనుగుణ్యంగా కథలోని, పాత్రలను చిత్రీకరిస్తూ రాస్తూ వచ్చారు. ఇదే నా మార్గమని మీతో ఏకీభవిస్తున్నాను.

ఇక, స్వంత రచన గురించి మీ అభిప్రాయం ఎక్కడా జరగని సంఘటన గురించి రచన చేస్తేనే అది స్వంత రచన—అని తోస్తోంది. అది ఉత్తమ కథా రచన కాదు. వాస్తవికతకు ఎంతో దగ్గరగా వుంటూ, కేవలం వాస్తవం కానప్పుడే అదికథా రచనా శిల్పంగా ప్రకాశిస్తుంది,

పత్రిక వారి నిబంధనలోని సారాంశం, మరొకరి కథను కాపీ కొట్టకూడదని, గాని, జీవితంలో జరిగే నిజ సంఘటనల నాధారంగా వ్రాయవద్దని కాదు.

ఈ తేడాను మీరు గమనిస్తే, నా కథ పత్రిక, నిబంధనలకు కట్టుబడే వుందని అంగీకరిస్తారు.

ఫారిన్‌లో జరిగిన సంఘటన, ఇక్కడ జరగదని అనుకోవడం సబబు కాదే. మీరు 'మెడికో' వ్వి వ్రాశారు. కాబట్టి హాస్పిటల్‌లో అప్పుడప్పుడు అలాంటి సంఘటనలు మీకూ ఎదురవ్వచ్చు.

నా కథలో లోపాన్ని చూపిద్దామని, మీరు సిన్సియర్‌గా విమర్శించడంతో, నా కథలోని గొప్పతనం ఇతరులకు తెలియబర్చడంలో కృతకృత్యులు అయ్యారని సంతోషిస్తున్నాను.

నేను సాధారణంగా జరిగిన, జరుగుతున్న సంఘటనలనే ఆధారంగా కథలు రచిస్తాను. అందుకే మీలాంటి పాఠకుల మన్ననలందుకో గల్గుతున్నాననుకుంటాను.

రంగధామ్

వ్యాసాలు

తెలంగాణా ఉద్యమము పేరిట తమరు ప్రచురిస్తున్న కథల్ని ప్రతివారం ప్రచురించండి. రెట్టింపు చేయండి. అసలు పత్రిక నిండా తెలంగాణా వాళ్ళపై నిందలు మోపుతూ, వాళ్ళను సిగ్గు, శరమూ లేని వాళ్ళని, మానాభిమానాలు లేని వాళ్ళని, వాళ్ళసలు అడవి మనుషులని పెద్ద పెద్ద అక్షరాలలో రాయండి. అవును, తెలంగాణా రాష్ట్రవాదులు మూర్ఖులు. అందుకేగా ప్రాణాలు, పోగొట్టుకున్నారు! వాళ్ళ ప్రాణాలకు విలువే లేదు. మా ఆంధ్ర దొరలే నీతి, నిజాయితీ గలవాళ్ళు. మేము ఎప్పుడూ వాళ్ళ అడుగులకు మడుగులొత్తే వాళ్ళం. వాళ్ళు కొన్న బానిసలం.

ఇది హాస్యాస్పదం కాదు. నా మనసులో రేగుతున్న మంట. ఈ ఉత్తరం ప్రచురిస్తే మీకు సర్వదా కృతజ్ఞుణ్ణి. ఉంటాను.

కె. సత్యనారాయణ, తెలంగాణా (సికింద్రాబాదు)

* * *

ఆర్యా,

ఈ క్రింది లేఖ ఆంధ్రపత్రిక వారపత్రికలో ప్రచురించెదరని తలుస్తున్నాను.

16—1—70 ఆంధ్ర సచిత్ర వారపత్రిక శ్రీ రాధగారి ఉత్తరము చదివిన తర్వాతను,,,, ఈ ఉత్తరము వ్రాయాలనిపించింది.

తెలుగువాడి ఖర్మమా అంటూ ఇప్పటికే తెలుగువాడు చాల అవమానాల పాలయ్యాడు. తెలంగాణా ఆందోళన మూలంగా సర్కారు ఆంధ్రులు, రాయసీమ ఆంధ్రులు ఒక తల్లి బిడ్డలయినట్లుగాను, తెలంగాణా ఆంధ్రులు సవతి బిడ్డలయినట్లుగాను వున్నది. కాని రాధగారి లేఖ చదివిన తర్వాత సర్కారు ఆంధ్రులకు రాయలసీమ' ఆంధ్రులకు మరల మనస్పర్థలు వస్తాయేమోనని భీతిల్లుచున్నాను. ఇదెక్కడి విడ్డూరమో గాని తెలుగువాడు తెలుగువాడిని అసహ్యించుకుంటున్నాడు. అది మన ఖర్మ. మనలో మనం కీచులాడుకుంటున్నందు వలన హైమారులో ఈమధ్య మనఆంధ్రులకు జరిగిన అవమానములకు కూడ మనం ఏమియు. చేయలేక పోవుచున్నాము. మనము బయటివారికి అలుసయి పోయినాం. రాజకీయవాదుల వారి రాజకీయ వ్యాపారంలో జరుగు కుమ్ములాటలకు, సామాన్యప్రజలు బలి అయి పోవుచున్నారు. నష్ట పడేది మనము. అవమాన పడేది మనము. ఏద



Which other medium caters to such varied interests of millions like her on their own time?

When she takes time out from her daily chores, she's more likely to take up a magazine than take a catnap.

Magazines today are a complete compendium of all that readers really want to know...cooking, home decoration, entertaining, clothes, etiquette, society, child-care, careers, films—everything.

That is one reason why readership of periodicals among aware and interested people is an incredible 92.8% in homes with incomes of Rs. 1501 and above; or why readership of newspapers among today's women graduates and post-graduates is nothing less than 100%.*

There is a newspaper or magazine to reach every reader in his language at the lowest cost per thousand.

*(A.S.P. Readership Survey.)

Address through the Press —it costs far less

IENS

Inserted in the interest of providing information for better advertising value by **THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY**

everest/757a/IENS

Statement about ownership and other particulars about newspaper

ANDHRA SACHITRA VARA PATRIKA

FORM IV (SEE RULE 8)

1. Place of publication: Madras
2. Periodicity of its publication: Weekly
3. Printer's Name: Sri S. Radhakrishna
   Whether citizen of Indhia Yes
   If foreigner, state the country of origin —
   Address. 6 & 7, Thambu Chetty Street, Madras-1
4. Publishers Name: Sri S. Radhakrishna
   Wether citizen of India Yes
   If foreigner, state the country of origin —
   Address: as above
5. Chief Editors Name: Sri S. Sambhu Prasad
   Whether citizen of India Yes
   If foreigner, state the country of origin —
   Address: 16, Luz Avenue, Mylapore, Madras-4.
6. Editor's Name: Sri S. Radhakrishna
   Whether citizen of Indhia Yes
   If foreigner, state the country of origin —
   Address: 6 & 7, Thumbu Chetty Street, Madras-1.
7. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one percent of the total capital.

NAMES	ADDRESSES
1. Mr. S. Sambhu Prasad	16, Luz Avenue, Mylapore, Madras-4.
2. Mrs. S. Kamakshamma	Do
3. Mr. S. Nageswara Rao	Do
4. Mr. S. Radhakrishna	6 & 7, Thambu Chetty Street, Madras-1.

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

S. RADHAKRISHNA

1-3-70 Signature of Publisher

ఉత్తరాలు

యినా గ్రహపాట్లు, పొరపాట్లు అక్కడక్కడ వుండి వుండవచ్చును. అవి సామరస్యముతో సరి దిద్దవలెనె గాని, మన తెలుగునాడును ముక్క చెక్కలు చేయరాదు. ఆమధ్య శ్రీ కోకా సుబ్బరావు గారు చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ విశాలముగా నున్నప్పుడే ఉద్యోగావకాశాలు ఎక్కువ. విడివిడిగా ముక్కలు చేస్తే ఉద్యోగాలు కూడ ఆ చిన్న చిన్న ముక్కల్లోనే ఇమిడి వుంటాయి. కాని రాజకీయ వాదులకు మంత్రి పదవులు, ఎం. ఎల్. ఏ. పదవులు, వుండి వుండవచ్చును.

స్వామి వివేకానందస్వామి చెప్పినట్లు నీవు, హిందువు అని చెప్పుకొనుటతో గర్వించుము. అటులనే మనము, తెనుగు వారము, లేక ఆంధ్రులము అను చెప్పుకొనుటలో గర్వ పడవలెను. కావున ఆంధ్రు లందరు అనగా తెనుగు వారందరు (అనగా సర్కారు ప్రాంతమందలి తెనుగువారు రాయలసీమ ప్రాంతమందలి తెనుగువారు—తెలంగాణా ప్రాంతమందలి తెనుగువారు) ఒకతల్లి బిడ్డల వలె కలసిమెలసి వుండవలెను. అప్పుడే మనకు మంచి భవిష్యత్తు. మన రాష్ట్రమునకు కూడ మంచి భవిష్యత్తు. 16—1—70 తేదీ వారపత్రికలో రాధగారి వ్రాసిన అభిప్రాయములతో మన తెనుగువారు ఏకీభవించరని నా అభిప్రాయము. పత్రికవారు ఏదైన తెనుగువారి సమైక్యత కొరకు పనికి వచ్చే ఉత్తరములు ప్రచురించవలెను గాని, ఒక ప్రాంతమందలి తెనుగువారిని ఇంకొక ప్రాంతమందలి తెనుగువారిని అసహ్యించుకొనేటట్లు వ్రాయబడు లేఖలు మన తెలుగు ప్రజల సమైక్యతా దృష్ట్యా ప్రచురింపకూడదు.

(శ్రీనివాసాచార్యులు, (మచిలీపట్నం.)

ము ఖ చి త్ర ం

అదేమిటండీ ఏ సినీస్టార్‌నో ముఖచిత్రంగా వేయక ముస్లిం ఫకీర్లను (బక్రీద్ సందర్భంగా 27—2—70 సంచిక) వేశారేమిటి? అని విసుక్కొన్నవారనుకున్నారేమో! అలా వేసినందులకు మిమ్ముల్ని అభినందిస్తూ, చాలా హర్షిస్తున్నాను. నిజం చెప్పాలంటే గర్విస్తున్నాను. పైగా నేను ముస్లింను కాదు. అయినా మన పత్రిక సెక్యులరిజాన్ని మరొక్క సారి చాటి చెప్పి దానికి ప్రతీకగా ముఖచిత్రాన్ని ముద్రించుట ఎంతైనా ముదావహం.

బుజ్జను వెంకటరమణయ్య గారి "ధర్మపథం" బాగుంటోంది.

"ఒకవారం విపరీతం"లో క్రితం, వాటికి తగిన కార్టూనులతో, చివర ఇంగ్లీషు కామెంటుతో చాలా మజాగా ఉంటూండేది. డాక్టరు కబుర్లు విజ్ఞానదాయకంగాను వినోదాత్మకంగానూ ఉంటున్నాయి.

మూర్తి. యస్ (పూనా—1)

(62వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 13—3—'70
శ్రీ సాధారణనామ సం॥ చైత్ర శుద్ధ॥ సప్తమి
సంపుటము : 63 సంచిక : 26

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక


మన ఆర్థిక సమస్యలు
బడ్జెట్
మూడవ తరగతి ప్రయాణీకుల విషయంలో చొరవ తీసుకోకుండా ఉండాల్సింది నాకిప్పుడు తెలిసింది
రైల్వే బడ్జెట్
మంత్రివర్గం

శ్రీకృష్ణ

రవాణా రేట్ల పెరుగుదల - కొన్ని ఫలితాలు

రయిలే బడ్జెటులో మేడమ్ ఇందిరా గాంధి గారు మరికొంత సోషలిజమ్ ప్రవేశ పెట్టారు. కొన్ని ఉదాహరణలు—

ఉక్కు టన్నుకి వెల రు 6 అధికం అవుతుంది, బొగ్గు టన్నుకి వెల రు. 2 అధికం అవుతుంది, సిమెంటు టన్నుకి రు 1.25 అధికం అవుతుంది— అంతా రయిలు రవాణా రేట్ల హెచ్చింపు వల్ల.

ఉక్కు వెల రెండు విధాల ఎక్కువ అవుతుంది. ఉక్కుకి కావలసిన ముడి సరుకు రవాణాకి, ఉక్కు రవాణాకి.

ధరల హెచ్చింపు అనివారణీయమయిన కారణాల వల్ల ఏర్పడుతున్నదనీ, అయినప్పటికీ వీటివల్ల పరిశ్రమలలో మొత్తం మీద ధరలు అధికం కావనీ రయిల్వే శాఖవారు అనుకుంటున్నారు.

రయిల్వే బడ్జెటుని విలేఖరులకి విడమరచి చెప్తూ రయిల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ గంగూలీ, ఫయినాన్షియల్ కమిషనర్ శ్రీ సుందరరాజన్— రవాణా రేట్ల హెచ్చింపువల్ల అన్ని వెలల సగటు హెచ్చింపూ 0.3 నుంచి 0.4 శాతం దాకా మాత్రమే ఉంటుంది, అన్నారు.

లెక్కలు

రయిల్వే బోర్డువారు కొన్ని లెక్కలువేసి చూశారుట. రయిల్వేలు తీసుకు వెళ్ళే వస్తువుల రవాణా రేట్లు పెంచటంవల్ల కనీసం 0.42 శాతం, గరిష్ఠం 3 శాతం ధరల హెచ్చింపు ఉంటుందిట. మొత్తం మీద ఒక శాతంకన్నా మించదుట.

భుసావల్ నుంచి, నాగపూరు నుంచి అరటి, నారింజపళ్ళు రవాణా ఖరీదు అధికం అవటంవల్ల, డజనుకి మూడు పయిసలు ధరలు ఎక్కువ అవ వచ్చుట.

ఇక టిక్కెట్ల వెలలు— ఒక ఉదాహరణ తీసుకుంటే, బొంబాయి నుంచి మదరాసు మూడవ క్లాసు టిక్కెట్టు రు. 2—10 అధికం అవుతుంది. (ఆర్డినరీ థర్డ్‌క్లాసు.)

ఈ ప్రతిపాదనలని మేడమ్ ఇందిరాగాంధి అనుచరులు ఏవిధంగా బలపరుస్తున్నారు?

కుడి, ఎడమ కమ్యూనిస్టు పార్టీలు రెండూ టిక్కెట్ల ధరల పెరుగుదలని ఎదిరిస్తామన్నాయి. పెద్ద నగరాలలో పొలిమేరల నుంచి రయిళ్ళలో వచ్చిపోయేవారు ఈ హెచ్చింపులని నిరసిస్తారనీ, వాటివల్ల అశాంతి పెరుగుతుందనీ అన్నారు. తమవర్గం వారు రయిల్వే బడ్జెటుకి ప్రతికూలంగా ఓటు చేస్తారని శ్రీ ఆనందన్ నంబియార్ (ఎడమ క. పా.) బెదిరించారు.

సోషలిస్టులు

సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ— ఇవి రెండూ బడ్జెటు ప్రతిపాదనలని ఆమోదించమని వారి నాయకులు అన్నారు. ప్రతిపాదనలవల్ల ప్రయాణీకులకి 'అనవసరంగా కోపం' వస్తుందని ప్రా. ము. క., భా. క్రాం. ద. వారు అన్నారు.

కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. ఆర్. గణేష్— తెలిసికోలేక చూస్తున్న సాధారణ పౌరుడికి



ప్రభుత్వం సుప్రీంకోర్టుని ఎందుకు జాతీయం చెయ్యకూడదు?

బడ్జెటు పెద్ద దెబ్బ, అన్నారు. సోషలిస్టు సిద్ధాంతాలు చెప్పటమేకాని ఆచరణ లేదన్నారు.

శ్రీ కృపలానీ— "ప్రజాబాహుళ్యం కోసం కృషి చేస్తున్నామనే ప్రభుత్వంవారు ప్రయాణం, రవాణా వెలలని హెచ్చించటం సరికాదు."

లాలాగుల్జారీలాల్ నందా కొత్త రయిల్వే శాఖ మంత్రిగారు. ఇది తమ బడ్జెటు కాదన్నారుట. ఆయన ఉద్యోగంలో చేరినది అంతకి రెండు రోజుల క్రితం మాత్రమే. ఎవరో తయారు చేసిన పాఠాన్ని తమ సొంతం అయినట్లు ఆయన చదవవలసి వచ్చింది.

సొంతబడ్జెటయితే?

ఆయన స్వయంగా బడ్జెటుని తయారు చేసి ఉంటే ఇంతకన్నా గొప్పది దేనినయినా సాధించే వారా? నాలుగవ ప్రణాళికలో రయిల్వేలకి 1525 కోట్ల రూపాయలు వ్యయం ఉండాలని ప్రణాళికా సంఘం వారు నిర్ణయించారుట; ఇందులో 940 కోట్ల రూపాయలు రయిల్వేవారే సంపాదించుకోవాలిట. అందుకనే ప్రయాణం, రవాణా రేట్లు హెచ్చింపువల్ల రు. 150 కోట్ల దాకా రయిల్వేవారే సంపాదించు కొనవలసివస్తుందని రయిల్వేల 'ఫైనాన్షియల్ కమిషనర్' శ్రీ కె. ఎస్. సుందరరాజన్ అన్నారు.

ప్రణాళికాసంఘ అధ్యక్షులు మేడమ్ ఇందిరా గాంధిగారే. పోయిన నెల వారు ప్రణాళికలలో కర్చు కొన్ని వందల కోట్ల రూపాయలు పెంచారు. ధనికుల, పేదల మధ్య తేడా తగ్గిపోవాలని వారు అంటూ ఉంటారు. మూడవ క్లాసు టిక్కెట్ల ధరల హెచ్చింపు ఉద్దేశం ఇదేననిపిస్తుంది.

రవాణా రేట్లు

రవాణారేట్ల హెచ్చింపు సంగతే వేరు. ఇది అన్ని వర్గాలవారికీ కష్టాలని తెచ్చి పెడుతుంది. బీదవారూ, డబ్బున్నవారూ కూడా ఇబ్బంది పడ్తారు. కాని పేదవారికే కష్టం ఎక్కువ. ఎందుకంటే తిపివస్తువులు తినని బీదవారుకూడా గోధుమలు, బియ్యం తింటారు., కిరసనాయిలు వాడ్తారు., ఇళ్లు కట్టుకుంటారు. ఇళ్లకి సిమెంటు, ఉక్కు కావాలి. వీటన్నిటికీ ఇకపయిన ఎక్కువ కర్చు పెట్టాలి, శ్రీమతి ఇందిరాజీ గాంధిగారి ధర్మమా అంటూ.

శ్రీ డాంగేగారి ప్రభావంవల్ల ఇందిరా గాంధిగారు రయిల్వే బడ్జెటుని మార్చవచ్చు. అయితే, శ్రీ డాంగేగారు దేశం యొక్క ఆర్థిక పరిస్థితిని నాశనం చేసే ప్రణాళిక కావాలంటారు. పెద్ద ప్రణాళిక కావాలంటే పెద్ద ఆదాయం కావాలి. పెద్ద ఆదాయం కావాలంటే పెద్ద కష్టాలు. పెద్ద కష్టాలు వద్దనుకుంటే పేదరికం తగ్గదు. మరి ఎలాగ? డా. జకీర్ హుసెయిన్ చనిపోయిన తర్వాత మేడమ్ గాంధిగారు ఆర్థిక నిపుణులయి పోయారు. వారు ప్రణాళికని తగ్గించటానికి ఒప్పుకుంటారా?

ప్రేమ - తెలివి

ప్రేమించినవారు తెలివిగలవారు కారంటారు. పన్నులు విధించేవారు ప్రేమపాత్రులు కారవచ్చు. మేడమ్ గాంధిగారు పన్నులు విధించి ప్రజాదరణని కూడా పొందలేరు. ఇదీ చిక్కు.

ఫిబ్రవరి 22 నాడు ఈ కింది ప్రకటనను ప్రభుత్వంవారు వెలువరించారు. (శ్రీ సి. బి. గుప్త మంత్రివర్గం పడిపోయింది, బీహారులో మేడమ్ గాంధి పక్షం ఉండేమంత్రివర్గం ఏర్పడింది):—

"ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాలలో పెద్ద మొత్తాలలో గోధుమని బజారులో విడుదల చెయ్యటానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఉత్తర ప్రదేశ్ తూర్పు భాగంలో, బీహారులో వెలలు బాగా అధికం అయ్యే ధోరణి కనిపించటంవల్ల, అందులోనూ గోధుమవెల అధికం అయ్యే ధోరణి కనిపించటంవల్ల ఈ చర్య తీసుకోనటం అవసరం అయింది. తెల్ల గోధుమే కాక ఎర్ర గోధుమకి కూడా ఈ నిర్ణయం వర్తిస్తుంది. జనంలో ఎర్రగోధుమలని తినేవారు సాధారణంగా అన్ని ఇబ్బందులకీ ముందు లోనయ్యేవారు.

"అందుచేత బజారులో పెద్ద మొత్తాలలో గోధుమని విడుదల చెయ్యటానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు తూర్పు ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాలలో వర్తకుల వద్దనుండి 500 టన్నుల మొత్తాలకి మించని టెండర్లని ఆహ్వానిస్తుంది. ధరల పెరుగుదలవల్ల ఇబ్బందులు కలిగిన ప్రాంతాల అవసరాలని బట్టి టెండర్లకి కేటాయింపులు జరుగుతాయి.

ధాన్యం—మంత్రివర్గం

"ఇంతేకాక, తమ అదీనంలో ఉన్న పంపిణీ పద్ధతుల ద్వారా సప్లయిలని పెంచటానికి ప్రభుత్వం వారు నిశ్చయించారు. ఉత్తర ప్రదేశ్‌కి ఎక్కువ మొత్తాలు కేటాయించటమేకాక, రేషన్, సరసమయిన ధరలు కల అంగళ్ల ద్వారా రేషన్‌ని (మనిషికి నెలకి) 4 కిలోగ్రాముల నుంచి 6 కిలోగ్రాములకి పెంచారు. గ్రామీణ ప్రాంతాలలో గోధుమ పిండి పంపిణీ పెంచబడుతోంది. బీహారులో కూడా సరసమయిన ధరలు కల అంగళ్ల ద్వారా గోధుమ అదనపు మొత్తాలు పంచబడుతున్నాయి."

బఫర్ ధాన్యం స్టాక్ ద్వారా రాష్ట్ర మంత్రివర్గం ఎలాగ బల్లాడిపోతుందో ఈ ప్రకటన సూచిస్తుంది. ●

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాతప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన స్వంత చిరునామాగల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినటయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజీకల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 అరఠావు పేజీలయినా ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌లు తిప్పి పంపకోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులని, కార్టూన్లని వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమంలో ఎటువంటి బాధ్యతని స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.


సంపాదకుడు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

నలుగురు వీరులు

అనువాదం తిరుమల రామచంద్ర



ఉద్వేగం ఇంతయినా లేని విక్రమసేనుడు, బేతాళుని చెట్టుమీదినుంచి దింపి, భుజంమీదవేసుకొని ప్రయనం సాగించాడు. బేతాళుడు రాజుతో 'ఛీ, రాజా ఎంతటి బుద్ధిహీనుడివి? నీరాజ్యమెక్కడ? అమృతం నిండిన పూర్ణచంద్ర వదన అయిన నీ భార్యలెక్కడ? మదించిన బేతాళురు నాట్యమాడే అతి భీషణమయిన శ్మశానమెక్కడ? ఆ పాపి అయిన క్షాంతిశీలుడు నిన్ను, జగత్తుకు చూడామణి వంటివాడిని ఘోరమయిన సంశయంలో పడవేశాడు. సరి. ఈ కథ విను.'

ఉజ్జయినిని వీరదేవుడనే రాజు పాలించెవాడు. అతడు చాలా ధనవంతుడు. అతని రాణిపేరు పద్మరతి. ఆమె మనస్సును చంద్రికలాగ చల్లబరచేది. ఆ రాజు భార్యతోపాటు భవానీవల్లభుడయిన శంకరునిగూర్చి తపస్సుచేసి, ఆ దేవదేవుని వరంతో ఒక కుమారుణ్ని, ఆయతలోచన అయిన ఒక కన్యను పొందాడు. కుమారుని పేరు శూరదేవుడు, కన్య పేరు అనంగరతి.

శూరదేవునికి శైశవం వీడింది, అనంగరతి యౌవనం పొందింది. శూరుడు విపులాకృతి, అనేకవిద్యలు నేర్చినవాడు అయిన వాడే నా ప్రణయానికి స్థానం—అని అనంగరతి అనుకొంది. నానాదిక్కుల నుండి భూపాలులు వచ్చి, ఆ రాజకన్యను కోరారు. ఆమె అందరినీ నిరాకరించింది, ప్రపంచంలో సకలగుణాలు కలవాడు ఉండేనా?

ఒకమారు నలుగురు ఆ రాజకుమారిని వరించడానికి వచ్చారు. వారు నలుగురూ వీరులు, విపులాకారులు, విద్యలలో ఆరితేరినవారు, అందరూ సమానులు. వారు అతని ప్రియకుమారిని కోరడానికి రాజసన్నిధికి వచ్చారు.

ప్రతీహారి వారిని అడిగాడు 'అయ్యలారా, మీ మీ కులగోత్రాలు చెప్పండి' అని. ఒకడు ఇలా చెప్పాడు:—

'నేను చిత్రవస్త్ర నిర్మాణకుశలుణ్ని. ధనవంతుణ్ని. శూద్రకులం. శౌర్య సంపన్నుణ్ని. బలవంతుణ్ని. నా దేహాన్ని ప్రత్యక్షంగానే చూడండి.'

'నేను వైశ్యుణ్ని. సమస్త జనుల భాషలు ఎరిగినవాణ్ని.' అని రెండవవాడన్నాడు.

'నేను రాజవంశంవాడిని. ఖడ్గసహాయం గలవాణ్ని. నాతో సమానుడు మరొకడు లేడు.' అని మూడవాడు చెప్పాడు.

ఇక నాల్గవాడు— 'నేను బ్రాహ్మణుణ్ని. మృతుల జీవనం నాకు తెలుసు. మేము నలుగురం శౌర్యరూపగుణాలలో సమానులం.' అని అన్నాడు.

వారిసంగతి రాజు ప్రతిహారిద్వారా విన్నాడు: స్వయంగాను చూచాడు. ఎవరికి కన్యను యివ్వాలి అనే సందేహం కలిగింది. మంత్రులతో ఆలోచించాడు. వారుకూడా పరస్పరం బింబప్రతి బింబాలలాగ వున్న ఆ నలుగురిని చూస్తూ వుండి పోయారు.

బేతాళుడు ఈ కథ చెప్పి. రాజా, ఆ కన్యను ఎవరికి ఈవాలో, నీవు ఉదార మనస్కుడివి గనుక చెప్పు అని ప్రశ్నించాడు.

'వైశ్యశూద్రులు అర్హులు కారు. ఈ విషయంలో సందేహంలేదు. జఅన్యవృత్తిని ఆశ్రయించిన బ్రాహ్మణుడు పాపుడు. కనుక క్షత్రియుడే ఆ క్షత్రియ కన్య భర్త.' అని రాజు తన అభిప్రాయం వినిపించాడు.

బేతాళుడు మళ్ళీ బుజం మీదనుంచి మాయమైపోయి, శింశుపా వృక్షం ఆశ్రయించాడు.

నరపతి మరల అతనిని చెట్టునుంచి దింపి మునుపటిలాగ బుజంమీద వేసుకొని, ప్రయాణమయ్యాడు. బేతాళుడు మరొక కథ మొదలుపెట్టాడు:

రాజా, పూర్వం వీరబాహుడనే రాజు నగరమనే పట్టణం ఏలేవాడు. అది పట్టణ సముదాయానికే నిదర్శనం. ఆ పట్టణంలో ధనవంతుడయిన ఒక వర్తకుడు ఉండేవాడు. అతనిపేరు అర్థదత్తుడు. వాని కొడుకుపేరు ధవదత్తుడు. అతడు భూతలానికే ఆనందం కలిగించే నందనుడు. ఒక కుమార్తె. ఆమెపేరు మదనసేన. ఆమె మదన దేవతలాగ సుందరి.

ధరదత్తునికి అతనికులం వాడయిన ధర్మదత్తుడనే మిత్రుడుండేవాడు. అతడు ఒకమారు అర్థదత్తుని ఇంటికి ధనదత్తునికోసం వచ్చినప్పుడు మదనసేనను చూచాడు. అలలు అలలుగా వ్యాపించే మదనసేన శరీరలావణ్యకాంతిలో తగులుకున్న యువకుల దృష్టి ఆనందం చెందక, ఆశ్చర్యాలసతతో అక్కడే కొట్టుమిట్టాడుతూ వుంటుంది. దానిని పైకి లేవనెత్తడం సాధ్యం కాదు. ఆమె లావణ్య మానససరోవరంలో ముత్యాల హారాలనేవి తెల్లటి తరగలు, కనుబొమల విలాసాలనేవి పెద్దతరగలు. కటాక్షాలు మీలు. ధర్మదత్తుడు ఆ ఉన్నిద్రచంద్ర వదనను చూచి ఇంటికి వెళ్ళాడు. అతనికి ధైర్యం పోయినట్టయింది. సార్థవాహ సమూహం నుంచి తప్పిపోయిన పాంథుడిలాగ అయ్యాడు. లోపల ఆరని మన్మథాగ్ని రగులుతుండగా, వేడి నిట్టూర్పులకు అతని అధరపల్లవం వాడిపోయింది. అతడు ఇలా విరాళి చెందుతుండగా సూర్యుడు అస్తమించాడు.—

సంధ్యారక్తుడయిన దివాకరుడు ఆ తాపం సహించలేక అలసి జలనిధిలో ప్రవేశించాడు. దిక్కులు తక్షణమే అభిసారోచితమయిన వేషం ధరించాయా అన్నట్టు కాలాగరు వర్షధారలవలె నల్లని చీకట్లు కప్పుకొన్నాయి. పూర్వ దిక్కాంతలసీమంతమణివంటి శశాంకుడు

...బృహత్కథామంజరి

ఉదయించాడు. ఆ శశాంకుడు శంకరుడు కాల్చి బూడిదచేసిన కాముని బదికించే సంజీవనౌషధంలాగ వున్నాడు. వెన్నెలవాకలు వ్యాపించి అకాశం తెల్లబారి క్షీరసముద్రశాయి అయిన శౌరి విశాల వక్షస్థలానికి సున్నం పూసినట్టు అనిపించింది.

ధర్మదత్తుడు స్మరబాధకు తాళలేకపోయాడు. మిత్రులు అతనిని ఎంతో ఊరడించారు. పలుమారు. ఇలా వుండగా అతనికి క్షణార్థంసేపు. నిద్రపట్టింది. నిద్రలో కలగన్నాడు. ఆ కలలో ఆ కామినే అతనికి దర్శన మిచ్చింది.

తెల్లవారగానే ధర్మదత్తుడు ధనదత్తుని ఖుంటికి వెళ్ళాడు. మదనసేన ఒంటరిగా ఉండడం చూచి, తనను వరించమని ఆమెను కోరాడు. రాగం పెచ్చురేగితే సిగ్గనేది ఉంటుందా?

తుమ్మెద వాలగానే కదలిపోయే తీగలాగ ఆ కన్య ప్రణయి అయిన ధర్మదత్తుని మాటలకు కలత చెందింది. ముఖం స్తనాగ్రం తాకేట్టుగా సిగ్గుతో తల వంచుకుని, 'మా నాన్నగారు నన్ను ఇప్పుడే సముద్రగుప్తునికి మాట యిచ్చారు, వెచ్చెలీ. సముద్రగుప్తుడు గుణశాలి. ముందుగానే నీవు వచ్చి మా నాయనగారిని ఎందుకు అడగలేదు? నీవు విద్వాంసుడివి. నేను ఇప్పుడు పరవధువును నీకు అగమ్యను.' అన్నది.

మదన పమూహతుడయిన ధర్మదత్తునికి ఆమెమాటలు చెవికెక్కలేదు. హఠాత్తుగా కౌగలించుకొందామనే తమకంతో అతడు మదనసేనను చూస్తూ, 'చక్కని కనుబొమలు కలదానా, నా ప్రాణాలపై ఒట్టు. నీవు లేనిది నేను ఉండలేను. ప్రాణాలు నిలవడమే సంశయాస్పదమయినప్పుడు కార్యాకార్య విచారం ఎవరికి వుంటుంది? లభించిన అమృతాన్ని వదలిపెట్టుకొనడం బుద్ధిలేని తనం. పరలోకంలో ఎవరికి ఏమి జరుగుతుందనే సంగతి ఎవరు కన్నారు? ఓ అనవద్యాంగి నన్ను అనుగ్రహించు. లేకపోతే నేనే నీ కొరకు మృతపానం చేస్తాను. చంద్రుడే లభించినప్పుడు, నక్షత్రాల చింత ఎందుకు?' అన్నాడు.

అతనిమాటలు విని మదనసేన చకితురాలయింది. సిగ్గుతో బెదురు చూపులతో దిక్కులు చూచింది. తనను చూచుకుంది. ఆ చూపులు ప్రసరిస్తున్నపుడు, నెమలి పురికంచుకం తొడుక్కుందా అనిపించింది, ఆ కాముకునితో ఇలా అన్నది:

'నేను భ్రష్టురాలినయితే, నా నాయనగారికి కన్యాకాఫలం పోతుంది, మా కులమంతా పతితమయి పోతుంది. దానికి నీవు కారణం కావద్దు, నీతో సంబంధం కలుగడం పూర్వజన్మ బంధమయితే మా నాయనగారికి కన్యాదానఫలం కలిగించి, పెండ్లి చేసుకొని నీ వద్దకు వస్తాను.'

ధర్మదత్తుడు మదనసేన మాటలన్నీ విని 'ఛా! ఇదంతా నాకేమీ బాగులేదు. నూతన పుష్పమాలను వదలి నిర్మాల్యం ఎవడన్నా మూర్కొంటాడా? ఇతరులు తాకని దానిని నేను తాకడం ఉచితం, అలాటి నీ దేహాన్ని వదలలేను. ఎవడైనా, చేతిలో వున్నదానిని జారవిడిచి, వెదుక్కుంటాడా?' అన్నాడు పట్టుదలతో.

ప్రదేశమా, నిర్జనం. ఆమె అబల భయవిహ్వల అయింది; వాడు బలవంతుడు, పట్టుకున్నాడు. మదనసేన భయంతో కంపించిపోతూ, నిట్టూర్పులు విడుస్తూ, 'నామాటవిను. నిజం. పెళ్లికాగానే భర్తను తాకనీకుండావచ్చి, ఒకరాత్రి నీ వద్ద గడుపుతాను. నీ పుణ్యంతోడు' అన్నది.

ఆమాటలు విని వాడు సంతోషంతో వెళ్ళిపోయాడు. స్త్రీలను ప్రణయంతో పొందాలిగాని, బలవంతంగా హఠంతో పొందడం ప్రీతికి కారణంకాదు.

వివాహదినం వచ్చింది. పెద్దగా, ఉత్సవాలు జరిగాయి. సముద్రదత్తుడు మదనసేనను పెళ్ళాడి, తన యింటికి పిలుచుకొని పోయాడు. భోజనమయింది; విచ్చి మందహాసం చేస్తున్నట్టున్న పూవుల దండలతో అందంగావున్న మందిరంలో పలుచని తెల్లని వస్త్రాలు పరిచిన శయ్యమీద దంపతులిద్దరూ కూర్చున్నారు. సముద్రగుప్తుడు ప్రియురాలిని సంతోషపెట్టడానికి ఏవోతియ్యనిమాటలు చెబుతూ పోకముడి పట్టుకున్నాడు. మదనసేన

గట్టిగా పట్టుకుంది; అతడు ఎంత ప్రతిమాలినా వదలలేదు. తను పూర్వం ధర్మదత్తునికి ఇచ్చినమాట పదేపదే మనసులో మెదలగా స్త్రీ సహజమయిన లజ్జను వదలి, భర్తతో ఇలా అన్నది:—

'ప్రౌఢలదగ్గర చేసే వైదగ్ధ్యం బాలలు సహిస్తారా? విడగని మామిడి మొగ్గను తుమ్మెద ముద్దు పెట్టుకొంటుందా?'

పోకముడిని హఠాత్తుగా లాగి వేయాలని ఉబలాట పడుతున్న అతనిని వారించి, పెళ్ళికిముందు ద్రోహం తలపెట్టినవాని కోరికను తను ఎలా అంగీకరించిందీ తెలిపింది!

'ధర్మదత్తుడు హఠాత్తుగా నాపైన పడి శీలభంగం చేస్తాడనే భయంతో అతని కోరికను తీరుస్తానని అంగీకరించాను. అభిష్టగా నేను నీ వద్దకు వస్తానని అతనికి మాటయిచ్చాను. అసత్యకార్యం చేయదలచుకోలేదు. అందువల్ల నాకు ధర్మదత్తుని వద్దకు పోవడానికి అమజ్ఞ ఇవ్వాలి' అని కోరింది.

సముద్రదత్తుడు ఆమెను నిర్జన ప్రదేశంలో వదలిపెట్టాడు. ఆమె రాత్రి నగలతో, ముత్యాల హారాలతో తెల్లగా వెన్నెలలాగ ధర్మదత్తుని భాండశాలకు బయలుదేరింది. ఆమె అలా వెళ్ళుతూండగా, సర్వస్వం హరించే ఒకదొంగ చూచాడు. మేఘంలాగ నల్లని రంగు, పొడుగాటి పెద్దభుజాలు, వెడద రొమ్ము, చీకటి సైన్యం లాగ ముందుకువెళ్ళే తుమ్మెదలవంటి నల్లని, బుజాల మీద వ్రేలాడే కుటిల కుంతలాలతో అతని వెంట తిరుగుదామనే ఆశతో రాత్రి చక్రం ముసురుకుందా అన్నట్టు భ్రాంతి కలిగిస్తూ, ముఖంమీది నూనూగు మీసాలు చూస్తే, దిగ్దంతుల ముత్యాలు దొంగిలించడంలో అంటుకున్న మదజల బిందువులలాగ కనిపిస్తుండగా, ఒరనుంచి తీసిన కత్తి కాంతులు ఆకాశంలో దీపాలలాగాను, ఆకాశంలోని నక్షత్రాలనే రత్నాలను కొల్లగొట్టడానికి ఆకాశానికి వేసిన నిచ్చెనల లాగను కనిపిస్తుండగా ఆమెను చూశాడు: ఆమె వేసుకున్న నగలు గలగలమంటున్నాయి, వెలిగిపోతున్నాయి. అది చూడగా ఆకాశలక్ష్మి చంద్రనక్షత్రాలతో సహా భూమిమీదికి వచ్చి నడిచిపోతున్నదా, అనిపించింది. కళ్ళలో కాటుక నలుపు, చెవుల్లో అవతంసమయిన నల్లకలువ నలుపు, వంటిమీద కప్పుకున్న గుడ్డ నలుపు—ఈ నలుపే కాక, చీకటితోను కప్పబడి, ఆడ ఏనుగలాగ వున్న ఆమెను ఆ మదగజం అరటిచెట్టును తొండంతో పట్టుకొన్నట్టు పట్టుకొని, ఊపుతూ ఇలా అన్నాడు.

'నీవు వెదుక్కొని పోయే ఆ ధన్యుడెవడు? నేను సర్వస్వహారి అయిన దొంగను. నిర్భయంగా ఎక్కడికి వెళ్ళుతున్నావు? నీకు భయమెందుకులే, మన్మధుడు తన ఉద్దండ కోదండం ఎక్కుపెట్టి వెంటనున్నాడుగా.'

దొంగ ఇలా బెదిరించగా, మదనసేన 'నీవు దొంగవయితే, రత్నభూషణాలను, ముత్యాలు పొదిగిన వాటిని తీసుకో. నన్ను వదలిపెట్టు. అన్నది'.

ఆ మాటలకు దొంగ నవ్వి, 'తెల్లటి నవ్వులదానా, నేను, పల్లెటూరి వెర్రివాడిని కాను. నీబోటి మన్మథాలంకారమయినదానిని వదలిపెట్టే అచేతనుణ్ని కాను.' అంటూ వెళ్ళుతున్నదానిని అడ్డగించాడు.

'నేను మాటకు కట్టుబడినదాన్ని. అందువల్ల వెళ్ళుతున్నాను. తర్వాత నీ వద్దకు వస్తాను' అన్నది.

'నీ పద్ధతి చాల చిత్రంగా వుందే. ఎంత సరళంగా మాట్లాడుతున్నావు? మెడలోని రత్నాలహారాన్ని ఎవడైనా తీసి, దిక్కులకు విసిరివేస్తాడా? ఇప్పుడు వెళ్ళుతాను, మళ్ళీ వస్తాను అంటే, మోసపోయే ధూర్తుడెవడూ వుండడు! నదులు, స్త్రీలు పోతే రావడం మళ్ళీవుందా? చేతిలోని రత్నాన్ని ఎవ్వడైతే, క్రూరవాడిలాగ పారేసుకుంటాడో, వాడు మందభాగ్యుడు. వానికి రత్నం మరీ దొరకదు; దానికి వాడు తగినవాడు కాదు' అన్నాడు చోరుడు,

మదనసేన తన వృత్తాంతం వివరంగా చెప్పి, అతనిపట్టుదల కొంచెం సడలేట్టు చేసింది, 'ధర్మదత్తునికి ఎలాటి మాట యిచ్చావో, నాకూ అలాటిమాటే యివ్వు; సత్యవంతురాలవయితే.' అన్నాడు, దొంగల రాజు.

దొంగనుంచి మదనసేన ఇలా విడివడి ధర్మదత్తుని భాండశాల చేరింది. అతని వద్దకువెళ్ళి 'ఇదిగో వచ్చాను; మాట దక్కించుకొన్నాను' అన్నది.

ధర్మదత్తునికి ఆశ్చర్యం కలిగింది. 'ఓ సుందరీ నీవు పరభార్యవు. నాకు అగమ్యవు. అనంగదావాగ్ని ధూమ మలినమయిన ఆక్షణం గడచిపోయింది. నీవు నీ భర్తవద్దకు తిరిగి వెళ్ళిపో' అన్నాడు.

మదనసేన ధర్మదత్తుని నుంచి దొంగ వద్దకు వెళ్ళి, ధర్మదత్తునితో అన్నట్టే అన్నది. దొంగ ఆమె సత్యానికి మెచ్చి, ధర్మదత్తునిలాగే ఆమెను నగలతోసహా సాగనంపాడు. ఆమె తన భర్త అయిన సముద్రదత్తుని వద్దకు వెళ్ళి జరిగిన సంగతులు చెప్పి, అతనితో స్మరోత్సవం చేసుకొంది.

వంచనోన్ముఖుడయిన బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా వీరందరిలో మహాసత్త్వుడెవడో చెప్పు' అన్నాడు.

'ధర్మదత్తుడు చాలకాలం గడచింది గనుక, ఆమెపై అనురాగం సన్నగిల్లి వదలిపెట్టాడు. ధనవంతులు రాజభయంతో సుఖపరాఙ్ముఖు లవుతారు. ఇక సముద్రదత్తుడు మరొకనిపై మనస్సున్న ఆమెను స్వీకరించడమనేది పెద్దవిషయం కాదు. విరక్త హృదయలయిన వనితలు ఇంటోల్ల నిర్బంధంలో పెడితే ఏమయినా చేస్తారు. అందువల్ల వాడు మనస్తత్వాగ్రహించి ఏమీ అనలేదు. నిజమైన సత్త్వవంతుడు ఆమెను వదలిన దొంగ. ఎందుకంటే, దొంగలు ప్రాణాలు ఒడ్డి ధనం సంపాదిస్తారు. అలాటి ఆశ వదల దొంగ ఆమెను వదలిపెట్టాడు.' అని రాజు సమాధాన మిచ్చాడు.


బేతాళుడు రాజు సమాధానం విని మాయమైపోయి చెట్టుపై కూర్చున్నాడు.

ఒక వారం విపరీతం ఫాలాక్షుడు

తిరుపత్తూరు పెరుమపట్టు అనే వూరుకు చెందిన 40 ఏళ్ళ పెరుమాళ్ గవుండర్ అనే అతనూ కదిరంపట్టికి చెందిన 48 ఏళ్ళ లింగన్న అనే అతను, కలిసి జొలార్‌పేట వెళ్ళారట. అక్కడ నుంచి ఇడయంపట్టిలో వున్న తమ చుట్టాలింటికి వెళ్ళొస్తానని పెరుమాళ్ గవుండర్ లింగన్నను పంపేసి, తను బయలుదేరాడట. ఇడయంపట్టి వెళ్ళే దారిలో కత్తేరి అనే వూరు చేరేసరికి అతనికి మైకం వచ్చి పట్టయి, వో వాంతి అయ్యిందట. వెంటనే స్పృహ తప్పి పడిపోయాడట. ఆ వాంతి తిన్న వో కుక్క అక్కడికక్కడే మెలికలు తిరిగి చనిపోయిందట. చుట్టుపక్కల వారతన్ని సాయంపట్టి నిమ్మయం పట్టి ఆసుపత్రిలో చేర్చేరట. అక్కడ అతన్ని వో కుక్క కరిచి, ఆ కుక్క అక్కడికక్కడే చనిపోయిందట. కాస్సేపటికి అతనూ చనిపోయాడట. ఈతని శవాన్ని, ఆ రెండు కుక్కలను పరిశోధనకు పంపారుట.

అభినవ శిబి

అలనాడు శిబిచక్రవర్తి ఏం చేశాడో మనకు తెలేదు గాని, బొంబయి మలాడ్‌కి చెందిన హిమత్‌లాల్ తులసీదాస్ అనే అతను మాత్రం తన ఎడమ తొడ చర్మం ఒక స్త్రీకి దానం చేసి ఆమెకు ప్రాణభిక్ష పెట్టాడట. 26 సంవత్సరాల రుగాన్వీ అనే ఆమె ఒళ్ళు కాలిపోయి ఆసుపత్రిలో చేరిందట. చర్మం బాగా కాలిపోవడం వల్ల ఆమెకు ఎవరైనా చర్మం దానం చేస్తే తప్ప ప్రాణం కాపాడ్డం కష్టమన్నారట డాక్టర్లు. ఆమె భర్తకు అతిమూత్ర వ్యాధి వుండడం వల్ల అతని చర్మం పనికి రాలేదట. ఆమె భర్త చుట్టాలందరి వద్దకు వెళ్ళి యీ సహాయం అర్థించాడట. ఎవరూ యిలాటి దానం యివ్వటానికి ముందుకు రాక పోయేసరికి హిమత్‌లాల్ అనే 24 ఏళ్ళ యువకుడు తన చర్మాన్ని దానం చేసి ఆమె ప్రాణం కాపాడాడట. అతను వారి కేమీ కాడట.



పెళ్ళి కుదరక విషం తాగిన ప్రేయసీ ప్రియులు

పాలకోట అనే వూరుకు చెందిన 30 ఏళ్ళ క్రిష్ణన్ అనే అతను చిన్నకుట్టి అనే ఆమెను ప్రేమించాడట. పరస్పరం ప్రేమించుకుని, యిక పెళ్ళిచేసుకుందామనుకుని నిర్ణయించుకున్నారట. కాని కృష్ణన్‌కు ఇదివరకే పెళ్ళి అయిపోయి వుండడంవల్ల పెళ్ళిమీద పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకుని భార్య నడిగాడట. ఆమె దీనికి వొప్పలేదట. దాంతో మనస్సు విరిగి, ఆ ప్రేయసీ ప్రియులిద్దరూ వో సినిమాకి వెళ్ళివచ్చి కృష్ణన్ గుడిశలో విషం త్రాగి, చనిపోయారట.

సమస్యకి పరిష్కారం లేక ఆత్మహత్యకి పూనుకున్న ప్రేమికులు


తివారి అనే యువకుడు దినేష్‌మిశ్ర అనే యువకుడు సరళ అనే ఆమెను ప్రేమించారట. ఆమెను తామిద్దరూ పెళ్ళి చేసుకోడం అసంభవమని, కనుక యీ సమస్య పరిష్కారం ఆలోచించారట. కాన్పూరుకు వెళ్ళి యిద్దరూ విషం త్రాగి, రిజర్వుబ్యాంకు మెట్ల మీదపడి చనిపోయారట. ఈ యిద్దరు మిత్రులూ గాజియాబాద్‌కు చెందినవారట. వారి జేబుల్లో దొరికిన ఉత్తరాలు యీ విషయాలు బైటపెట్టాయట. ముగ్గురూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్టు కూడా వుందట. సరళ కనుపించటం లేదట. బహుశా ఎక్కడో ఆమె కూడా విషం తాగి చనిపోయి వుంటుంది అని కూడా రాసుందట.

వోడిపోయిన అదృష్టం

లాగోస్‌లో ఒక రైలు ప్రమాదంలో రైలు పెట్టెలు పప్పు పప్పయి కొన్నివందల మంది చనిపోయారట. ఈ పప్పు పప్పయిన పెట్టెలలో మీమూరు యాభై రెండు మంది మాత్రం కొంచెం గాయాలతో చావు తప్పి బయటపడ్డారట. వీరి ఆయుర్దాయం ఎంత గట్టిదీ, వారి అదృష్టం ఎంత గొప్పదీ అని పొగిడి, వారినంతా వో కార్లో ఎక్కించి ఆసుపత్రికి పంపిస్తే ఆ కారు మార్గమధ్యంలో పల్టీకొట్టి ఆ 52 మంది అదృష్టవంతులనీ పొట్టన పెట్టుకుందట. రైలుతో పోటీచేసి గెలిచిన వారి ఉమ్మడి అదృష్టం కారుతో పోటీ చేసి చిత్తుగా వోడిపోయింది— ఎంతైనా కారు కదా!

డాలర్‌కో ముద్దు!

19 ఏళ్ళ గెర్ష్‌విన్ అనే అమ్మాయి, స్టెఫెన్ రైట్ అనే అమ్మాయి 18 ఏళ్ళ మిడ్‌రైన్



అనే అమ్మాయి— వెరసి ముగ్గురూ జమైకా నుంచి వచ్చే తమ తలిదండ్రుల కోసం న్యూయార్క్ కెనెడీ విమానాశ్రయానికి వచ్చారట. ఆ ముగ్గురిలో ఎవరి తలిదండ్రులు రావాలో వారెవరి కోసం వచ్చారో గాని, విమానాశ్రయంలోకి వెళ్ళి ఒకచోట "డాలరు కోముద్దోచ్" అనే ఓ బోర్డు ఓ చోట తగిలించి నిలబడ్డారట. ఇది చూసిన ప్రయాణికులు, విమాన సిబ్బంది అధికారులూ కూడా ఎగబడ్డారట. ఈ విషయం పెద్ద అధికారులకు తెలిసి వారు "హాటేబిడ్డెన్" అని ఖండించే లోగా వారు వో నాలుగు డాలర్ల వ్యాపారం చేశారట— ఇన్‌క్రెడిబుల్—బట్ ట్రూ.

ప్రాణాలు మేసిన కంచె

తన తోటలో చెరకు గడలు ప్రతిరోజూ రాత్రి ఎవరో ఎత్తుకు పోతుండడం ఆపలేక, టుండరీ కంపాడులో సీతారామగవుండర్ అనే ఆయన ఓ ఆలోచన చేసి, తోట చుట్టూతా వున్న ముళ్ళ కంచెతీగకు కరంటు పెట్టాడట. ఆరాత్రి (16 వ

లేరీ) 25 ఏళ్ళ కాశీ అనే అతను, 21 ఏళ్ళ అన్నా మత్తై అనే అతను—యిద్దరు హరిజన కుర్రాళ్ళు దొంగతనానికి వచ్చి ఆ తీగ ముట్టుకుని షాకు తగిలి, చనిపోయారట.

పాటని నిషేధించాలని ఉపాధ్యాయుల కోరిక

కెన్యా నేషనల్ ఉపాధ్యాయుల సంఘం జోసఫ్ కామారా అనే ఆయన పాడిన పాట “టీచర్స్ డార్లింగ్” అనే పాటను నిషేధించాలని కోరిందట. ఉపాధ్యాయులు తమ విద్యార్థినులతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్టు ఒ విద్యార్థిని పాటలో ఉంది. ప్రయిమరీ స్కూలు ఉపాధ్యాయులుగా వచ్చేవారు కేవలం కుర్రాళ్ళని, వారి క్రింద విద్యార్థినులు 15, 16 ఏళ్ళ వారు ఉంటున్నారని, అలాంటప్పుడు వారి, వారి మనః ప్రవృత్తులు మారి, పరస్పరం, అన్యోన్యంగా అక్రమ సంబంధం పెట్టుకోడం జరుగుతూనే వుందని అందరు అంటున్నా, యీ విషయాన్ని వేలెత్తి మొత్తం ఉపాధ్యాయుల మీదుండే గౌరవాన్ని నాశనం చేయడం న్యాయంకాదని ఉపాధ్యాయుల సంఘం వాదన్నారట.


* * *



వాస్కొడగామా—పూనా ఎక్స్‌ప్రెస్ మొదటి తరగతిలో ఒకామె కొల్హాపూరు వద్ద ఎక్కి, బండి పూనా చేరగానే ఆమె బండి దిగి ఓ వంద అడుగులు వెళ్ళేలోగా ఓ పెద్ద మనిషి పరుగున వచ్చి, “మీ పర్సు రైల్లో మర్చిపోయారనుకుంటాను. వెళ్ళి తెచ్చుకోండి” అన్నాడట. ఆమె తిరిగి రైలు వద్దకు వెళ్ళి ఆ పెట్టెలో ఎక్కేసరికి పెట్టెలో ఆమె కోసం కాచుకుని వున్న కామాతురులు ఆమెను పట్టుకున్నారట. కొందరు గబగబ కిటికీ తలుపులు, తలుపులు వేసేశారట.. 20 ఏళ్ళ వివాహిత అయిన ఆమె మీద పడి అయిదుగురూ పశువుల్లా తమ కామ వాంఛ తీర్చుకున్నారట. పెట్టె అన్నితలుపులూ వేసి వుండడం చూసిన ఓ రైల్వే కూలీ అనుమానించి, పై అధికారులతో చెప్పాడట. వాళ్ళొచ్చే సరికి యీ దుర్మార్గులలో ఇద్దరు తప్పించుకు పారిపోయారట, ఆనక వారూ దొరికారట. స్పృహ తప్పిన స్థితిలో పడి వున్న ఆమెను సాసూన్ ఆసుపత్రిలో చేర్చారట. ఈ భయంకర, జుగుప్సాకర దారుణం చేసిన అయిదుగురు యువకులూ సైనికదళానికి చెందిన వారేనట. ●

బ్రాందీ మహాత్మ్యాలు

మోహన్



'నా నటనని అభివృద్ధి చేసుకోడానికి దోహదం చేసే నా భర్తని అభినందిస్తాను'

—రాజశ్రీ



భర్త ఎదుటవుంటే ఆనందంగా ఉంటుంది.

ఎ. వి. యం. స్టుడియోలో రెండవ ఫ్లోర్‌బయట వున్న చెట్టుకింద నటి రాజశ్రీ ఏకాంతంగా కూర్చుని దీర్ఘాలోచన చేస్తూ వుండింది. 'హలోమ్యాడమ్' అంటూ ఎదుట వున్న కుర్చీలో కూర్చున్నాను. 'ఏమిటి, పెళ్ళిని గూర్చినా ఆలోచనా?' అని ప్రశ్నించాను. అబ్బే అదేం కాదండి. మీకు పెళ్ళి అయిందనుకొండాం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతాను.

ప్రశ్న : షూటింగు లేనిరోజున మీరు ఇంటికి ఆలస్యంగా వస్తే, మీ భర్త "ఏం, ఇంత లేటు" అంటూ కోప్పడుతారా ?

జ : నా 'లేటు'కు క్షమాపణ చెప్పుకుంటూ 'లేటు' కావడానికిగల కారణాన్ని మనస్సు విప్పి చెప్తాను.

ప్రశ్న : మీ భర్త మీ 'యాక్టింగ్' బాగులేదంటే మీ రెలా ఫీలవుతారు ?

జ : హ్యాపీగా ఫీలవుతాను. వున్న మాటను చెప్పి నా 'యాక్టింగ్'ను అభివృద్ధి చేసుకోడానికి దోహదం చేస్తే నా భర్తను అభినందిస్తాను.

ప్రశ్న : మీపేరుకు వచ్చిన వుత్తరాన్ని మీ భర్త చదివితే మీరేం చేస్తారు ?

జ : ఏమీ చెయ్యను. నాపట్ల నాభర్త చూపుతున్న శ్రద్ధాశక్తులకు జోహారు అర్పిస్తాను. లెటరులోని కంటెంట్స్‌ను మావారి ద్వారా తెలుసుకుంటాను.

ప్రశ్న : మీరు శృంగార సన్నివేశంలో హీరోను కౌగిలించుకునే సమయంలో మీ భర్త వుంటే ఎలా ?

జ : వుంటే యేం. అది కేవలం నటనేగా. మనస్సులో యే అనుభూతి వుండదుగా. ఇంకా ధైర్యంగా నటిస్తాను. (భర్త వున్నారనే ధైర్యంతో).

ప్రశ్న : ఉదయంనుండి రాత్రివరకు షూటింగులో పాల్గొని ఇంటికి వచ్చిన మీ వద్దనుండి మీ భర్త కొన్ని సుఖాలను కోరితే మీరేం చేస్తారు?

జ : ఆయన కోరికలన్నీ తీరుస్తాను. ఆదేగా భర్తకు భార్య చేసే సహాయం, అంతకన్నా భార్యకు కావలసిన దేముంది చెప్పండి.

ప్ర : మీ భర్తకూడా సినిమాల్లో నటించాలంటే, మీరు అనుమతిస్తారా?

జ : సుతరాము అంగీకరించను. నా నటనలోని లోపాలను సరిదిద్ద గలిగితే చాలు అని చెప్తాను.

ప్ర : కోపంతో మీ భర్త మిమ్మల్ని కొడితే?

జ : ఆయనకు కోపం వచ్చేలా నేను ప్రవర్తించను. ఒకవేళ కొట్టినా దాన్ని ఆశీర్వాదంగా స్వీకరిస్తాను.

ప్ర : అవుట్‌డోర్ షూటింగుకు మీతో మీభర్త వస్తానంటే అనుమతిస్తారా?

జ. నిరభ్యంతరంగా. నాకు ఖుషీకూడా.

ప్ర : నా దగ్గరకూడా నటిస్తున్నావే అని మీభర్త అడిగితే ఎలా?

జ : అలా అడిగేవారిని పిరికివాళ్ళుగా భావిస్తాను. భర్తపై భార్యకు, భార్యపట్ల భర్తకు అన్యోన్యరాగం వుండడమే నిజమయిన దాంపత్యం.

—శ్రీనివాస్ ●



శ్రీ నాగేశ్వరరావు బెంగుళూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ తుకోల్‌కి రు. 25,000 చెక్కు యిస్తున్న చిత్రం.

"నాగేశ్వరరావు పండుగ"

'నే నిచ్చే ఈ పాతికవేల రూపాయల చెక్కు సముద్రమంతటి యూనివర్సిటీలో ఓ వాటర్ డ్రాప్ (నీటిబొట్టు) వంటిది. అయితే ఈ ఇరవై అయిదు వేల రూపాయల వెనుక విలువ కట్టలేని నా హృదయం వుందని గ్రహించమని శ్రీ వైస్ ఛాన్సలర్‌గారికి సవినయంగా మనవి చేసుకుంటున్నాను' అన్నారు శ్రీ నాగేశ్వరరావు చప్పట్లమధ్య.

ఆయన చలనచిత్ర రజతోత్సవ సందర్భంలో ఆ కమిటి హైదరాబాదువారు సేకరించిన నిధిలో పాతికవేల రూపాయలు బెంగళూరు విశ్వవిద్యాలయానికి శ్రీ నాగేశ్వరరావు సమర్పించే సందర్భంలో రజతోత్సవ కమిటీ హైదరాబాదు, బెంగళూరువారు ఏర్పాటుచేసిన ఈ సమావేశం బెంగళూరు లాల్‌బాగ్ 'గార్డెన్సు'లో ఫిబ్రవరి 20వ తేదీన సాయంత్రంఆరుగంటలకు ప్రారంభమయ్యింది. ముఖ్య అతిథి గవర్నర్ ధర్మవీర, ప్రెసిడెంటు (సభకు) శ్రీ రాజశేఖరమూర్తి (ఇండస్ట్రీస్ మంత్రి), వైస్ చాన్సలర్, కర్ణాటక నాటక పితామహుడు శ్రీ గబ్బి వీరన్న, తదితరులు శ్రీ నాగేశ్వరరావుని గురించి తమకు తెలిసిన, తెలుసుకున్న విషయాలు సందర్భోచితంగా చెప్పారు.

తన కంతటి గౌరవాన్నిచ్చి, అభిమానించిన శ్రేయోభిలాషులకు కృతజ్ఞత తెలుపుకుంటూ అందరి పండుగలూ తన పండుగలు కావని, తనకు యిలాంటి పర్వదినాలే నిజమైన పండుగ దినాలని అన్నారు, శ్రీ నాగేశ్వరరావు. తాను ఏ భాషకూ చెందనివాడనని, కళాకారులకు ఆ భేదాలుండవని, కనుకనే తనీనాడు కన్నడ దేశంలోని బెంగళూరు యూనివర్సిటీకి విరాళం యివ్వగలుగుతున్నాననీ ఆయన అన్నారు. తన సినిమాలు కొన్ని ఆంధ్రాలో అంత బాగా ఆడకపోయినా, కన్నడదేశం (బెంగళూరు)లో విపరీతంగా ఆడాయని, ఆడుతున్నాయని, కన్నడదేశం తనకు చూపిస్తున్న అభిమానమే దానికి కారణమనీ చెప్తూ, కనుకనే తనీనాడు బెంగళూరు విశ్వవిద్యాలయానికి విరాళమిచ్చానని, 'ఇలాగే పోతే...కేరళ రాజ్యం వరకూ పోతుందేమో ... ఏమో...ఎవరు చెప్పగలరు?' అన్నారు.

అరవై సినిమాల్లో నటించాక, చాలిక విరమించవచ్చునేమో అనుకుంటే అభిమానుల ప్రోద్బలంతో ఆ పని చెయ్యడం అవలేదని, మళ్లీ వంద చిత్రాలయ్యాక వచ్చిన అదే సమస్యనూ తన అభిమానులే తీర్చారని, ఇక యిప్పుడు రానురానూ తనకు ధైర్యం ఎక్కువవుతోందని 'నేను 46 ఏళ్ల వాడినయినా, 16 ఏళ్ల కుర్రాడిలా నటిస్తూ ఆడపిల్లలవెనక (సినిమాల్లో) పడితే అది చూసి మీరంతా వప్పుకుంటే యిహ నేనెందుకు కాదనాలి... అనను...అనవే అనను ... అరవైయేళ్లొచ్చినా సరే 16ఏళ్ల వాడిలా హీరో వేషాలే వేస్తాను... నేను అప్పుడే పోను...చాలామంది పోయే వరకూ పోనే పోను' అన్నారు కళ్లజోడు తీసి గాలిలో వోసారి ఆడించి, తిరిగి తగిలించుకుంటూ.

అభిమానులు, ప్రేక్షకులు మరోసారి చప్పట్లుకొట్టాక, అభిమాన సంఘాలవారూ, కన్నడ సినిమా ప్రముఖులు శ్రీ బి. ఆర్. పంతులు, శ్రీ ఆర్. నాగేంద్రరావు, శ్రీ పుట్టణ్ణ కనగల్ తదితరులు ఆయనకు మాలలు వేశారు.

తరువాత బుర్రకథలు, వాద్యసంగీతం, నృత్యనాటిక, తోలుబొమ్మలాట అన్నీ అయ్యాయి. చివరికి జాతీయగీతం జనగణమన ఖమాస్ రాగంలో (పాడబ్బా!) పాడడంతో సభముగిసింది.

—భూపతి

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

పి. పి. కె, సికింద్రాబాదు

రామలక్ష్మి మీరు ఆదర్శ ఇల్లాలుగా ఏం చేస్తారో చెప్పరూ ?

నూలు వడుకుతాను! (అంటే చిన్న చిన్న అబద్ధాలాడుతానని!) కష్టాలు భరిస్తాను. (వంటా వార్పూ బట్టలుతకటం, ఇల్లు శుభ్రం చేయడం లాంటివి. ఈ కష్టాలు భరించకపోతే భుక్తికోసం యుక్తికోసం యింకేదైనా ఉద్యోగం చెయ్యాలి కదా—అందుకని!) పిల్లల విషయంలో మంచిచేస్తే పొగడకుండా ఉండను. చెడుగా ప్రవర్తిస్తే చెప్పకుండా ఉండను. ఇల్లు అద్దంలా లేకపోతే బెంగపడను గాని సరదాగా లేకపోతే ఇబ్బంది పడిపోతాను. రూల్సు ఫ్లెక్సిబుల్‌గా ఉంచుతాను—ఆచరణసౌలభ్యం కోసం!... ఈ ఉత్తమ గుణాలన్నీ చాలవా తమ్ముడూ నన్ను 'ఆదర్శ ఇల్లాలు' బిరుదుకి అర్హురాలను చేయడానికి!!

ఎస్. ఎస్. ఆర్, భీమవరం

స్త్రీకి చదువు అవసరమా ? అనవసరమా ?

జీవితాన్ని కొంచెమైనా అర్థం చేసుకొని బ్రతకాలని తలపోస్తే అవసరమే. లేదూ 'పశుపక్ష్యాదుల లాగా, అడవి మృగంలాగా బ్రతికేస్తా' నను కుంటే చదువు అనవసరమే. మనిషిని అని చెప్పుకోడమూ అనవసరమే.

బి. వి. ఆర్, కర్నూలు

నేను ప్రేమించిన యువతి నాకు మోసం చేసింది. నేనిక ఏమైపోతాను ?

ఇప్పటిదాకా ఆగావుగా తమ్ముడూ. డబ్బంతా దొరికితే మజ్నువేషం కట్టేయ్. లేకుంటే యింకా బాజీ—హిప్పీగా మారిపో.

నిరంజన్, న్యూఢిల్లీ

'మీరు చాలా అందంగా ఉన్నారు' అంటే థ్యాంక్యూ ఫర్‌ది కాంప్లిమెంట్ అంటుంది ఒక విదేశీవనిత, కానీముఖం చిట్లించి చెంపదెబ్బ వేసినంత పని చేస్తుంది మన దేశపు యువతి. కారణం మన సంస్కృతి సంప్రదాయాలా ? లేక మన కుత్సిత అవికసిత మనస్తత్వాలా ?

అదేమో నాకు తెలియదుగాని, ఈ రోజుల్లో యువతులు స్పోర్టివ్‌గావే ఉంటున్నారు.... అందాన్ని ఆస్వాదించడం, మనస్సులో కళ్లలో చేష్టల్లో తెలియచేసి, నోటి మాట మినహాయించడం కావ్యలక్షణం కాబోలు!...నా కనిపిస్తుంది.....వల్గర్‌గా చూసే చూపులకన్నా, 'బాగున్నారు' అన్న ఒక్క మాట ఎంతో మేలని.

వి. జీ. ఆర్, తిరుపతి

గాంధిమహాత్ముని శతజయంతి సందర్భమున జారీచేసిన మహాత్ముని ప్రతిబింబముకల నాణెమును, రూపాయి నోట్లను మహాత్మునిచే నిరసింపబడిన కార్య కలాపాలకు పణంగాపెడ్డి వారి వారి కార్య కలాపములను నెరవేర్చు కొనుట ఎంతవరకు సమంజసము. మహాత్మునితో పాటు మహాత్ముని ఆశయాలుకూడా దహింపబడినవా ?

మీకేం పిచ్చా ఏం?.....అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారని తినడం మానుతారా? డబ్బున్నాక వాడక తప్పుతుందా—అది గాంధినోటవనివ్వండి, దొంగనోటవనివ్వండి!

వి. పి, కడప

దిగంబర కవులకన్నా కొత్తవారెవరైనా ఉన్నారా ?

ఉన్నారని ఈమధ్యే తెలిసింది. పేరింకా పెట్టుకోని వారిలో ఇద్దరైన అకలయ్య, మహేంద్రుల, చక్కని కవిత్వం రాశారు.

విజయరామ్, శ్రీకూర్మం

మానవునిచే సృష్టింపబడి మానవుని హానికి కారణం అయ్యే డబ్బు అంటే మానవుని కింకా ద్వేషం కలుగదేమండీ ?

మానవ లక్షణాన్ని పరిశీలిస్తే—డబ్బంటే కాదు ద్వేషం కల్గవలసినది, అది ఉన్నవాడంటేనని యీపాటికి అర్థం అయ్యే ఉంటుంది మీకు. డబ్బంటే ఎందుకు ద్వేషించడం? అది సంపాదించడం తెలియనివారిని, అది సంపాదించడంలో అన్ని కిటుకులూ నేర్చినవారిని....చూసి ద్వేషించాలి!

రాజేష్, హైద్రాబాదు

నీకేమిటోయ్ ప్రేమించావు. సక్సెస్‌గా పెళ్లాడావు. అందాల బాబుతో ఆడుకుంటున్నావు. అదృష్టవంతుడు' అనిపించుకునే నాకు జీవితం సహారా అడవులలోని మృగజలంలా ఉంది. ఏంచేయమంటారు ?

బహుశా పెద్దలుచేసే పెళ్లిమజా మిస్సయ్యానని బాధపడుతున్నారులావుంది అవునా?!

ఎస్. ఎమ్. ఆర్, విశాఖ

మన ఆంధ్రా ఏరియాలో ఫిలిప్ జర్నలిస్టుల సంఘ మేదైనా ఉందా ? అందులో సభ్యునిగా చేరాలని నాకు కుతూహలంగా ఉంది.

విజయవాడలో శ్రీ తుర్లపాటి కుటుంబరావు గారికి రాస్తే వివరాలు తెలియచేయకలరేమో, రాసి చూడండి.

కె. కే. ఆర్, అమలాపురం

అవకాశవాది కాకుండా ఉండాలంటే ?

పక్కవాడి తల బద్దలు కొట్టి తినడమే!

ఎస్. ఎ. ఆర్, భీమునిపట్నం

రాజాలా బ్రతకడానికి వేయికలలు కంటూ ఉంటారు. ఎన్నో ఆశలుంటాయి. అయితే అన్నీ సమకూడినవాడి కర్తవ్యమేమిటో ?

రాజాలా బ్రతకడమే మరి!..... మీ భీముని పట్నపు సముద్రపు టొడ్డునకూర్చుంటే యిలాంటి రాజా ఆలోచనలే వస్తాయి తమ్ముడూ—అంత అందంగా ఉంది మీ వూరు.

టి. ఆర్. ఆర్, గుమ్మలూరు

కలలే నిజమైతే ;

కోరికల గుర్రాలెక్కడమే తరువాయి!

జీవితంలో మానవుడు సాధించలేంది ఏమిటి ?

మనశ్శాంతి.

మనసి పుట్టించిన దేవుడి మీదకన్నా మనం పుట్టించిన డబ్బే ఎక్కువ విలువ.

మనని దేవుడు పుట్టించలేదు. డబ్బుని మనం అవసరంకొద్దీ సృష్టించుకున్నాం. అవసరానికి విలువెక్కువకదా?


తెరపై ముద్దు ప్రవేశపెడితే ఎలా ఉంటుందంటారు ?

మనంచూస్తున్న భయంకర మోహావేశపు నటన—ఎగపీల్పులు, ఆత్రాలు, కౌగలింతలు, చూపులు, చేష్టలు, పొర్లింతలు వీటన్నిటికీ బదులు ఓ ముద్దు పెడితే ఎంతో డీసెంటుగా ఉంటుందేమో?

డి. వి. కె. ఆర్, బాలి రెడ్డిపాలెం

పత్రికలవారు, వారి పత్రిక ఉన్నత స్థితిలోనికి వచ్చేటప్పుడు రచయితలకు పాఠకులకు యిచ్చే విలువ, ఉన్నత స్థితిలోనికి వచ్చిన తర్వాత యిస్తారా!

ఇవ్వక తప్పదు. పత్రిక నడిపించడం కత్తిమీద సాము. ప్రతిక్షణం కృషిచేస్తే తప్పించి పత్రిక ఓ స్థాయికి చేరదు. చేరి అక్కడ నిలవదు. ●



మనస్తంత్రి.

యం. పినాకి

కోడిగుడ్డు దీపం మరింత తగ్గించి, కొడుకును దగ్గరకు తీసుకుని, ఓ చెంగు మాటునికి అప్పచెప్పి, కళ్ళు మూసుకుంది పార్వతి. కొద్దిసేపటి క్రితమే కరెంటుపోయింది. మామూలుగానైతే చీకట్లో పడుకోగలిగేదే. కాని ఏమిటో, ఈ మధ్య భయం, భయంగా వుంటోంది. ఎటు చూచినా గొడవలు.

పక్కలో పిల్లాడు ఓ పట్టాన పడుకోడు. ఊరికే మసలుతుంటాడు. వాణ్ణి లాగే గుండెల కదుముకుని పడుకోవాలని. కాని వూరుకోడే— ఏడుస్తాడు. అసలే వళ్ళు వేడిగావుంది. ఏమిస్తే ఎలా? అనుకుంటుంది. రెండుసార్లు తాగిన పాలు కక్కుకున్నాడు. కడుపులో ఏముంటుంది మరి. పొద్దున్న డాక్టరు కోసం వెళ్ళక పోయినా బావుండేది. లేదా అంతదూరం వెడితే డిస్పెన్సరీ మూసేస్తుంది. పోనీ, వచ్చేటప్పుడు అక్కడినించే రిక్షాలో వచ్చెయ్యకూడదూ. లేదు. ఇలా జరగాల్సి వుంటే తనెందుకు బస్సెక్కటం మానుతుంది!

ఛీ! అంతా తన మూలంగానే...

పాపం, వెర్రి నాన్న. ఎంతసేపో ఏడ్చాడు. బస్సు నిండా జనం కిటకిటలాడుతున్నారు. వీలైనంతలో జోకొట్టింది, ఊరడించింది. భుజం మార్చింది. ఒడిలో పడుకోబెట్టి వూపింది. ఐనా వాడు వూరుకోలేదు. సంచీలోంచి పాలసీసా తీసిపట్టింది. వాడు ఏడుపు మానలేదు. తనకేం చెయ్యాలో తోచలేదు. అందరికీ తనో పెద్ద న్యూసెన్సుగా తయారైంది. బస్సులోని జనమంతా తనవైపే చూస్తేరు. ఓ ఆడగొంతు వెనుక సీట్లోంచి.

'పిల్లకు పాలివ్వరాదుటమ్మా!' అంది.

బస్సులో, అంతమందిలో, ఆ పని చెయ్యటం తన కసహ్యం. అది వినిపించుకోనట్టుగా తన పాలసీసా ప్రయత్నంలో మునిగింది.

వాడొక్కక్షణం వూరుకోడే. తనకు జెజారెత్తింది.

రెండు నిమిషాల తర్వాత అదేగొంతు మళ్ళీ.

'ఈ బస్తీ ఆడవాళ్ళింతే. దేవుడు ఆళ్ళకు రొమ్మిచ్చింది పిల్లలకు పాలివ్వటానికే. చూపించుకుంటూ రోడ్లంట తిరగటానికి కాదు' అంది.

ఆ క్షణాన తనకు పిచ్చెక్కినంత పనైంది. ఏదైనా విపరీతం జరిగితే బాగుండుననిపించింది. ఈ బస్సు ఇలాగే ప్రేలిపోతే, లేదా, ఎవరైనా ఆ గొంతు నులిమి చంపేస్తే...ఛీ! వీడింకా ఏడుపు ఆపడు. పాడు గొడవ.' గుక్కపట్టి ఒకటే ఏడుస్తున్నాడు. తనకు తలెత్తటానికి సిగ్గుగా వుంది. కాని మరు నిమిషంలో—

బస్సులో గోల. బస్సు యిక ముందుకు పోదట. తను అప్పటిదాకా గమనించలేదు. ఏడుస్తున్న పిల్లాణ్ణి భుజానేసుకుని బయటకు చూసింది. రద్దీగా వుండే రోడ్డు క్షణంలో నిర్మానుష్యమైంది. ఎటు చూసినా పరుగెత్తుతున్న పోలీసులు. ట్రక్కులు. తుపాకులతో పోలీసులు. వాళ్ళ

మనస్తంత్రి

కనుమరుగైన క్షణాన గుంపులు గుంపులుగా పిల్లలు. రోడ్డు కడ్డంగా రాళ్ళు. బస్సు ముందర ఏదో పెద్ద చప్పుడైంది. బస్సులో గోల మరింత ఎక్కువైంది. హమ్మయ్య! ఇక తన విషయం ఎవరూ గమనించటంలేదు. పిల్లవాడి ఏడుపు ఎవరూ వినిపించుకోవటంలేదు. టపటపమంటూ బస్సుమీద రాళ్ళవర్షం. జనం వులిక్కిపడ్డారు. ఏంచెయ్యాలేం చెయ్యాలేం చెయ్యాలి? దిగుతున్నారు. అవును. దిగాలి. అందులోనూ రద్దీ. అద్దాలు పగిలిపోతున్నాయి. ఇప్పటిదాకావున్న పోలీసులేరి? ఆ ట్రక్కులు, తుపాకులు, లాఠీలు కావిప్పుడు. బస్సు చుట్టూ జనం. రాళ్ళు. గోల. కొందరు సీట్ల కింద నక్కుతున్నారు. ఎంతసేపు.

దిగండి త్వరగా. దిగండి, దిగండి.

దిగేరు. దిగిన జనమంతా ఏరి? ఎక్కడి వాళ్ళక్కడే మాయమయ్యారు. బుజాన ఏడ్చే పిల్లవాడితో తనొక్కత్తే. ఎలా? ఎక్కడికి? నడుస్తోనేవుంది. పిల్లలు. అమాయకులు. వాళ్ళేంచేస్తారు, పద— పద.

వెనక్కు తిరిగి చూస్తే—

బస్సుచుట్టూ మంటలు. ఎంత ధైర్యమో! చప్పుడు మళ్ళీ. ఈసారి పోలీసులు. బహుదూరంగా పిల్లలు. పరిగెత్తే పోలీసులు. పరుగు. పరుగు. వోవైపు నించి ట్రక్కు దూసుకొస్తుంటే—పిల్లవాడొక్కడు పక్కసందులోనికి దూరబోయే టప్పుడు పోలీసు కేక. పిల్లవాడి కేక. షర్టుమీద నెత్తురు. నినాదాలు. తను నడక. పరుగు కాళ్ళు చమట్లుపట్టేయి. వణుకుతున్నాయి. గుండె అదురుతున్నది. ట్రక్కులో చాలామంది పిల్లలు కనిపిస్తున్నారు. వాళ్ళ తలలమీద, షర్టుల మీదా నెత్తురు కన్పిస్తున్నది. బస్సు చుట్టూ మంటలు కన్పిస్తున్నాయి. నినాదాలు విన్పిస్తున్నాయి. ఇనపబూట్ల చప్పుడు. టియర్‌గాస్ షెల్స్ చప్పుడు. దుకాణాల షట్టర్లు సడెన్‌గా జారిపడుతున్న చప్పుడు. పోలీసులూ, పిల్లలూ, రాళ్ళూ, తుపాకులూ, నెత్తుర్లూ, అరుపులూ, మంటలూ— ఇన్నింటి మధ్య తను ఏడుస్తున్న చంటిపిల్లవాడితో.

పరిగెత్తలేక, నడవలేక, కదలలేకపో అరుగుమీద కూలబడింది. ఏమైతే అదైంది. ఎంతదూరమని పరుగెడుతుంది! పిల్లాడింకా ఏడుస్తూనే వున్నాడు. ఎలా? లాభంలేదు...పాలివ్వాలి ... రోడ్డుమీద — నిర్మానుష్యంగా వుందికదూ.

రిక్షా కావాలి. త్వరగా యింటికి పోవాలి. రిక్షాలుకూడా కరువైనాయా! ఒక్కరిక్షాకూడా...అదిగో, ఏవ్, రిక్షా.

రూపాయిన్నర సరే, ఈ రోజు నీ యిష్టం. పద. పిల్లాడేడుపు తగ్గించాడు. కాదు, సొమ్మసిల్లి పోయాడు. వెక్కిళ్ళుపట్టాయి. ఇంటికిచేరి, తలుపేసుకుని, పిల్లాడికి పాలిస్తుంటే— ఏడుపాగలేదు. ఎందుకో భయంగావుంది.


ఇంత భయపడే తను భర్త వెళ్ళిపొమ్మంటే ఎందుకు పోలేదు? క్షణక్షణమూ కీడు శంకిస్తూ, ప్రతిరాత్రీ ప్రాణాలు బిక్కుబిక్కుమనగా, అర్ధరాత్రి ఎక్కడ ఏ చిన్నశబ్దమైనా ఉలిక్కిపడుతూ, రాత్రి భయాలు పగలు జ్ఞాపకం చేసుకుంటూ, లోపలి అనుమానాలను దాచుకుని, పొట్టకోసం భర్తతో పోట్లాడుతూ, వాదిస్తూ, అతణ్ణి ఒప్పించాలని ప్రయత్నిస్తూ...

'నిజమే, పార్వతీ నువ్వు చెప్పిందంతా ఒప్పుకుంటాను. కాని యిలా నిన్ను, నన్ను, బాధిస్తే, అవమానిస్తే. దోచుకుంటే వాళ్ళకేం వస్తుంది? సమస్య ఎలా పరిష్కారమవుతుంది?'


'ఇలాంటప్పుడు విషయాలను కొంచెం సానుభూతితో పరిశీలించటం అవసరం.'

'ఎలా? సానుభూతి నాకూవుంది పార్వతీ. నాకు వాళ్ళంటే ద్వేషంలేదు. కాని యింత అర్థరహితంగా ప్రవర్తిస్తే ...ఎవరు తమ శత్రువులో మొదట వాళ్ళు తేల్చుకోవాలి...మొన్న ఫ్రెండ్‌ను ఒకణ్ణి వో సందులో ఎటాక్‌చేసి, తన్ని, వాడిదగ్గిరున్న డబ్బూ, వాచీ లాక్కుని, తిట్టి పంపించారు. ఇదివింటే నీకేమనిపిస్తుంది?'

'తన్నులు తిన్నవాడిమీద జాలివేస్తుంది. కొట్టిన వాళ్ళమీద కోపమొస్తుంది. కాని మనకు భేదమెక్కడంటే — మీరు



ప్రజల అభిమాన పాత్రము



లిప్టన్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్

ఎందుకంటే, లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ సామాన్యమైన టీ కాదు. ప్రపంచ ప్రజలందరినీ మురిపించే పలుతోటల అందులో పుష్కలంగా వున్నాయి.

వన్నెయైన చిక్కదనం. ప్రత్యేకమైన రుచితో కూడిన మేలైన పానీయము అంతేకాదు. ప్రతి పొట్లమునుంచి ఎన్నో కప్పుల టీ లభిస్తుంది. సేవించుటకు ఇచ్చుటకు కూడా చాలా సంతోషదాయకము.

అందుకే ప్రజల అభిమానము పొందినది. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ!

LIPTON లిప్టన్స్ అంటే మంచి టీ

వాళ్లను తీవ్రంగా అసహ్యించుకున్నప్పుడు కూడా. వాళ్లంటే నాకు సానుభూతి.'

'పార్వతీ!'

గాయపడతాడు. తరువాత యింకేం మాట్లాడడు. డిస్పరేట్‌గా తనవద్ద కొస్తాడు.

'పోనీ, అవన్నీ మరచిపోదాం పార్వతీ.' అంటాడు. అలా ఎన్నిసార్లో తమ వాగ్వివాదాలు. కాని ఎన్నడూ మరచిపోరు. ఏదోరకంగా కబుర్లలోని ఈ విషయం దొర్లుతుంది. చివరికి మరోసారి, 'మర్చిపోదాం.' అంటాడు.

పాపం. ఆమధ్య నోసారి.

'వెళ్లిపో పార్వతీ. ఇక్కడ పరిస్థితులేమీ బావుండటంలేదు. తగ్గింతర్వాత మళ్లీ రావచ్చు.' అన్నాడు.

తను వెళ్లనన్నది.

'ఐనా నాకెందుకండీ భయం—మీకో పిచ్చిగాని.' అంటే.

'ఏమో పార్వతీ, నాకు భయంగా వుంది.' అన్నాడు.

తనకు నిజంగా జాలివేసింది.

'ఊరికే అలా బెదరిపోకండీ— ఎంత మందని వెళ్లిపోతారు? ఎక్కడికని పోతారు? కావాలంటే ఇద్దరం మావూరికెడదాం పదండి.' అంది,

'నేనా! ఎన్నాళ్లని సెలవుపెట్టను? ఇదొక్కనాటి గొడవా.' అన్నాడు.

'మరింకేం—అందువల్లే నేనూ అదే అంటున్నాను. జరిగేదేదో జరగనివ్వండి.

మనస్తంత్రి

మనం యిక్కడే వుందాం.' అంటే.

తను నవ్వేడు.

'బొద్దింకలకూ, ఎలుకలకూ భయపడేదానివి, నీకింత ధైర్యం ఎలావచ్చిం' దన్నాడు.

కానీ—

నిజానికి యిదంతా తన ధైర్యమేనా? తెచ్చిపెట్టుకున్న గాంభీర్యం కాదూ!

పిల్లవాణ్ణి మరింత దగ్గిరకు తీసుకుంది. ఆయనకు నైట్‌డ్యూటీ. తనను వెళ్లిపొమ్మంటాడు. కాని తను నైట్ డ్యూటీ మార్పించుకోడు. మరి, తను చాలా ధైర్యవంతురాలినని గదూ ఆయన నమ్మకం!

ఉక్కగావుంది. గాలి వీయటంలేదు. బిగించుకున్న కిటికీలూ, తలుపులూ తెరవాలంటే భయం ... ట్రక్కులోని పిల్లల మొహాలు మళ్లీ కన్పించినట్టయ్యాయి. వాళ్ల నెత్తురూ, కేకలూ. హాస్పిటల్లో పడకలమీద గాయాలు తగిలిన వాళ్లందరూ వరసగా. జైళ్ళలో పోలీసు బూట్లకింద శరీరాలు నుగ్గునుగ్గై పోతున్నా ఒక్క పలుకూ పలుకని వాళ్లు...ఎంత ప్రయత్నించినా ఆగకుండా ఏవేవో ఆలోచనలు, రూపాలు. అందరిలోనూ ఓ మనిషి ఆకారం తన కళ్లముందు చాలాసేపు నిలిచింది. ఎవరో —నల్లగా, పొట్టిగా వున్నాడు. నుదుటి మీదా, చేతిమీదా గాయాలు. చెంప గీరుపోయింది. నెత్తురు. ఐనా నవ్వుతున్నాడు. ఎవరో అతణ్ణి హింసిస్తున్నారు. 'నేనుకాదు. వదలండి' అంటున్నాడు. అతనినవ్వు భయంకరంగావుంది. అతడిగొంతు జాలిగా వుంది...నిద్ర విచ్చిపోయింది. ఏదో పీడకల. వూహూ, కాని భయంమాత్రం మిగిలింది.


కళ్ళు తెరిచింది.

పురుగుపడి దీపం ఆరిపోయినట్టుంది. చీకట్లో ఆ రూపం మరింత స్పష్టమైనట్టుగా తోచింది. అగ్గిపెట్టె ఎక్కడుందో — వెదకాలి. కాని, లేవాలంటేనే భయం. వద్దు. ఇలాగే కళ్ళు మూసుకుని పడుకుంటే సరి. ఇంటినిండా పాడు దోమలు. పిల్లవాడు వెల్లకిలా పడుకున్నాడు. వాణ్ణి తనవైపుకు తిప్పుకుని కొంగుకప్పింది. వాడి శరీరం వేడిగా అలాగేవుంది. జ్వరం కాబోలు. పిచ్చినాన్న. తన తప్పుకు, నామోషీకి, వీడికి జ్వరం!

కొడుకు ఏడుస్తుంటే పాలివ్వలేని ఆడది — రేపు ఆయన అడిగితే ఏమని చెప్పాలి? అబద్ధం ఆడాలి. హుష్. ఉక్క భరించలేకుండా వుంది.

సంవత్సరం పోయాక — తాను ఓ రాత్రంతా యిలా మనోవ్యథతో గడిపిందని జ్ఞాపకం వస్తే నవ్వుకోదూ! అసలప్పుడు ఇవన్నీ జ్ఞాపకం వుంటాయా? చెబితే నమ్ముతారా? కాని ఈ క్షణాన యిది ఎంతనిజం! ఇందులో నష్టపోయిన వాళ్ళు, ఇబ్బందులకు గురైన వాళ్ళూ ఉత్త పుణ్యానికే దగాపడ్డ వాళ్లనలా ఫీలవరూ! ఎంత యిబ్బంది!

దోమలు కుడుతున్నా, ఉక్కపోస్తున్నా తలుపులు తీసుకోకూడదు. లైట్ వేసుకోలేదు. రాత్రులు — రాత్రులేం— ఒక్కోసారి పగలే—. బయట తిరగలేరు జనం. నాలుగురోజులు ఏమీ జరక్కపోతే అంతా మర్చిపోతారు. కాని మరో బాంబు పేలితే, మరో నలుగురు క్షణంలో చచ్చిపోతే క్షణంలో మళ్ళీ తీవ్రత—కారణమేమైనాసరే. తను నష్టపోతే మనిషికి బాధ. ఎదటి మనిషి బాధ తనకు వార్త. అప్పుడు ఏ సానునయ వాక్యాలూ పనిచెయ్యవు. ఆ నష్టాన్ని



బాధ. అన్నింటికన్నా లోతుగా కోస్తాయి. పరిస్థితులకో కొత్త అర్థాన్ని స్ఫురింప చేస్తాయి.

పిల్లవాడి తల హృదయానికి వేడిగా అనుకుని వుంది. మనసు అలసిపోయింది. నిద్ర వస్తున్నది. మెత్తగా ఎక్కడికో కదిలిపోతున్నది. జ్ఞాపకాలు— ఆలోచనలు మరింత గబిబిజిగా దూరమవుతున్నాయి. తెరలు తెరలుగా నిద్ర కప్పుకుంటోంది. దూరంగా — అతి దూరంగా ఎక్కడో కుక్క మొరుగుతున్న చప్పుడు. ఎంత సేపో...నిద్ర తెరలకింద...ఏదో చప్పుడు. జ్ఞాపకమో, కలో ... ఎవరో ఎక్కడో నడుస్తున్నారు. మాట్లాడుకుంటున్నారు. గొంతులు — సరిగ్గా వినిపించటం లేదు. గుసగుసలు, పెంకుల చప్పుడు. కుక్కలు అరుస్తూనే వున్నాయి. పోల్చుకోలేని శరీరాలు కన్పించి మాయమవుతున్నాయి. ఓసారి పెద్దగా చప్పుడు. మరోసారి ఊపిరి బిగపట్టిన నిశ్శబ్దం...పిల్లవాడు వెచ్చగా చేతుల్లో కదిలాడు ... గుండె గుభేల్మంది. నరాలు పట్టు తప్పేయి. చెవులు వినలేకపొయ్యాయి — ఆ గుసగుసలను వెలుగును భరించలేక కళ్లు మూసుకుంది. కేక వెయ్యాలనుకుంది. కాని కంఠం స్వాధీనంలో లేదు. అరిస్తే మాత్రం ఎవరైనా వినిపించుకుంటారా! ఇంటిమీద — పెంకుల్లోంచి టార్చి వెలుగు. ఏడ్వాలి. పెంకులు తొలగిస్తున్నారు ఆఁ... చప్పుడు భగవాన్ రక్షించు రక్షించు దేముడా కాపాడు. కాపాడు. అయ్యో. ఎలా? నరాలు ఏమిటో —ఎక్కడో చక్కిలిగింత. తన శరీరం విచిత్రంగా కుంచించుకు పోతోంది. భయం. వాళ్లకేం కావాలి? సామాను, పుస్తకాలు, ఓ రేడియో, ట్రాంపీసు. శరీరం మొత్తం వణుకుతోంది. దొంగలు, దోపిడిగాళ్లు, ఇంకా ఏం కావాలి వాళ్లకు? అక్కడితో వదుల్తారా! చక్కిలిగింత. బాధ. కళ్ల

తెరిచాలి. ఏమిటి బాబూ, ఏం కావాలి మీకు. ఎక్కడో ఆహ్వానం. ఏం చెయ్యగలను? కళ్ళు మూసుకుని పడుకుంటాను పడుకున్నట్టుగా నటిస్తాను. ఉక్క లేదు. దోమలులేవు. అవేవీ లేనట్టుగా హాయిగ గదిక్రిందలో వున్నట్టుగా నటించాలి. పడుకో పడుకో నిద్రపో నటించు.

మనస్తంత్రి

కళ్ళు గట్టిగా మూసుకుని పడుకుంటే చాలాసేపు మత్తుగా మరచిపోయి—ఆ మత్తులో నిమిషాలు—గంటలు ఎలా గడిచాయో—ఉద్రిక్తమైన ఆ మానసికావస్థలో శరీరం అలసి, సొలసి దూది పింజగా మారిపోగా— ఆశ్చర్యంతో కళ్ళు తెరిస్తే—

ఏదీ? ఎవరూలేరు. ఎవరూ రాలేదు. ఛీ! ఇంటి కప్పుకేసి చూసింది. తెల్లారుతున్నది. కాకులు అరుస్తున్నాయి. ఎక్కడో ఎవరింట్లోనో కొళాయి చప్పుడు. టైం చూసింది. ఐదుముప్పావు. ఆయన రావాలింక ఎందుకో బాధ. అసంతృప్తి పడవాలి గొల్లున ఛీఛీఛీ నిప్పులో దూకి, కత్తులతో వాళ్ళంతా చీల్చుకుని సుఖమనుభవించాలి. ఎంత పాపిష్టి మనను. పిల్లవాడి వొళ్ళు నిమిరింది. నిన్నటి జ్వరమంతా ఏమైందో చల్లగా మామూలుగా వుంది—వాడివొళ్ళు.

తలుపుమీద చప్పుడు. మళ్ళీ ఒక్క ఉదుటున వెళ్ళి తలుపు తీసింది. ఎదుట దృశ్యానికి కళ్ళు చెర్లు కమ్మాయి. ఆయన!

'ఏమిటండీ యిది!'

ఏడ్చేసింది. మోకాళ్ళమీద గాయాలు చిరిగిన పాంటు ఇంకా...చిరిగిన కాలివేలు! సైకిల్ ఏదీ?

'ఏమిటండీ!'

'ఊరుకో లొసలికిరద పార్వతీ!'

ఏలా వూరుకోను? సైకిలేది?

'ఏం జరిగిందండీ?'

'పోలీసులు'

'కాదు.'

'అవును పార్వతీ, నేనలా వస్తుంటే అక్కడ జనందేన్నో తగలేస్తున్నారు. అప్పుడే పోలీసులూ వచ్చారక్కడికి. గొడవ మొదలైంది. ఆ గొడవలో నేను సైకిల్ మీదినించి పడ్డాను పోలీసులు అక్కడున్న వాళ్ళందర్నీ కొట్టారు. వాళ్ళతోపాటు నాకూ నాలుగుదెబ్బలు తగిలాయి. సైకిల్ కోసం వెళ్ళి కనుక్కోవాలి.'

నవ్వుతున్నాడు. అదేనవ్వు భయంకరమైన నవ్వు.

'వాచీ?'

'ఊం ఆ దొమ్మీలోనే వాచీ కూడా పోయింది.' కాదు అలా జరిగుండదు.

'కాదు'

తన తల పగలగొట్టుకుని చచ్చిపోతే ఆయన తనను చిత్రహింస పెట్టి చంపేస్తే—

'చెబితే ఎందుకు నమ్మవు పార్వతీ; ఇదే పేటలోవచ్చిన చిక్కు' అంటున్నాడు

వారఫలం

13-3-1970 శుక్రవారం మొదలు 19-3-1970 గురువారం వరకు

మేషం: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కర్కాటకం: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో తిరిగి అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం: అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

కన్య: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

తుల: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— అధిక వ్యయం జరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తుల్ని కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు: ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వ్యాపారంలో నూతనావకాశాల్ని లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం ఆఖరులో నమ్మినవారివల్ల ఇబ్బందులకు గురికాగలరు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వృత్తిలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. పోటీవారితో మాట పట్టింపులు తగవు.


కుంభం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మీనం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

—మహేష్



మేఘమాల

పి. ఎస్. నారాయణ

జరిగిన కథ

త్యాగరాజుకు పాటలు రావు. వినడంలోనూ అంత ఆసక్తి లేదు. నారాయణ అతన్ని ఒక కచేరీకి తీసుకు వెళ్ళాడు. నారాయణ సంగీతాన్ని ఆస్వాదిస్తుంటే త్యాగరాజుకి విసుగ్గా వుంది. చలపతితో కలిసి బయటికి వెళ్ళిపోయాడు. రాణి సుందరమూర్తితో లేచి పోయిందని చలపతి చెప్పినప్పుడు త్యాగరాజు నిర్ఘాంతపోయాడు. అతను హైదరాబాదు వెళ్ళాడు. తనపై శకుంతలకున్న అభిప్రాయం తెలిసిపోయాక ఇకమీ ఆ యింట్లో వుండటం అతనికి మనస్కరించలేదు. ఉద్యోగాన్వేషణలో ప్రారిపీద వచ్చాడు. అతనికి రాజేశ్వరి కనిపించింది. ఇద్దరూ కలిసి అద్దెకి ఒకే యిల్లు తీసుకున్నారు. హాస్పిటల్‌లో వున్న స్నేహితుడి గురించే అతనికి ఎక్కువ ఆలోచన పట్టుకున్నది రోజూ హాస్పిటలుకు వెళ్ళి చూసి వస్తున్నాడు.

8

శకుంతల గడచిన సంఘటనలను పునరావృతం చేసుకుంటూ దీనంగా శూన్యంలోకి చూస్తోంది.

నర్సువచ్చి, 'ఒక్క నిముషం' ... అంటూనే శకుంతలను నోరు తెరవమని కాస్త మందు నోట్లో పోసి వెళ్ళిపోయింది.

అప్పటికి పన్నెండు పదకొండు గంటల పైన అరగంటయింది.

శకుంతలే అన్నది ! 'మరి మీ భోజనాలు ? ఎంతసేపు ఇలా నాతో మాట్లాడుతూ కూర్చుంటారు?' అని.

'నీకూ, అమ్మకూ భోజనం ?' రాజేశ్వరి అడిగింది.

శకుంతల ఒక్కక్షణం తటపటాయించి, 'రాణి పంపుతానన్నది!' అన్నది చిన్నగా.

త్యాగరాజు ఆ మాటలను విని విననట్లు ఊరుకున్నాడు.

లేచి నిలబడుతూ, 'ఇక నేం వెళతాం ...వీలుంటే సాయంత్రం నేను వస్తాను!' అన్నాడు.

శకుంతల 'సరే' నన్నట్లుగా తల ఊపింది.

'పరోక్షంగానూ !... మీ కిష్టంలేని పనిని మరొకటిగూడా చేశాను, నేను !' అన్నది శకుంతల తల ఎత్తి త్యాగరాజు కళ్ళల్లోకి చూస్తూ.

'ఏమిటది ?'

'జయరాంగారి దగ్గర ఉద్యోగంలో చేరాను !'

త్యాగరాజు బయటకు వచ్చేశాడు — ఆ విషయంమీద మాట్లాడటం ఇష్టంలేదన్నట్లుగా !

రాజేశ్వరి శకుంతలకు చెప్పేసి బయటకు వచ్చింది.

హైదరాబాదులో ఆ రోజు ఎండ విపరీతంగా మండిపోతోంది. పన్నెండు గంట లయిందేమో రోడ్డుమీద జనం పల్చగా వున్నారు.

ఇద్దరూ స్టేషన్ ముందుకు వచ్చారు. బయల్దేరేందుకు సిద్ధంగా వున్న ఎనిమిదో నంబరు బస్సులో ఎక్కి కూర్చున్నారు.

నాంపల్లి స్టేషన్ముందు దిగి రిక్షా కోసరం చూస్తుంటే స్వామి కనబడ్డాడు.

'మీ యింటినుండే వస్తున్నాను సార్ !'

'అయితే మళ్ళీ వెళ్దాం పద ... నీకు వేరే పనేం లేదుగదా ! ... రాజేశ్వరీ ! స్వామిగూడా వున్నాడుగదా, నడుద్దామా?' అన్నాడు.

'నడవటం ఎందుకు, సార్ !...మీరు ముందు రిక్షాలో వెళ్ళండి. నేను వెనకాల వస్తాను !'

'కాదులే, నడుద్దాం పద...ఎంతదూరముంటుంది ?'

తరువాత అరగంటకు వంటయింటిలో త్యాగరాజు, రాజేశ్వరి భోజనం చేస్తుండగా స్వామి హాల్లో గడప ఇవతలగా కూర్చున్నాడు.

'అది గాదోయ్ ! నీ కన్నెందుకు అలా అయింది ?' అడిగాడు త్యాగరాజు ఉత్సుకతతో.

స్వామి మాట్లాడలేదు.

'చెప్పవోయ్!'

'అదో కథసార్ !'

'ఏమిటది ?' త్యాగరాజులో ఆవిషయం తెలుసుకోవాలనే కోరిక మరింతగా బలపడింది.

'—ఇంత చిన్న వయస్సులోనే అలా అయిపోవాలా ?'

'చిన్నప్పటి నుండిగూడా నాకు చదువుకోవాలని వుండేది, సార్ !'

'మీ ఊళ్ళో బడిలేదా?'

'ఉండకేం వున్నది !'

'మరి !'

'నన్ను మా వాళ్ళు వెళ్ళనిచ్చే వాళ్ళుగాదు. !'

'ఎందుకని ?'

'మా నాన్న కూలీపని చేసేవాడు ... మా అమ్మ కూలిపని చేసేది !'

'ఇంకేం ?'

'—నేనూ చేస్తే ఇంకొంత డబ్బు వొస్తుందని వాళ్ళ ఆశ !'

'దేనికిట ?'

'ఆశ సార్ !' వెగటుగా అన్నాడు అవూటు.

త్యాగరాజు మాట్లాడలేదు.

'నేను ఇంట్లో చెప్పకుండా స్కూలుకి వెళుతుండే వాడిని...కూలికి తీసుకు వెళుతుంటే దారిలో దాటివచ్చి పారిపోతుండే వాడిని !' అన్నాడు నవ్వి స్వామి.

వింతగా చూడసాగాడు స్వామి ముఖంలోకి త్యాగరాజు.

'మా నాన్న నన్ను కొట్టేవాడు ... ఇనుపతీగెలు కాలేసి వాతలు పెట్టేవాడు... కూలి తీసుకురాకపోతే అన్నం పెట్టనివే వాడు !'

త్యాగరాజు బొమ్మే అయ్యాడు.

'—ఒకసారి మూడురోజులు అన్నం తినకుండా గడిపాను, సార్ !'

'నిజంగా ?' జాలిగాచూస్తూ అన్నాడు.

'—అప్పటికీ నా పట్టు విడవలేదు... నేను కూలికి వెళ్ళలేదు ... అందుకని వొనాడు...'

'ఒకనాడు—?' చేతిలోముద్ద నోట్లో పెట్టుకోబోతూ త్యాగరాజు అలాగే స్వామి ముఖంలోకి చూస్తూ ఆగిపోయాడు.

'ఏమైంది ?'

'...రాత్రి చాప క్రింద గొంగళి కప్పుకొని ముడుచుకు పడుకున్నాను ... ఇంకా సరిగ్గా నిద్రపట్టలేదు ... ఇంతలోనే ఎవరో నన్ను కదలకుండా, గట్టిగా పట్టుకున్నారు...నో కన్ను రెప్ప తెరిచి...' అతడు చెప్పలేక పోతున్నట్లుగా ఆగిపోయాడు.

అతడి కళ్ళు చెమ్మగిల్లినయి.

రెండుచేతులతో మొఖం కప్పుకున్నాడు.

'...కంట్లో జిల్లేడు పాలు పోశారు సార్!'

అతడు భోరున ఏడ్వసాగాడు.

'—రేపటినుండి పనికి వెళ్ళకపోతే రెండో కంట్లోగూడా పోస్తానని బెదిరించాడు, సార్!',

త్యాగరాజుకు అన్నం సయించలేదు... కంచంలోనే చేయి కడుక్కోసాగాడు.

రాజేశ్వరి చేయి పట్టుకు వారించబోయిందిగాని ఆగలేదు,



'[illegible]
పట్టుకొని పనిలోకి వెళ్ళాను ...తరువాత పని చేయలేక, బ్రతికుంటే ఎప్పుడైనా, ఎక్కడైనా చదువుకోవచ్చునే ఆశతో పారిపోయి ఇక్కడకు వచ్చాను!'

'స్వామీ!' వేదనాపూరిత కంఠంతో అన్నాడు త్యాగరాజు అతడికి ఎదురుగా నిలబడి!

* * *

మధ్యాహ్నం మూడుగంట లయింది.

చాపమీద త్యాగరాజు పడుకొని వున్నాడు.

రాజేశ్వరి కొద్దిదూరంలో మరో చాప మీద కూర్చొని వున్నది.

తలుపు దగ్గరిగా మూసివున్నది.

'నాకు భయంగా వున్నది!' అన్నది రాజేశ్వరి చాలా చిన్నగా— తలవంచుకొని, చేత్తో నేలమీద పిచ్చిగీతలు గీస్తూ.

'దేనికి?'

'—ఈ మనుష్యులను చూస్తుంటే!'

'ఏం చేస్తారు వాళ్ళు మనల్ని?'

'మానసికంగా మనని హత్య చేయవచ్చు!'

'ఎందుకు—దానివలన వాళ్ళు పొందే లాభం?'

'లాభమేవున్నది!—తీరు లోకం అది!'

'—నాకర్థం కావడం లేదు!'

రాజేశ్వరికి అంతకంటే ఏలాచెప్పాలో అర్థంకాలేదు.

'అసలు ఏం జరిగింది?' అన్నాడు త్యాగరాజు విచిత్రంగా రాజేశ్వరి మొఖంలోకి చూస్తూ, 'నీవు ఇలారా ... దగ్గరిగా కూర్చో!'

రాజేశ్వరి కదల్లేదు — కనీసం తల గూడా ఎత్తలేదు. ఏదో ఆలోచనల లోతులలో కూరుకుపోయి లేవలేక పోతున్నట్లుగా దిగులుగా కూర్చున్నది.

'వా గురించి మీరేమైనా ఆలోచించారా?'

'ఏమి ఆలోచించాలో చెప్పు!' అన్నాడు నవ్వి.

'నేను ఎన్నాళ్ళయింది ఇక్కడకు వచ్చి?'

'ఇంకా ఎన్నాళ్ళువుండాలి ఇక్కడ? — అక్కడ మా అమ్మ, చెల్లెలు ఎంతగా ఆదుర్దా పడుతున్నారో గదా?'

'ఆఁ... మర్చిపోయాను! నీవు ఇంకా ఇంటికి ఉత్తరం వ్రాయలేదా?' అడిగాడు ఆదుర్దాగా త్యాగరాజు.

నవ్వింది రాజేశ్వరి.

'మీరు అమాయకులా — లేక కావాలా...?'

అర్థోక్తిలో ఆగిపోయింది.

త్యాగరాజు కలవర పడ్డాడు.

'నీవంటున్న దేమిటి?' అన్నాడు లేచి కూర్చోబోతూ త్యాగరాజు.

'మీరు పడుకోండి—ఆవేశపడవద్దు!' అన్నది తాపీగా రాజేశ్వరి.

ఒక్క క్షణమాగి, 'డొంక తిరుగుడుగా వద్దు—సూటిగా చెప్పు రాజేశ్వరీ!' అన్నాడు.

'—ఇంటి యజమానురాలికి అనుమానంగా వున్నది!—మనమేదో లేచివచ్చిన బాపతులా వున్నామని!' ఫక్కున నవ్వింది — భారమైన వాతావరణంలో మంచుముక్కలు వెదజల్లుతున్నట్లుగా.

త్యాగరాజు మొఖం నల్లగా మాడిపోయింది.

తిరిగి అరగంటవరకూ అతడి నోటి వెంట మాట పెగల్లేదు.

మొఖం మాడ్చుకొని దుప్పటి కప్పుకొని—ఈ ప్రపంచాన్ని, దానిలోని వెలుగుని చూడలేక పోతున్నట్లుగా — పడుకున్నాడు.

రాజేశ్వరి పదినిముషాలు అలా చూస్తూ కూర్చొని, లేచి వెళ్ళి కాఫీ తయారు చేసింది.

గాజుగ్లాసులో పోసి తీసుకు వస్తూ, 'లేవండి ... కాఫీ త్రాగుదురు గాని!' అన్నది గ్లాసును అతడికి దగ్గరగా క్రింద పెడుతూ.

అతడు ఆమెమాటలు వింటూనే కప్పుకున్న దుప్పటిని తొలగిస్తూ, 'దీనికి నేనొకటి ఆలోచించాను, రాజేశ్వరీ!' అన్నాడు ఆవేశంగా.

'ముందు కాఫీ త్రాగండి! దాన్ని గురించి తరువాత ఆలోచిద్దాం!' అన్నది తాపీగా.


'కాదు! ఆ సంగతే ముందు తేలాలి— రేపే నిన్ను వివాహం చేసుకుంటాను!'

ఆమె ఉద్వేగాన్ని మనస్సులోనే అణుచుకుంటూ, 'దానివలన పడిన అపవాదు తొలగిపోతుందా?' అన్నది— అతడి మొఖంలోకి కన్నార్పకుండా చూస్తూ.

'అసలెవరన్నారా మాట?'

'ఇంటి యజమానురాలని చెప్పాను గదా?'

'ఆవిడ మాటలా నీవు చెప్పేది!— భర్తకు నలభై అయిదు సంవత్సరాలు దాటినయి—సన్నగా, పుల్లలా, నడుం వంగి, జుట్టునెరసి—రోడ్డు మీద పోతూ తలగూడా ఎత్తని ఆ అమాయకుణ్ణి పట్టుకొనే అభాండాలు వేస్తుంది— అలాంటిదానికి మనని అనటం ఒక లెక్కా?' అన్నాడు తెలిగ్గా ఊపిరి పీల్చుకుంటూ.





విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయచ్చు. ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:



బయట-చర్మం మీద



లోపల-ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది. హాయినిస్తుంది.

2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతునొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం

'అయినా ఒకళ్ళున్నారని ఎందుకు?— మీరే ఆలోచించండి!'

'నాకు అంతగా తప్పేమీ కనబడటం లేదు రాజేశ్వరీ!'

'గురువింద గింజ సామెతలా వున్నది!' అని నవ్వింది.

త్యాగరాజు కందగడ్డలా చేసుకున్నాడు మొఖాన్ని.

'పోనీయ్, మావాళ్ళను గురించైనా ఆలోచించారా? —పెళ్ళికానిదాన్ని ఇలా వచ్చేసి పరాయివాడిదగ్గిర వుండటం వాళ్ళుమాత్రం హర్షించగలరా?' అన్నది సిగ్గు పడుతున్నట్లుగా తలవంచుకొని.

త్యాగరాజు తేరుకొని పెద్దగా నవ్వుతూ, 'రాజా! అర్థమయింది!... వివాహానికి అంత తొందరెందుకు!' అన్నాడు చాలా చనువుగా, ప్రేమగా.

జీవితంలో మొట్టమొదటిసారిగా 'రాజా' అని అమృతంలా పిలవగా ఆమె మనస్సు ఎంతగానో ప్రఫుల్లమయింది. సంతోషతరంగాలు ఉవ్వెత్తున లేచి సందేహాలు ఎగిరెగిరి పడిపోయినాయి. ఆమె క్షణంలో ప్రపంచంలోని ప్రతివ్యక్తి ఆనందంతో నృత్యం చేస్తున్నట్లు అని పించింది.

—ఆమె చటుక్కున దగ్గిరిగా వచ్చి త్యాగరాజు పక్కగా చాపమీద కూర్చున్నది.

'నేను స్త్రీని!—నా చర్మం మీ పురుషుల చర్మంకంటే చాలా పలచన— నేను అనుమానాల్ని, అవమానాల్ని భరించ లేను!' అన్నది కలల్లో కరిగిపోతూ, ఆనంద పారవశ్యంలో తేలిపోతూ.

'ఇంకెందుకా దిగులు?— రేపుదయమే మన వివాహం!'

'క్షణం అతడి కళ్ళల్లోకి కలవర పాటుతో చూచి, 'అదేమిటి — మంచి రోజు అక్కరలేదా??' అన్నది.

'దేవాలయంలో వివాహానికి మంచిరోజు దేనికి? ఆ పవిత్రస్థలంలో మంచీ చెడూ లేదు రాజేశ్వరీ!' అన్నాడు. తృప్తిగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ, 'సత్యవతిని ఆసుపత్రికి పంపి—మనం చిక్కడపల్లి వెంకటేశ్వరస్వామి గుడికి వెళదాం!' అన్నాడు. ఆమె వెన్నుమీద చేయివేసి ఆమె ఉద్రేకాన్ని అణుస్తున్నట్లుగా. ఆమనయంగా [illegible]

మేఘమాల

'అంతదూరంనుండి మావాళ్ళెవ్వరూ రాలేరు—దగ్గరున్న మీ చెల్లెళ్ళని మీరు రానీయరు—మనతో వున్న సత్యవతినైనా తీసుకు వెళ్ళకపోతే ఎలా?'

'వద్దు రాజా!—ఆమె చాలా దుఃఖంలో వున్నది—ఆమెను వదిలివేయ్!'

రాజేశ్వరి మాట్లాడలేదు.

'మీ వాళ్ళను పిలిపించాలని కోరు కుంటున్నావా?'

'అంత అవసరమేమీ అనిపించటం లేదు?'

'—శకుంతల కులాసాగా వున్న ట్లయితే ఆమెను తప్పక నా వివాహానికి ఆహ్వానించి వుండేవాడిని!' అన్నాడు చిన్నగా ఓ నిముషం మౌనం తరువాత.

'అలా ఆమెమీద కసి మళ్ళాసారి తీర్చు కోవాలనుకుంటున్నారా?' అప్రయత్నంగా అడిగింది.

అతడు వ్యంగ్యంగా, 'నీవూ నన్ను అలాగే ఊహించుకుంటున్నావా?' అన్నాడు వెలవరపాటు చూపులతో ఆమె మొఖంలోకి చూస్తూ. 'నాకు ఆమె అంటే ఎన్నడూ కోపం లేదు...ద్వేషం లేదు!—ఆమె ఏమీ తెలియని అమాయకురాలు—ఆమెలో వేడి పాలు కొద్దిగా ఎక్కువగా వున్నది— అంతేగాదు, ఈనాడు ఆమెలో ఆ వేడి చల్లారిపోయింది—ఆమెను ఆమె తెలుసు కున్నది గూడా—ఇంకెందుకు ఆమెమీద నాకు కోపం? కసి?'

రాజేశ్వరి మాట్లాడలేదు.

'వివాహమయ్యేటంతవరకూ...సత్యవతికీ చెప్పబోకు—రేపు సాయంత్రం చెబుదాం!'

'నేను సర్వం మీకు అర్పితమయ్యాను— మీ మాటలే నాకు వేదం!' అన్నట్లుగా వెలుగుతున్న కళ్ళనూ, తలనూ అటూ యిటూ ఊపింది.

'సరే!'

* * *

సాయంత్రం అయిదుగంటలప్పుడు త్యాగరాజు హాస్పిటల్‌కు వచ్చాడు.

సత్యవతి ఇంటికి ఆరోజు పెందరాళే వస్తూ, 'మిమ్మల్ని వారు ఆసుపత్రికి రమ్మన్నారు!' అన్నది త్యాగరాజుతో.

'దేనికి?'

'ఊరికినే అనుకుంటాను!'

నాలుగుగంటలు దాటుతుండగానే చంద్రం, 'సత్యా! కాస్సేపు త్యాగరాజును పంపరాదుటే నీవు వెళ్ళి!' అన్నాడు.

సత్యవతి త్యాగరాజు వేసిన ప్రశ్ననే వేసింది.

'దేనికి?'

'ఏంవున్నది — కాస్సేపు చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తాం... మనస్సు మా వూరిమటూ, మా వూరిపక్కగా పోయే కృష్ణానది మటూ పరుగెడుతోంది!' అన్నాడు చిన్నగా నవ్వి.

'వాడు చిన్నప్పుడు మా వూరిబయట మర్రిచెట్టు క్రింద గోలీలు ఎంత అద్భుతంగా ఆడేవాడని!'

'అహా!...'

'ఆఁ... అంతేగాదు... నీకు దయ్యా లంటే భయమా?'

'మీకు లేదా?'

'నాకా?... అమ్మబాబోయ్!... కాని, వాడికి పిసమెత్తు గూడా భయం లేదు... గోలీలాడే మర్రిచెట్టంటేనే — దానిమీద దయ్యాలున్నయ్యని ప్రతీతి... ఎవ్వళ్ళూ, పొద్దుగూకితే, ఆ ఛాయలకే వెళ్ళేవారు గదు! — అటువంటిది, ఒకరోజున ఏం జరిగిందనుకున్నావ్— ఇంట్లో వెధవపని చేశాడు వాడు —వాళ్ళనాన్న తన్ని వాకిట్లోకి నెట్టి తలుపులేశాడు!'

సత్యవతి ఆసక్తితో వింటుంది.

'అర్ధరాత్రప్పుడు ఎందుకో వాళ్ళ నాన్నకు గుర్తుకు వచ్చి 'వెధవ ఏం చేస్తున్నాడో చలిలో' అని తలుపుతీసి చూస్తే ఏంవున్నది? — వాడక్కడ వుంటేనా— ముందు వాళ్ళు కలవరపడ్డారు —ఆ తరువాత అలవాటుగా నా దగ్గరికివచ్చి పడుకున్నాడేమోలే అని సర్ది చెప్పుకున్నారు!'

'అయితే ఇంతకీ మీ దగ్గరకు రానే లేదా?' అడిగింది కళ్ళు పెద్దవి చేసుకు చూస్తూ.

'లేదు! — ఆ తరువాత తెలిసింది— తెల్లవారూ ఆ దయ్యాల మర్రిక్రింద కోపంతో ముడుచుకు పడుకున్నాడని!'

సత్యవతి గుండె భయంతో కొట్టుకున్నది.

'నిజం!'

'అవును — నిజంగా! ఆమె చేయి పట్టుకు నొక్కుతూ అన్నాడు. 'అంతే గాదు, వాడి ఆ ధైర్యమే— నా జీవితాన్ని ఒకసారి కాపాడింది గూడా!'

'ఎప్పుడు?'

'నేనిలా బ్రతికి బట్టకట్ట గలిగానంటే—వాడి ప్రాణదానమే కారణం!'

'ఏం జరిగింది?'

'—నాకు ఈత నేర్చుకోవాలని సరదా!...చిన్నప్పుడు నేను చాలా లావుగా బరువుగా వుండేవాడినిలే! ... 'అరేయ్ చంద్రా! నీవు అసలే ఓ చిన్న గున్న ఏనుగువి...నీళ్ళల్లోకి దిగబోకు...తరువాత ఏమైనా అయితే నిన్ను బయటకు లాక్కు రావటం చాలా కష్టం!' అని అన్నాడు... అంతేగాదు కొన్నాళ్ళుపోతే నేనే తిన్నగా నేర్పుతాలే — ముందు కృష్ణలో నీళ్ళు తగ్గనీయ్!' అన్నాడు!'

'వాడికి వచ్చా ఈత?'

'వచ్చా ఏమిటి?— గజ ఈతగాడయితే వాడు! — అబ్బే ... నేను వాడిమాట వింటేనా...అప్పుడు నాకు మరో మిత్రుడు గూడా వుండేవాడు — 'రాము' అని— వాడిని తీసుకొని దొంగచాటుగా కృష్ణకెళ్ళాను...అప్పుడు కృష్ణానది పురవళ్ళ పరవళ్ళతో పారుతోందలే!...నాకూ మనస్సులో భయం పీకుతూనే వున్నది—కానీ, అదో సరదా, కోరిక—దానికి తోడు రాముగాడి ధైర్యవచనాలు, ప్రోద్బలం — ఇంకేం బ్రిడ్జి ఎక్కాం — వాడు 'అరేయ్ చంద్రం! బ్రిడ్జిమీద నుండి నీళ్ళల్లోకి దూకేయ్— నీళ్ళల్లో పడటం ఆలస్యం, కాళ్ళూ చేతులూ కొట్టుకుంటయి వాటంతటవే — అదే ఈత!' అని అన్నాడు-'నాకు భయంరా' అన్నాను—'ఛా, వెధవా' అంటూ ఒక్క తోపు తోశాడు—అంతే నీళ్ళల్లో పడ్డాను — ఆ క్షణంలోనే భయంగూడా గుండెల్లోకి దూకింది — నీళ్ళల్లో బుడుంగు మన్నాను... ఊపిరాడదే ... కొట్టుకుందామన్నా కాళ్ళూ చేతులూ కదలవాయె ... కళ్ళు గిర్రున తిరిగినయ్ ... ముక్కుల్లోనూ, నోట్లోనూ నీళ్ళు...భయంతో 'బాబోయ్' అని పెద్దగా అరిచాను... అంతా ఒక్కక్షణం ... ఇంతలోనే ఎక్కణ్ణుంచి వచ్చాడో దేవుడిలా వచ్చాడు ... నీళ్ళల్లోకి ఒక్కదూకు దూకి నా జుట్టు పట్టుకు బయటకు లాక్కొచ్చాడు—తరువాత నాకు తెలిసింది అప్పటికి నేను రెండు మునకలుగూడా వేశానని — ఇంకొకటి గూడా వేసివుంటే ... ' చంద్రం నవ్వాడు.

గుండె బిగపట్టుకున్నదల్లా తేలిగ్గా శ్వాస వదిలింది సత్యవతి.

'మరి రాము ఏమయ్యాడు?'

'ఇంకేమవుతాడు—భయంపుట్టి పారిపోయాడు!'

— త్యాగరాజు హాస్పిటల్‌లో కాలు పెట్టేటప్పటికి ఆ ప్రదేశమంతా ఎంతో నిశ్శబ్దంగానూ, గంభీరంగానూ వున్నట్లనిపించింది.

చంద్రం త్యాగరాజును చూస్తూనే 'కూర్చో!' అన్నాడు.

త్యాగరాజు స్టూలును మంచం దగ్గరకు లాక్కొని కూర్చున్నాడు.

'చెప్పు!'

'ఏమున్నది చెప్పేటందుకు— ఎందుకో నీ చిన్ననాటి చిలిపిపనులు గుర్తుకు వచ్చినయి—'ఖబుర్లు చెప్పుకుందాం... త్యాగరాజును పంపవే, సత్యా!'—అన్నాను!' నవ్వాడు.

'చిన్ననాటి ఖబుర్లు అంత చెప్పుకోదగ్గవేమున్నయి!'

'పోనీయ్, ఈనాటి ఖబుర్లేనైనా చెప్పుకుందామా?' అన్నాడు రోతుకు పోయిన కళ్ళతో త్యాగరాజు గుండెలలోతులు చూస్తూ.

'మంచిది! కానీయ్ ... ఏమైతేనేం పొద్దుపోవటానికి!'

ఒక సిస్టర్ హడావుడిగా పరుగెడుతున్నట్లుగా నడుస్తోంది — వాష్ బేసిన్ చేతిలో పట్టుకొని.

చంద్రం ఒక్క క్షణమాగి, 'జరిగిన యిరవైనాలుగు గంటలలో ఈ హాస్పిటల్ నుండి ముగ్గుర్ని డిశ్చార్జి చేశారు!' చాలా చిన్నగా గంభీరంగా అన్నాడు.

'నిజం!' ఉత్సాహాన్ని ప్రకటించాడు త్యాగరాజు.

'ఎలా అని అడగవేం!'

'ఎలా?' ఎడంకన్ను టకటకా కొట్టుకుంటుండగా అడిగాడు.

చంద్రం నవ్వాడు.

చాలా పేలవంగా నవ్వాడు.

'యిద్దరిని శవాకారంలో — ఒకరిని మీకిదిగాదు...మరేదో అని పేరుపెట్టి!' అంటూనే మళ్ళీ నవ్వాడు.

'చంద్రం!'

చంద్రం నవ్వు ఆక్షణంలో ఏదో భూతపునవ్వులా అనిపించింది.


త్యాగరాజు గుండెలు ఆక్రోశిస్తున్నాయి. ఉద్వేగంతో ముందుకు వంగాడు.

'చంద్రా! ఏం మాటలురా అవి!' అన్నాడు విసుగ్గా నుదురు చిట్లించి.

'నిజమే చెబుతున్నానురా, త్యాగీ!'

'సత్యవతి ముందు గూడా ఇలాగే మాట్లాడుతుంటావా?'

కాలుకి కట్టు కట్టేశాంగా - ఇహ మీరెళ్లొచ్చు - తర్వాత ఓ వారం రోజులాగి రండి!



మేఘమాల

'ఉహూ...' తల అడ్డంగా తిప్పాడు. 'ఇప్పుడు హింసిస్తున్నది చాలక—ఇంకా దానిని ఏడిపిస్తాననే అనుకుంటున్నావా?' జాలిగా చూస్తూ అన్నాడు.

'నీవు ఇంత మరీ నిరాశావాదివవుతావని నేను ఎన్నడూ అనుకోలేదురా!' అన్నాడు గుండె నిబ్బరించుకుంటూ.

'పరిస్థితులను చూస్తూ గూడా ఎక్కడినుండి తెచ్చుకోమంటావ్, ఆశలను!'

'ఎవరి జీవితం వారిది ... ఎవరి అదృష్టం వారిది... మరొకరితో నిన్నెందుకు పోల్చుకుంటావ్?'

చంద్రం ఒక్కక్షణం కళ్ళుమూసుకు పడుకున్నాడు.

తరువాత కొద్ది క్షణాలకు, కళ్ళు తెరవకుండానే, 'ఈ మాటలన్నీ ఎందుకు—నీతో కొన్ని ముఖ్యవిషయాలు మాట్లాడాలి ... అందుకే పిలిపించాను గూడా!' అన్నాడు.

'అలాగే అనుకున్నాను...చెప్పు!'

చంద్రం ఏదో చెప్పేందుకన్నట్లుగా నోరు తెరవబోయాడు.

ఇంతలోనే అతడిని అడ్డగిస్తున్నట్లుగా— 'నన్ను ఏడిపించవుగదా?' అడిగాడు ముడతలుపడ్డ అతడి మొఖంలోకి విచలితుడయి చూస్తూ.

'అది నీ గుండె గట్టితనంమీద ఆధారపడి వుంటుందిరా, త్యాగీ!!' నవ్వాడు చంద్రం, కళ్ళు తెరిచి ప్రేమగా స్నేహితుడి కళ్ళల్లోకి చూస్తూ.

త్యాగరాజు మాట్లాడలేదు.

ఎందుకైనా సిద్ధపడేందుకు అన్నట్లుగా గుండె బిగపట్టుకు కూర్చున్నాడు.

'సత్యవతిముందుజీవితం గురించే నేను మాట్లాడబోయేది!'

'చంద్రా—' పెద్దగా అరుస్తున్నట్లుగా అన్నాడు త్యాగరాజు.

'ఆవేశపడబోకురా, త్యాగీ! ... ఇప్పుడు ఇప్పుడు ఆవేశపడ్డావో... తరువాత నిప్పుమీద నీళ్ళు చల్లినట్లుగా చప్పబడిపోవాల్సివుంటుంది...ఎంతో బాధపడతావు గూడా!' నవ్వాడు.

'నేను వినను రా...విను...నీవు వేయి చెప్పు...లక్ష చెప్పు...నేను నీకు హామీ యిస్తున్నానురా...నీవు లక్షణంగా సంపూర్ణ ఆరోగ్యంతో బయటకు వస్తావ్!' విసురుగాను, దృఢంగానూ అన్నాడు.

'ఒక్కటిమాత్రం గుర్తుంచుకో—నీవు భగవంతుడివి గాదురా, త్యాగీ!' అన్నాడు తృప్తిగా మిత్రుడి మొఖంలోకి చూస్తూ—అతడి చేతిమీద నిమరసాగాడు.

త్యాగరాజుకు అతడికి ఎలా సర్ది చెప్పాలో అర్థం కాలేదు.

'నిజాన్ని భగవంతుడే చెప్పనక్కర లేదు!' అన్నాడు గొంతు తగ్గించి—మొఖాన గంటుపెట్టుకుని!

'కాని మానవులు చెప్పే మాటలమీద నాకు అంత నమ్మకం లేదురా!' తిరిగి నిర్లిప్తంగా అన్నాడు చంద్రం.

'—అయితే నీ మాటలు _ మానవంటావ్!'

'ఎలా మానమంటావ్?'

'నా మాటలు విననప్పుడు నేను దేనికి ఇక్కడ?' చర్రున లేస్తూ అన్నాడు. 'అంతేకాదు, ఇలాంటిమాటలు చెప్పటానికే అయితే ఇంకెప్పుడూ నన్ను పిలువబోకు!' అన్నాడు చాలా కష్టంగా.

నిలబడ్డ త్యాగరాజును చూస్తూ చంద్రం చిన్నగా నవ్వి కళ్ళు టపటప లాడించాడు.

'సత్యవతి చాలా చిన్నపిల్ల, అమాయకురాలు గూడా ... దానిముందు జీవితమంతా నీమీదే ఆధారపడి వుంటుందిరా, త్యాగీ!... సాగర్‌లో మా యింట్లో నా పెట్టెలో ఇరవైవేలు విలువ చేసే ఇన్సూరెన్స్ పాలసీలు వున్నాయి...'

—విసురుగా, దుమారంలాగా బయటకు వచ్చేశాడు త్యాగరాజు.

'చంద్రానికి ఎంతచెప్పినా బుద్ధి లేదు—వట్టి వెధవ!'

(ఇంకా వుంది)



ప్రపంచంలో ఎన్నో మతాలున్నాయి

మత ప్రాధాన్యం గల భారతదేశంలోనే చాలా మతాలు కానవస్తున్నాయి. వేదప్రామాణ్యం గల వైదిక మతాలు కొన్ని — అలా లేని అవైదిక మతాలు కొన్నిని. కొన్ని దేవుడు ఉన్నాడని చెప్తూ వున్నవి. కొన్ని భగవంతు డున్నాడని సమ్మతించవు. ఇలా ఉన్నప్పటికీ, చాలా మతాలు మానవుడిలో సరియైన మానవత్వాన్ని నిలిపి, అతడు ఎలా ప్రవర్తించ వలసినదీ ప్రబోధిస్తూ ఉంటాయి. పరోపకారం చెయ్యాలనీ, జీవహింస చెయ్యకూడదనీ, ఇతరులు తన్ను బాధించినా సహించి వుండాలిగాని, ప్రత్యపకారం చెయ్యకూడదనీ చాలా మతాలు సమ్మతిస్తాయి. సమ్మతించడమే కాదు; ఆ ఆశయాలను ప్రచారం చెయ్యడానికి పూనుకుంటాయి. 'ఋణంకృత్వా ఘృతం పిబేత్' అని. పాప పుణ్యాల విచక్షణలేకుండా స్వార్థాన్నే ప్రోత్సహించే చార్వాక మతం వంటివి తప్ప తక్కినవి జనులను సన్మార్గంలో ప్రవర్తింప జెయ్యడానికే పూనుకుంటాయి.

మతాలు వేర్వేరుగా వున్నప్పటికీ. వాటి లక్ష్యంలో మాత్రం అంతగా భేదం కానరాదు.

మతాలు నిర్ణయించే వాటిలో మానవుడు ఎలా నడుచుకోవాలనేది ఒకటి. అది కేవలం ఒకటి కాదు. చాలా ముఖ్యమైనది కూడాను.

క్రైస్తవమతస్థుల చర్చిలను గమనిస్తే—కొన్నిచోట్ల శిలాఫలకం మీద కొన్ని వాక్యాలు చెక్కివుండడం గమనించవచ్చును. ఏవంటే—

"Do all the good you can
By all the means you can
In all the places you can
At all the times you can
To all the people you can
As long as ever you can."


మానవులు ఎలా నడుచుకోవాలో తెలియజెప్పే సూక్ష్మసూత్రాలవి.

వీటి అభిప్రాయం ఏమిటంటే—

'నీవు చేసేదంతా మేలయినదిగా వుండేటట్లే చెయ్యాలి. ఎన్నివిధాల దాన్ని చెయ్యడానికి సాధ్యమవుతుందో అన్ని విధాలుగానూ చెయ్యాలి. అలా మేలుచెయ్యడానికి, ఇక్కడా, అక్కడా అనే విచక్షణ లేదు. అన్నిచోట్లా చెయ్యవలసిందే! మేలు చెయ్యడానికి ఇప్పుడూ, అప్పుడూ అనే కాలనియమమూ లేదు. అహర్నిశ లనకుండా ఎప్పుడూ చెయ్యవలసిందే! ఎవరికి చెయ్యడమూ? అనే ప్రశ్న కూడాలేదు. ఎంతమందికి మేలుచెయ్యడం సాధ్యమవుతుందో, అంతమందికీ చెయ్యవలసినదే! ఎంతకాలం ఈ విధంగా ఇతరులకు ఉపకరించడమంటారా? ఎంతకాలం ఆచరణకు సాధ్యమవుతుందో అంతకాలమూ చెయ్యాలి.

ఈ సూక్తులు అమృత సూక్తులే.

అయితే ఇవి మంచివని గ్రహిస్తే చాలదు. అవి చెప్పిన ప్రకారం నడుచుకోవడమే మానవధర్మం. ●





ఉవ్వెత్తుగా పైకి లేచిన సముద్ర కెరటాలు విరిగిన అలలను తనలో కలుపుకుంటూ, పాలనురుగులను చిమ్ముతూ, చల్లగా మెత్తగా ఇసుకను దాటుకుంటూ ముందుకు పరుగులు తీస్తున్నాయి.

చిరుచీకటి పడబోతున్నా పౌర్ణమి వెన్నెలతో, ఆ వాతావరణం ఎంతో అందంగా ప్రశాంతంగా వుంది. ఉవ్వెత్తుగా విరిగి పడుతున్న అలలు, ప్రేమికుల హృదయాలలో పొంగిపొరలే అనురాగ తరంగాలలా తియ్యగా మెత్తగా వున్నాయి. ఆ హోరు ఎందరో ప్రేమికుల తియ్యని రహస్యాలను, హృదయం నిండుగా దాచుకుని మధురంగా రొద పెడుతున్నట్లుగా వుంది.

బయట ప్రపంచంతో సంబంధం లేనట్లుగా పదాలు పాడుతూ ఉంగరెగుర వేస్తున్న జెస్తున్నాళ్లను, ఎన్నో అను భూతులను గుండెలో దాచుకుని, మరింత నిండుగా ప్రవహిస్తున్న సముద్రాన్ని, నిశ్శబ్దంగా, యోగినిలా, మోకాళ్ల మధ్య తల ఆన్చి చూస్తున్న శ్యామలను, ఏదో కంగా చూస్తున్న శంకర్ కళ్లు చెమర్చాయి?

పూవు పుట్టటం పరిమళంతో విరబూయటం, భ్రమరాన్ని ఆకర్షించి, తియ్యని మకరందంతో విందులు చేయటం ప్రకృతి సహజం. తియ్యతియ్యని తేనె నందించిన ఆ కుసుమం జీవితం ధన్యమైనట్టు దివ్యానుభూతిని చెందుతుంది. చరితార్థతను సాధించు కుంటుంది.

—కాని—

హృదయమంతా మకరందాన్ని నింపుకుని, ప్రకృతి సహజంగా విరబూసిన అందమైన కుసుమం—తన వెలుపు ఎడారి అన్న సత్యాన్ని తెలుసుకుని ఏకాకిగా రాలిపోయే దురదృష్టక్షణాన్ని తలచుకుంటూ, భయంకరమైన ఒంటరితనంతో వాడి రాలిపోవచ్చు—

—లేదా పగబట్టిన విధిని దూషించే శక్తికూడా లేని —అశక్తతతో — తీవ్రమైన ఇసుక తుఫానుకు బలియై— సమసిపోనూ వచ్చు.

'శ్యామా...!' ఆప్యాయంతో పిలిచిన ఆ కంఠం జీరపోయి అపశృతులు పల్కింది.

'ఊఁ...!' పరధ్యానంగా ఏటో చూస్తున్న శ్యామల మెల్లగా తల తిప్పి శంకర్‌ని చూసి తలవాల్చింది. బరువుగా జారిన కన్నీరు బుగ్గలమీద ముత్యాల్లా మెరిశాయి.

'నన్ను క్షమించగలవా శ్యామా!' మరింత గద్గదంగా వినిపించింది శంకర్ గొంతు.

'ఎందుకు? మీరేం చేశారని...?' దుఃఖం ముంచుకొస్తున్నా దాగని ఆవేదన కంఠంతో

ప్రతిఫలించిందేకి

'ఇంతకన్నా ఇంకేం చెయ్యాలి? నువ్వు కోరుకున్న స్వర్గాన్ని నీనుంచి దూరం చేసి, నిన్ను శాశ్వతంగా ఏకాకిని చేసి, నా దారి నేను చూసుకున్నాను. సుఖ పడ్డాను సుఖపడుతున్నాను...'

'అప్పటి మీ పరిస్థితులు...!' చిన్నగా అనబోతూ శంకర్ ఆవేశాన్ని చూసి ఆగి పోయింది...

'పరిస్థితు లెటువంటివైనా—నువ్విలా అయిపోతావని ఆనాడే తెల్సుంటే—'

'తెల్సుంటే...' శ్యామల కళ్లలో నిండిన నీరు శంకర్ కళ్లను అశ్రువులతో నింపాయి.

'నిన్ను దూరం చేసుకునేవాడ్ని కాదు శ్యామా...!' అరచేతిలో నుదురు పట్టుకుని శోకమూర్తిలా కూర్చున్న శంకర్‌ని తమాషాగా చూసింది శ్యామల. ఎవరూ అర్థంచేసుకోలేని భావాలాక్షణం శ్యామల కళ్లలో మెరుపులా మెరిశాయి.

'నన్ను దూరం చేసుకునేవారు కాదా! ఇంకా నన్నెందుకు మభ్యపెడతారు? కనీసం నేనిలాగైనా బ్రతికి వుండగలననే అనుకున్నారా మీరప్పుడు. నా సర్వస్వంగా ప్రేమించిన మీరు, కొన్ని పరిస్థితుల వల్ల మరొకరిని వివాహం చేసుకోబోతున్నానని, వ్యవధిలేదని, ఇప్పుడేమీ చేయలేని పరిస్థితులని, ... నా ఎదురుగా చెప్పగలిగినప్పుడే మీకు తెలియదా నా గుండె ఎంతగా వ్రక్కలై వుంటుందో. మీ శుభలేఖ, స్వయంగా నాచేతి కందిస్తున్నప్పుడేమీ కన్పించలేదా, మిమ్మల్ని నమ్ముకున్న ఒక అమాయకురాలి జీవితం ఆ క్షణంలోనే సమూలంగ నాశనమై పోయిందని. ఆత్మసాక్షిగా నాతో అనుబంధాలను పెంచుకున్న మీరు, అగ్నిసాక్షిగా మరొకరి మెడలో మంగళ సూత్రం కట్టబోతున్నప్పుడు కూడ తెలియలేదా మీ శ్యామ జీవితం అంధకారంలో మునిగిపోయిందని—

క్రొత్త పెళ్లికొడుకై, తీయని తలపులలో తేలిపోతూ వచ్చారు మీరలా, యోగిలా, మౌనంగా మిగిలిపోయిన నా మనోవేదన, గ్రహించే అవసరం, గ్రహించగల అవకాశం, మీకు లేకపోయిందని, క్షణకాలపు మీ లోకం వేరని, మీ తలంపులు, మీ ఆలోచనలు, నన్ను వీడిన మరొకరి అదృష్టవంతురాలిచుట్టూ తిరుగుతూ వుంటాయని గ్రహించటానికి ఎంతోసేపు పట్టని నా హృదయం ఎంతగా క్షోభించి పోయిందో ... ఎంతగా కుమిలిపోయిందో... కనీసం ఆనాడైనా మీరు గుర్తించి వుంటే...'

ఆవేశం, ఆవేదన ఆపుకోలేని శ్యామల హృదయం కరిగి కన్నీరై గతంలోకి పరుగులు తీస్తోంది.

ఎటువంటి పరిణామానికైనా, తట్టుకోగల నిశ్చలతతో, ఎవరూ అర్థం చేసుకోలేని మనో భావాలతో శిలలా, శ్రోతలా మిగిలిపోయాడు శంకర్.

ఆ క్షణంలో అతని హృదయం అనుభవించే రంపపుకోత ఎవరికి అర్థం కాదు, ఒక్క శ్యామలకు తప్ప. కానీ, ఇప్పుడామె అతని మనో భావాలను అర్థం చేసుకునే స్థితిలో లేదు —

ఎన్నో ఏళ్ళుగా గూడు కట్టుకున్న హృదయవేదన, నా అంటూ చెప్పుకునే వారెవరూ లేని, భయంకర ఏకాంతంలో, మరింతగా పెరిగి, హృదయాన్ని అల్లకల్లోలం చేస్తున్నా, అజ్ఞాతంగానే దాగున్న మానసికవ్యథ ఈ నాడు, శంకర్ సమక్షంలో, అడ్డూ అపూ లేకుండా కట్టలు త్రెంచుకుని ప్రవహిస్తోంది...

'శంకర్ అప్పటి నా పరిస్థితి ఎంత దుర్భరంగా వుండేదో, మీకు తెలియదు. చదువు సగంలో వుంది, జీవితం మీదే ఎటువంటి ఆశలూ లేని నేను చదువుమీద దృష్టి నిలపలేక పోయేదాన్ని. నా భవిష్యత్ అంధకారంగా, నన్ను పరిహసిస్తూ నాముందు నిలిచింది. అతి ప్రయాసమీద కలల్లోనే నేను కట్టుకున్న ప్రణయ సౌధానికి మరొకామె రాణి అయింది. నేను గుడి కట్టుకున్న మీ గుండెలో, నేను ప్రతిష్ఠించుకున్న ఆ దేవాలయంలో మీ అర్థాంగిగా మరొకామె అడుగు పెట్టబోతోంది—

ఇంత చిన్న వయసులోనే నా జీవితం విషాదాంతం కాబోతోందన్న సత్యం నన్ను కలచివేసింది. పిచ్చిదాన్ని చేసింది.

మీకు దగ్గరకాలేక — దూరం మీ లేకా, నేను పడ్డ నరకయాతన మీకెలా అర్థమౌతుంది శంకర్.

ఏ ముచ్చటా తీరకముందే ఏ సుఖశాంతి అనుభూతినీ అందుకోకముందే నా జీవితం తెల్లవారి పోయింది—

అందమైన జంట ముచ్చటగా నడిచి వెడుతుంటే మనసు కలుక్కుమనేది. ఎక్కడో మ్రోగుతున్న మంగళ వాద్యాలు కూడ నా హృదయంలో తీవ్రమైన అశాంతిని రేపేవి—

భయంకరమైన ఏకాంతం నన్ను పిచ్చిదానిని చేసేది. ఎన్నో వెన్నెల రాత్రులను కళ తప్పిన నా కనులు నిర్లిప్తంగా చూస్తూ గడిపేశాయి—

శంకర్! నేను తపయిత్రిని కాకుంటే, భరింపరాని ఆ బాధను కాగితాలమీద పెట్టే శక్తి నాకు లేకుంటే, నేను నిజంగా, అప్పుడే...అప్పుడే...పిచ్చిదాన్నయి పోయేదాన్ని...'

'వద్దు ... వద్దు శ్యామా. అంతటి హాలాహలాన్ని, నువ్వు కనుక భరించావు. కనీసం...వాటిని విని భరించగలిగే శక్తి కూడ నాకు లేదు ప్లీజ్ ... చెప్పొద్దు శ్యామా...!' కోటి బాధాసూచికలు ఒక్కుమ్మడిగా శంకర్ హృదయాన్ని కలచి వేశాయి.— జాలిగా అతనికళ్ళు అర్థిస్తుంటే—

—పేలవంగా నవ్వింది శ్యామల—

" కనీసం ఈ అదృష్టమైనా నాకు దక్కనియ్యండి శంకర్. ఇన్ని సంవత్సరాలుగా నాలో పేరుకున్న ఈ అశాంతిని, ఈ హాలాహలాన్ని...నేను భరించలేక పోతున్నాను. దయచేసి మీ ముందుంచనియ్యండి. నా హృదయభారాన్ని ఈ విధంగానైనా కొంత తగ్గించి పుణ్యం కట్టుకోండి... కనీసం ఈ సహాయాన్నయినా నాకు చెయ్యండి శంకర్!' మూర్తీభవించిన శోకమూర్తిలాగా మోకాళ్ళమధ్య తల అన్చుకుని ఎక్కిళ్ళుగా రోదిస్తున్న శ్యామలను చూసి చలించి పోయాడు శంకర్. ఒక్కసారిగ వొడిలోకి తీసుకుని, గుండెల కదుముకుని 'ఇక ఏడవకు శ్యామా... నేను వచ్చాను...నీకోసం నేనున్నాను... అందుకే ఇన్నేళ్ల తరువాత మరమిలా కలుసుకోగలిగాము .! అనాలనిపించింది. కాని అలా దగ్గరకు తీసుకుని తన చేతులతోనే ఆ కళ్లలో నిండిన తిరుగుబాటు కన్నీటిని శాశ్వతంగా తుడిచివేసే

లోకి చేర్చుకోవాలని తహతహ లాడిం దతని హృదయం.

కానీ—ఏదో అజ్ఞాతశక్తి శంకర్‌ని మూగవాడ్ని చేసింది.

బహుశా ప్రేయసీ ప్రియులేమో,! తమకు తెలియకుండానే గడిచిన కాలాన్ని తిట్టుకుంటూ..., మధుర స్మృతులను నెమరు వేసుకుంటో...ఏదో తన్మయావస్థలో...ఆ చీకటిలో కూడ—ఒకరి కళ్లలో మరొకరు ఏవేవో భావాలను వెదుకుతూ...క్షణమైనా విడచి జీవించలేనంత సన్నిహితంగా ముందుకు నడుస్తున్నారు మల్లెల సౌరభం ఒక్కసారిగా ఆ పరిసరాలను తియ్యని మత్తుతో నింపింది.

జీవితంలో ఎంతో పోగొట్టుకున్నా మన్న భావనను ముందుకు పరుగులు తీస్తున్న చందమామ, వెనుక తన్నుకు వస్తున్న మల్లెలమారుతం, బలపరుస్తూ పరిహసిస్తుంటే — బరువుగా కను రెప్పలను విప్పుకుని తననే ఏకాగ్రంగా చూస్తున్న శంకర్‌ని చూసి మరింత బరువుగా కళ్ళు దించుకుంది శ్యామల. ఆమె తెల్లని బుగ్గలమీద మెరుపులా మెరుస్తున్న కన్నీళ్లను విచలిత హృదయంతో, నిస్సహాయంగా చూస్తూ వుండిపోయాడు శంకర్.

సముద్ర కెరటాలతో ఆడుకుంటున్న చందమామ ఎందుకో — జాలిగా చూస్తున్నాడు.

—పాలపొంగులాంటిది యవ్వనపు పొంగు. చన్నీళ్లను చిలకరిస్తే పాలపొంగు అణగారిపోతుంది. ఎన్నడూ ఎదురు చూడని విపరీత పరిణామాలు హృదయాల్ని తీవ్రంగా గాయపరచి భరింపరాని వేదనతో ద్రవింపజేసి ... నవయవ్వనోద్రేకాన్ని కూడ చల్లబరచి యవ్వనపు తొలి ఘడియలలోనే వృద్ధాప్యాన్ని ప్రసాదిస్తాయి.

చల్లారిన పాలకు వేడి తగులుతే తిరిగి పొంగుతాయి. కానీ— బడబాగ్నిలో మస్సై పోయిన హృదయం కన్నీళ్ల చల్లబడి నిర్లిప్తతతో నిలచిపోతుందే కాని— తిరిగి ఎటువంటి వేడినీ దగ్గరకు రానివ్వదు.

పుచ్చపువ్వులాంటి పౌర్ణమి వెన్నెలలో సముద్రుడు ఉరకలు వేస్తున్నాడు.

ఆత్మార్పణ

'శంకర్...వాళ్లు...వాళ్లు...అదృష్టవంతులు కదూ...!' దూరమౌతున్న ఆ ప్రేయసీ ప్రియులను బరువుగా చూస్తున్న శ్యామల గొంతు వణికింది.

మరుక్షణం తలయెత్తిన శంకర్ తప్పుచేసినట్టు తల దించుకున్నాడు.

'శంకర్ ఎంత దురదృష్టవంతులకైనా జీవితాంతం గుర్తుపెట్టుకుని కనీసం ఆ తలపులతోనైనా జీవించ గలగటానికి, ఏదో మధురానుభూతైనా, మిగిలివుంటుంది. నాలాంటి దురదృష్టవంతులకి, ఆ అనుభూతులు కూడా, కలలలోనే పరిచయమై, కలలోనే అంతమౌతాయి కదూ—'

అదోలా నవ్వుతున్న శ్యామలని సూటిగా చూడలేక పోయాడు శంకర్.

'మీకు గుర్తుందా శంకర్. మనసును, మమతలను, ఉద్వేగాన్ని, - అణుచుకోలేని రోజులవి. మనసు నిండుగా గూడు కట్టుకుని వున్న హృదయ బాధని వంటరిగా భరించలేక, మీ తోడు కావాలని పరితపించే రోజులవి నిర్జనంగా సాగిపోతున్న భయంకర ఏకాంతాన్ని, అట్టుకునే శక్తిలేక మీ పొందును వాంఛించిన కన్నె హృదయపు పొంగు ఆనాటిది.

మీ దగ్గర ఏకాంతంగా కూర్చుని ఏవేవో మీతో చెప్పుకోవాలన్పించేది. కనీసం కొద్ది క్షణాలైనా భయంకరమైన ఈ వంటరితనంనుంచి నాకు విముక్తిని కల్పించి నన్ను మీలో చేర్చుకోమని కన్నీటితో అర్ధించాలన్పించేది — మానసికంగా ఒకరి నొకరు ఆరాధించుకుంటున్న మన పవిత్ర అనుబంధానికి విలువలను కట్టగలిగే శక్తి లోకానికి లేదు. రెండు పవిత్ర దేవాలయాలను పవిత్ర దృష్టితో చూసి, అభినందించేటంతటి హృదయ ఔన్నత్యం లేని లోకంముందు, మనం, మన ఆశయాలు, ఆశలు సమూలంగా దగ్ధమై పోయాయి. భార్యాభర్తలైతేనే తప్ప, ఒక యువతీ యువకుడు, కలసి మాట్లాడుకున్నా, మనసు విప్పి పవిత్రంగా సంచరించినా తప్పుపట్టి అభాండాలు వేసే ఈ లోకం, పైకి కన్పించే మాంగల్యానికే తప్ప, ఆత్మలలో వెలిగే పవిత్ర అనుబంధాలని గుర్తించి గౌరవించలేదు. అందుకే వారి దృష్టిలో నేను మీకేమీ కాను ... కాకూడదు.

శంకర్! మనని అతి దారుణంగా విడదీసిన సంఘటనల మధ్య నా హృదయం ఎంతగా నలిగిపోయిందో మీకు తెలుసా ..

కలకాలం మీతో కాపురం చెయ్యటానికి, నా దైవంతో జీవితాంతం పాలుపంచుకోటానికి, మీ పిల్లలకు తల్లిగా, మీ ఇంటికి ఇల్లాలుగా మరొక అదృష్టవంతురాలు అగ్నిసాక్షిగా మీచేత బంధింపబడినా—

నా ఆశలు సమూలంగా నాశనమైనా—నేను విని భరించలేననుకున్న, ఎన్నో సంఘటనలను కళ్లారా చూసి కూడ — జీవచ్ఛవాన్ని అయానే కాని జీవం పోగొట్టుకోలేక పోయాను. ఎందుకో తెలుసా! మీకోసం— మీకిచ్చిన మాటను నిలబెట్టుకోటం కోసం ... చక్కని మీ చిరునవ్వును, తనివితీరని మీ రూపాన్ని పదిలంగా హృదయంలో దాచుకునే అదృష్టం కోసం—

కానీ నేనూ స్త్రీనే శంకర్. స్త్రీ సహజమైన ఏవో భావాలు తీరగ నన్ను కదిలించి వేసేవి. అందుకే—విషాద భరితమైన నా జీవితంలో మొదటి అంశం ముగిసేముందు...నాకూ ..అందరిలా కాకపోయినా... కనీసం చిరకాలం గుండెలో దాచుకోగల మధురానుభూతి కావాలన్పిం




ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
వివిధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ అప్కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
సరైన అప్కొలైట్ బేస్ పెయింటును ఎంచుకొండి!
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్ పెయింట్స్
LPE-AIYARS A 192A TEL

ఆత్మార్పణ

బించి. వృద్ధాప్యంలో ఏకాకిగా మిగిలినా, నా తలపులలో, మరపురాని మధుర స్మృతి, అనుక్షణం, నన్ను అర్థంకాని భ్రాంతిలో ముంచి, నాకూ శాశ్వత ఆనందాన్ని అందించ గలిగే మధుర స్మృతి నాకు కూడ కావాలన్పించింది. ఏకాంతంగా, కనీసం, ఒక్క క్షణమైనా నా హృదయభారం తీరేలా మీ హృదయంపై తలవాల్చి చిన్నపిల్లలా వెక్కి వెక్కి ఏడవాలన్పించింది. మీ ఓదార్పును అందుకుని నన్ను నేనే ఊరడించుకుని ఆ స్మృతినే మరపురాని సన్నివేశంగా మలుచుకుని, జీవితాంతం ఆ దృశ్యాన్నే మననం చేసుకుంటూ కన్ను మూయాలన్పించింది.

కానీ నిసిమీద పగబట్టిన మీరు నా విషయంలోనూ కఠినంగా మారిపోయారు. నన్ను అర్థంచేసుకుని అర్థం చేసుకోనట్టు ప్రవర్తించేవారు. ఐనా ఆమె పట్ల మీ విధిని చక్కగా నిర్వర్తించే మీ మనోభావాలను అర్థంచేసుకోలేక కుమిలి పొయేదాన్ని. మీతో కనీసం ఒక్కక్షణమైనా మాట్లాడే అదృష్టం దొరకని నన్ను వదిలి...ఆమెతో... మీరు...ఎక్కడికో వెళ్ళినప్పుడు...

నేనూ స్త్రీని కనుక భగ్గున మండే హృదయాన్ని అదుపులో పెట్టుకోలేక పోయేదాన్ని... ఆ తరువాత మనం విడిపోయి...'

హృదయం నిండుగావున్న బాధ కంఠాన్ని దాటి ఇక రాలేనంది. ఎర్ర కలువలలా నీటిని చిమ్ముతున్న శ్యామల కళ్ళలోనే ఆ బాధంతా ప్రతిఫలిస్తోంది.

ఎన్నో సంవత్సరాలు వెనుకకు పోయినట్టు ఏదో సమాధిలో వున్నట్టు ప్రతిమలా కూర్చుండిపోయిన శంకర్ మనసు స్తంభించిపోయింది. తనింతవరకూ ఎవరితోనూ చెప్పుకోలేక అతిదారుణంగా మనసులోనే దాచుకుని చిత్రవధ ననుభవిస్తున్న తన మనోవ్యథ అజ్ఞాతంగానే తన ప్రేమమూర్తి హృదయంలో చొరబడి, ఒకటిగా విలయతాండవంచేసి, మానసికంగా ఇద్దరినీ దగ్ధంచేసిన ఒక మూగవేదన, ఈ నాడు ఇద్దరి హృదయాలలో దారుణమైన తుఫాను రేపింది—

వారి హృదయాలకు ప్రతిధ్వనిగా ఉరకలు వేస్తున్నాడు సముద్రుడు.

మౌనంగా ఇసుకను కెలుకుతూ శంకర్‌ని చూసి తలదించుకుంది శ్యామల. నెమ్మదిగా కళ్ళు తెరుచుకుని తలయెత్తి చూసింది.

'క్షమించు శంకర్ మరీ ఇన్నేళ్ళ తరువాత కల్సుకున్నామేమో ... పెద్దదానిలా మీకేమిటో ఏమేమో మాట్లాడాను .. అయినా చాలా చిన్నపిల్లలా మాట్లాడాను .. అసలివాళ నేను నోరు విప్పి మాట్లాడగలనా అనుకున్నాను...!'

అతి తేలిగ్గా నవ్వాలని ప్రయత్నించింది శ్యామల:

'రచయిత్రివి...పైగా లెక్చర్లివ్వటం అలవాటున్నదానివి...!' ఏదో అనాలని ఏదో అంటున్న శంకర్‌కి తన మాటలు తనకే ఎబ్బెట్టుగా అన్పించాయి...

తెల్లని వెన్నెలలో, తెల్లపాలరాయిలా మెరుస్తున్న శంకర్‌ను చూసి బరువుగా కళ్ళు దించుకుంది. 'శంకర్ ఇటువంటి ఏకాంతమే...మనకు ఆనాడే దొరికినట్టయితే...మనమిలా...ఇంత దూరంగా కూర్చుని...!' అదోలా భారంగా నవ్వింది. శ్యామల.

శ్యామల నవ్వుకు ప్రతిగా జీవంలేని మందహాసం చేశాడు శంకర్.

'మనమిలా కలుస్తామని కలలోకూడ అనుకోలేదు కదూ...ఆరోజుల్లో ఒకేచోట వుండాలని ఎంతో అనుకునేవాళ్ళం...కానీ ఆ పరిస్థితులలో ఒకరి కనుసన్నలలో మరొకరం వుండటం దుర్భర మన్పించి, దూరంగా...విడిపోయాం...తిరిగి ఇప్పుడు ...ఇలా...ఒక చోట...'...భారంగా నిట్టూర్చింది శ్యామల.

'శ్యామా' ఒక మాటడుగుతాను. కోపం తెచ్చుకోవు కదూ...!' చిన్నగా, బాధగా అంటున్న శంకర్‌ని, తమాషాగా చూసి, చిన్నగా నవ్వింది శ్యామల.


'ఇలాంటి మీమీద కోపం తెచ్చుకుంటానా .మీలా నాకు ముక్కుమీద కోపమే వుంటే ..నేనిలా వుండేదాన్నె కానుగా... ఆరోజు...నన్ను కాదని మరొకర్ని ,చేసుకున్న రోజునే నాకు కోపం రాలేదు ..మీ మనసు బావుండక పిచ్చిగా ... నన్ను 'గెటౌట్' అన్నప్పుడే...!'

'అది నువ్వింకా మర్చిపోలేదా శ్యామా...!' బాధగా నుదురు కొట్టుకున్నాడు శంకర్.

'ఉహూ...ఆ రోజులని మీ మాటలని, మీ చేతలనీ అంతతేలిగ్గా మర్చిపోగలిగితే ..ఇంక నాకు తోడుగా జీవితంలో మిగిలేదేముంటుంది?'

గతంలోకి పరుగులు తీసిన శంకర్ హృదయం బాధతో తల్లడిల్లిపోయింది. మోహం వాలిపోయి జాలిగా శ్యామలను చూశాడు.

'శ్యామా ప్రాణప్రదంగా నన్ను



ప్రేమించిన అమ్మ *అస్తమిస్తూ నా జీవిత భాగస్వామిని నిర్ణయించి నాచేత ప్రమాణం చేయించుకుని కన్నుమూసింది —అమ్మను పోగొట్టుకున్న నాకు ప్రపంచమంతా శూన్యంగా కన్పించింది. దాదాపు పిచ్చివాణ్ణి అయ్యాను. వెనుకముందు ఆలోచించక అమ్మకిచ్చిన మాటకు నా జీవితాన్ని బలి చేశాను—

మనసారా నేను ప్రేమించిన నీకు ద్రోహంచేశాను. అప్పుడు నీకు పరీక్షలు: ఇంట్లో ఒత్తిడి ఎక్కువైంది. అమ్మకిచ్చిన మాటను నా అసహాయతను అలుసుగా తీసుకుని, నా ప్రమేయం లేకుండానే నా పెళ్ళి నిశ్చయం చేశారు. శుభలేఖలు అచ్చు వేశారు. శ్యామా—చివరికి నా అసమర్థతకి కుటుంబగౌరవానికి తల వంచాను.—కాని నాలో రగిలే బడబాగ్నిని ఎవరు గుర్తిస్తారు? నన్నే నమ్ముకున్న నీకు నేను చేసినద్రోహం నన్ను చిత్రవధ చేస్తుంటే ఆ నరకాన్ని భరించలేక పోయాను. నా మొహం నీకు చూపించే ధైర్యంలేని నేను లోలోపలే కుమిలి పోయేవాడిని. అమాయకంగా నవ్వుతూ ఎప్పటిలాగే తనివితీరా నన్నుచూసి నీ అందమైన కళ్ళలోని ఆరాధనను చూసి చిత్రహింస అనుభవించేవాడిని — శ్యామా —నేనేలోకంగా ఎన్నో బంగారు కలలు కంటున్ననీకు — ఒక్కసారిగా నా పెళ్ళి నిశ్చయమైనదని—చెప్పలేక పోయాను— —నీ లేతగుండె అప్పుడే బద్దలౌతుందని భయపడ్డాను—

ఆ పరిస్థితిలో నేనెంత పిచ్చివాడి నయ్యానో నీకు తెలియదు శ్యామా. నామీద, నాచేతకానితనంమీద ఏదో అర్థంకాని పగ పెరిగింది. సరిగ్గా అప్పుడేగా నాదగ్గరకు చిరునవ్వుతో వచ్చిన నిన్ను చూసే ధైర్యంలేక పిచ్చిగా—బయటకు పొమ్మని—'

ఆ బాధంతా ఇప్పుడు ప్రత్యక్షంగా అనుభవిస్తూ, నిష్కృతి లేనట్లుగా కుమిలిపోతున్న శంకర్ని—శిలలా చూస్తూ వుండి పోయింది శ్యామల.

కొద్దిక్షణాలు మౌనంగా భారంగా గడిచిపోయాయి.

'శంకర్ ఏదో అడుగుతానన్నారుగా...!' బాధని పదిలంగా హృదయంలో దాచుకుని, సాధ్యమైనంత మామూలుగా

అడుగుతున్న శ్యామలని సూటిగా చూడ లేక—చీకటిని చూస్తూ వుండిపోయాడు.

'నువ్వు నువ్వు పెళ్లెందుకు చేసుకో లేదు .!'

శంకర్ పెదాలు వణికాయి.

శ్యామల మొహం వివర్ణమైంది. విషాదంగా ఎముకను కెలుకుతూ వెళ్ళాల్సొంది పోయింది.

'చెప్పు శ్యామా. నాకెందుకింత శిక్ష విధిస్తున్నావ్ !'

'శిక్షా .. మీకా...!' తెల్లబోయింది శ్యామల

'కాదా...నా ఆనందాన్ని, సౌఖ్యాన్ని మించి మరేమీ కోరంలు లేని, నా దేవతా మూర్తి పవిత్రజీవితం నాముఖాన సౌఖ్యం మైనదని, ఎటువంటి అనుభవాలూ లేని మోడులా మిగిలిపోయింది, శిథిలమైపోవడం నా జ్ఞాపకాలతోనే బ్రతుకుతుంటావని గుర్తుకు వచ్చినప్పుడల్లా నేనెంతగా కుమిలిపోతానో నీకు తెలుసా. అన్నికళలూ మూర్తీభవించిన పవిత్రమూర్తిగా ప్రేమ మూర్తిగా నిర్వాదించిన నేను—కోరు తున్న ఒకే ఒక్క కోరికను—లక్ష్యం చేశావని, ఈ క్షణంలో తెల్సుకున్న నా మనసెంత కుమిలిపోతోందో నీకు తెల్సా...!'

ఆ గంభీర మూర్తి కనులలో నీరు చూసి చలించిపోయింది శ్యామల.

'మీ మాటలను అలక్ష్యం చెయ్యలేదు శంకర్. ఏదో ఉంగింలో పైకి రమ్మని మీ ఆశను, వ్యక్తం చేశారు ... నాలో అణగారిన ప్రతిభను వెలికి తెచ్చి. మణి పూసలా వెలగాలని ఆశీర్వదించారు... అలాగే మీ ఆజ్ఞ ప్రకారమే డాక్టర్నై... నా విధిని నిర్వర్తిస్తున్నాను.—మనసులో దాగిన కలవరపెట్టే భావాలను కథలుగా వ్రాసి, నా స్వార్థంకోసం కాక ... చిత్రించి, పెద్ద రచయిత్రిగా...సంఘంలో పేరు సంపాదించాను...ఇదేగా...ఇదేగా... మీరు కోరింది...!'

పొగురాకు శ్యామల పెదాలు వణికిస్తూ అంటే శంకర్ ఆవేశంతో ముందుకు జరిగాడు ..

'అంతేనా...అంతేనా శ్యామా నేను కోరుతున్నది. ఇదేనా నువ్వు నన్నర్థం చేసుకున్నదిదే... జీవితాంతం విషాదలా

ఆత్మార్పణ

నా శ్యామా మిగిలిపోవటం...నాకు ఆనంద మనుకున్నావా ... అందరిలా నా శ్యామా పెళ్లిచేసుకోవాలని...పిల్లల్ని ఎత్తుకో వాలని...భర్తతో ... స్వర్గ సౌఖ్యాలూ అనుభవించాలని...అన్ని అర్హతలూ వున్న నా దేవత జీవితం, అతిసామాన్యంగా, నిష్ఫలంగా, నిస్సారమూ ఐ మిగిలి పోకూడదని ... నేనెంతగా పరితపించే వాడినో...నీకు తెలుసా...!

నాకోసం నువ్వు ఆహుతి అవు తున్నావు...నిన్ను తెలుసుకుని నేను ఆహుతి అవుతున్నాను...

శ్యామా. చెప్పు శ్యామా...ఎందుకిలా చేశావ్...నిన్ను వదిలి నా సుఖం నేను చూసుకున్నానని...నాకింత పెద్ద శిక్ష విధించావు కదూ ..నామీద ప్రేమ వుంటే నీ జీవితాన్ని ఎందుకిలా నాశనం చేసు కున్నావ్ ..నిరాడంబరా నీకనిపించలేదా పెళ్లి చేసుకోవాలని... ఇన్ని సంవత్సరాలూ నీకా కిగా గడిపావే ..ఏ క్షణంలోనూ నీకనిపించ లేదా...నీ జీవితానికి తోడు కావాలని...'

ఆవేశంతో అంటున్న శంకర్...శ్యామల నవ్వు చూసి ఆగిపోయాడు—

కళ తప్పి, మతి తప్పి, జీవం లేని ట్టుగా వున్న ఆ నవ్వు ఎంతటి హృది యాన్నైనా కరిగించి కన్నీరు కార్పించ గల శక్తిని తనలో దాచుకుంది కళ్లు నిండిన నీరు వెన్నెల వెలుగులో పకపకా నవ్వుతున్నాయి.

'అనిపించింది శంకర్. పెళ్లి చేసు కోవాలని నా కెన్నోసార్లు అనిపించింది. భరించరాని ఈ ఏకాంతాన్ని వదిలి దూరంగా ఎక్కడికైనా పారిపోయి, నన్ను నన్నుగా ప్రేమించి, అనుక్షణమూ, నన్ను హృదయంలో నిలుపుకుని, ఆరాధించే ప్రేమమూర్తికి, అంకితమవాలని ఎన్నో సార్లు అనిపించింది—

'శంకర్! నాకేం తక్కువ. అందం లేదా? ఐశ్వర్యం లేదా? చదువు లేదా? అందర్నీ మించిన ఎన్నో అర్హతలు నా కున్నాయే...మరి ..మరి...అతి సామాన్య స్త్రీకి అందుబాటయ్యే ఆనందంలో వెయ్యోవంతుకూడా నా కెందుకు లేకుండా పోవాలి? నా జీవితం ఇలా...ఇంత భయం కరంగా ...ఎందుకు తెల్లవారాలి' అని నన్ను నేనే ఎన్నోసార్లు ప్రశ్నించు కున్నాను ..నా ఒంటరితనం ఎంత భయం కరమైనదో మీకు తెలియదు శంకర్ .. ఎన్ని మన్నులు ఎత్తుగా, వాలిగా ... నన్ను ... కన్నీరు మున్నీరుగా ఏడ్చిన రోజులు ఎన్నని చెప్ప గలను...! నా చేతిలో ప్రాణం పోసుకుని హాస్పిటల్లో నవ్వులు చిందించే పసిపాప లను హృదయానికి హత్తుకుని ... ఎన్ని తల్లులను చూసి .. మాతృ త్వపు సౌఖ్యాన్ని అనుభవించలేని దౌర్భా గ్యురాలినయ్యానే అని ఎంతగా కుమిలి పోయేదాన్నో మీకు తెలియదు శంకర్...

అందుకైనా ...నాకూ పెళ్లి చేసు కోవాలనిపించేది ... ! నిర్వేదంగా అంటున్న శ్యామలని జాలిగా, భారంగా చూశాడు శంకర్

'మరి ... నువ్వే ఇంత కఠినంగా ఎందుకు శిక్షించుకున్నావు శ్యామా...!'

'పెళ్లి చేసుకుందామంటే...మీలాంటి ఆయన నాకెక్కడా దొరకలేదు శంకర్...!'

నిర్లిప్తంగా అంటున్న శ్యామలని చూసి నిర్ఘాంతపోయాడు శంకర్.

'నాలాంటివాడా...! ఎక్కడ దొరుకు తాడు శ్యామా !'

'దొరకడు కనుకనే...నేనిలా...!'

దారీ తెన్నూలేక సముద్రంలోకి కొట్టుకుపోతున్న నావను చూస్తూ...నిర్వి కారంగా అంది శ్యామల

హృదయభారాన్ని ఆపుకోలేని శంకర్ బరువుగా వెనుకకు వాలి ఆకాశంలోకి శూన్యంగా చూస్తూ వుండిపోయాడు. నీళ్లు నిండిన అతని కళ్లల్లోంచి నాలుగా చూస్తున్న ఎన్నో నక్షత్రాలు మసక మసకగా కదిలిపోతున్నాయి...

'మీ కాపురం ఎలా వుంది...!' నిశ్చ లంగా నిర్మలంగా చూస్తూ అడుగుతున్న శ్యామలని నిర్వికారంగా చూసి నిట్టూ ర్చాడు శంకర్.

'దివ్యంగా'

'పిల్లలు ముగ్గురు కదూ...!' వహానంగా తల వంచుకునే అంది శ్యామల.

'ఊ...!'

'ముత్తానికి ఫామిలీ ప్లానింగ్ అమ లులో పెట్టాలన్నమాట..కంగ్రాచ్యు..!'

'థాంక్యూ...!'

అర్థంకాని భావాలతో ఒకరి నొకరు వరౌనంగా చూసుకున్నారు.

'ముగ్గురూ అమ్మాయిలేనా...!' చిరునవ్వు బలవంతాన వెలిగింది..

'ఎందుకనుకున్నావలా...!' ముందుకు వంగి తన వేసూటిగా, ప్రేమతో చూస్తున్న ...తను ఆరాధించే ఆ అందమైన కళ్ళల్లోకి చూడలేక తల వాల్చింది.

'ఏమో...అబద్ధాలు ఎక్కువగా చెప్పే వారికి ఆడపిల్లలు ఎక్కువగా...!'

మాట పూర్తవకుండానే అదోలా నవ్వేశారిద్దరూ.

'...అబ్బాయి శ్యామసుందర్ ఐ.ఎ.ఎస్. ట్రైనింగవుతున్నాడు. అమ్మాయిలు... కృష్ణ, శ్యామ మెడిసన్ చదువుతున్నారు...'

శంకర్ అతి మెల్లగా చెబుతుంటే, శ్యామల కళ్ళలో ఏదో కాంతిరేఖ మెరుపులా మెరిసి మరుక్షణంలో మాయమవటం గమనించిన శంకర్, బరువుగా నిట్టూర్చాడు. మరుక్షణంలో క్రిందకి వాలిన శ్యామల కనులలో ఏ భావాన్నీ చదవలేక పోయాడు శంకర్.

'శంకర్...అప్పుడే... అప్పుడే. మీరింత పెద్దవారైపోయారా ... ఇంకా చిన్ననాటి శంకరే అనుకుని... చిన్నపిల్లలా...ఏదేదో మాట్లాడేశాను... !' శ్యామల కళ్ళ క్రొత్తగా తనని చూస్తుంటే భారంగా నిట్టూర్చాడు శంకర్.

'నేనేం మారినట్టు కన్పించటంలేదా శ్యామా...!'

కుతూహలంతో అడుగుతున్న శంకర్‌ని చూసి లేదన్నట్టు తల వూపింది

'నా కెప్పటిలాగే కన్పిస్తున్నారు మీరు. బహుశా అమృతం తాగారేమో... !' చిన్నగా శ్యామల నవ్వుతుంటే, తమాషాగా నవ్వేశాడు శంకర్.

'కాని...నువ్వు చాలా మారిపోయావు శ్యామా...!'

'అమ్మమ్మలా వున్నాను కదూ...!'

నెమ్మదిగా అతి బరువుగా ధ్వనించింది శ్యామల కంఠం.

'అని నేనన్నానా...అనగలనా శ్యామా... ఏభైఏళ్ళ శ్యామలగా కన్పించటం లేదు నాకు... వయసు మనిషిని పెద్ద చేస్తుందంటారు... నువ్వు మానసికంగా ఎంతో పెరిగావు...కాని— ఎర్రని నీ బుగ్గల్లో, పూర్వపు నునుపింకా చెదిరిపోలేదు. పల్చని నీ పెదాలు చలిస్తుంటే ... అలా అలా చూడాలని... ఇప్పటికీ నా కన్పిస్తోంది...'

మెరిసే కళ్ళతో చెబుతున్న శంకర్‌ని వింతగా చూసింది శ్యామల.

'సరిగా పాతిక సంవత్సరాలక్రితం నేను వినాలని కలలుగన్న ఈ మాటలు ... ఇప్పుడు...ఈవిధంగా...!'

ఇంకేమనాలో తోచని శ్యామల మాటలు తడబడ్డాయి

'నువ్వు పొరబడ్డావు శ్యామా. ఈ భావాలు, అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ, నాలో చెదిరిపోకుండానే వున్నాయి... మనమెంత సన్నిహితులమైనా ... ఏనాడూ హద్దుమీరని మన సంస్కారం ... మన కంటె కూడ ముందు పుట్టిన సభ్యత...ఆ పరిస్థితులూ ... వాటి ప్రభావాలు... !' చెప్పలేక చెబుతూ ... తనలోనే గొణుక్కుంటున్న శంకర్ ప్రాంజలిగా పూర్వకంగా శ్యామలని చూశాడు ..

'నిన్ను మనసారా ఒక కోరిక కోరుకుంటున్నాను...కాదు. అర్థిస్తున్నాను... అంగీకరించగలవా శ్యామా. .!' పసిపాపలాంటి బేలత్వం అతని గంభీర ప్రకృతిని దాచివేసిందా క్షణం.

ప్రశ్నార్థకంగా చూస్తూ వుండిపోయింది శ్యామల.

'నువ్వు నాతో వచ్చెయ్యగలవా ... శ్యామా !'

అదిరిపడింది శ్యామల.


'ఎక్కడికి'

'మా ... మన ఇంటికి. ఇన్నాళ్ళూ నిన్ను బాధపెట్టిన పాపం నాకు చాలు... నీకు తెలియదు శ్యామా నా శరీరం ఎంతో దూరంగా వున్నా... నా మన సెప్పుడూ నీ కెంతో దగ్గరగనే వుండేది. నువ్వు గుర్తుకువచ్చినప్పుడల్లా...నీకు నేను చేసిన అన్యాయం శాపంలా నన్ను వెంటాడి ... నన్నెంత చిత్రవధ చేసేదో ... నేనెంత కుమిలిపోయేవాడినో...నీ కర్థం కాదు... ఏ పరిస్థితులు మనని విడదీశాయో ... నా కంటే కూడ ..నీకే బాగా తెలుసు ... పరిస్థితులకు లొంగి ఇంతవరకూ నా కర్తవ్యాన్ని నేను నిర్వర్తిస్తూ వచ్చానేగాని... గతాన్ని మరచికాదు ... భోగాలకూ...సుఖాలకూ లొంగికాదు. .నిన్నువిడిచి నా మనసు ఒక్కక్షణం కూడ వంటరిగా వుండలేదు శ్యామా...

...నిన్ను...నిన్ను... ఇంటికి రమ్మని ఇప్పుడు మనసారా ... ఆహ్వానిస్తున్నాను. కాదనకు శ్యామా!'

శిలలను సహితం కదిలించే అతని దైన్యం శ్యామలను ద్రవింపజేసింది.

'శంకర్ ..నేనే నిజంగా మీ ఇంటికి వస్తే...వెళ్ళికేమని సమాధానం చెబుతారు పిల్లలకి, లోకానికి నేనెవర్నని పరిచయం చేస్తారు! వద్దు శంకర్ కలిసి



జీవించాల్సిన వయసులో విడివి జీవించాము. తుచ్ఛమైన ఐహిక వాంఛలకు లొంగని పవిత్ర ప్రేమికులంగా ... పవిత్రంగా మిగిలిపోయాము! ఇంతగా ఒకరినొకరు ఆరాధిస్తూ కూడ ఒకరి స్పర్శ మనొకరికి తెలియని అనుబంధం మన దని లోకం నమ్ముతుందా? ఈ వయసులో మనం కల్సి వుండి, రంగుటద్దాలతో కే చూడగల ఈ లోకానికి అలుసెందుకివ్వాలి...!

యువ్వనోద్రేకాలు...వయసు పొంగులు... తియ్యని వాంఛలు...ఏనాడో అణగారిపోయాయి. ఈ వయసులో ... ఆత్మార్పణే మనకు నిజమైన ఆనందాన్ని అందిస్తుంది...కాదంటారా శంకర్...'

మనోవ్యథలతో తలపండి మరింత వృద్ధురాలిగా కన్పిస్తున్న శ్యామల శంకర్‌కు యోగినిలా కన్పించింది.

'పోనీ...ఒక్కసారైనా...ఇంటికి వచ్చి వెళ్ళకూడదా!'...అదే దైన్యం తొంగి చూసింది శంకర్ వదనంలో.

'వద్దు శంకర్ ఈమాత్రంకూడ నేను శాంతిగా వుండటం మీకిష్టం లేకపోతే.. మీరా కోరిక కోరండి...!' శ్యామల వివశంగా చలించిపోయింది.

దెబ్బతిన్నట్టుగా చూశాడు శంకర్.

'శంకర్...శారీరకంగా నేను ఏకాకిగా మిగిలిపోయినా...నాలోకం వేరుగా వుంది. శంకర్. నా ఊహాలోకంలోని నా ప్రపంచం

ఆత్మార్పణ

వేరుగా వుంది. అందులో నాకో చక్కని ఇల్లువుంది ...అందులో. .అందులో మిమ్మల్ని ఆరాధిస్తూ...మీతో దాంపత్యం చేస్తూ...అందమైన పాపలతో ఆనందంగా జీవిస్తున్నాను. ఆ లోకంలో నాకూ ఇల్లుందని, భర్త, పిల్లలు, సంసారం అందరూ వున్నారని, కనీసం కలలోనైనా తృప్తిపడుతున్నాను. నా భర్త...శంకర్ నా సర్వస్వం. నా ఆరాధ్యదైవం. అతను నా సొమ్ము. అతనిమీద ఎవ్వరికీ అధికారంలేదు మరొకస్త్రీ పొరపాటున కూడ అతనిని చూసే అవకాశం లేకుండా... అతనిని నా గుండెల్లోనే దాచుకుని ఆరాధిస్తున్నాను..పిల్లలు కూడ... కాలంతో బాటు పెరుగుతున్నారు...పెద్దవారవుతున్నారు...చదువుకుంటున్నారు...

జీవితాంతం ఈ భ్రాంతినే నిజాలుగా నమ్మి జీవిద్దామనుకుంటున్నాను...ఇప్పుడు మీ ఇంటికి వస్తే...నా కమ్మని కల కరిగిపోదా... నా జీవితం... నా సంసారం, ధ్వంసమైపోదా...నా పిల్లలు తండ్రిలేనివాళ్ళు కారా ... నా శంకర్ ప్రక్కన నా స్థానంలో మరొకరు నిలబడి వుంటే...మరొకరు...మిమ్మల్ని 'నాన్నా' అని పిలుస్తుంటే.

ఒకస్త్రీగా...ఒక సామాన్యస్త్రీగా ... నేను...నేను భరించకలనా చెప్పండి శంకర్ కనీసం ఈ అదృష్టాన్ని కూడ నాకు దూరం చేస్తారా శంకర్...!'

రెండు చేతులతో మొహాన్ని దాచుకుని పసిపాపలా ఏడుస్తున్న శ్యామలని చూస్తూ పిచ్చివాడే అయిపోయాడు శంకర్.

ఆ బాధకు అంతంలేదు. ఆ ఆవేదనకి అంతులేదు. మానని గాయం క్షణ క్షణానికీ రేగి, హృదయాన్ని తీవ్రంగా నలిపివేస్తూ వుంటే.. ఆ హృదయ వేదనను తగ్గించటం ఎవరికి సాధ్యమవుతుంది? ఆ కన్నీటిని తుడవటం ఎవరికి చేతనౌతుంది? ఎడబాటును భరించలేని ప్రేమజీవులు అనుక్షణం ఒకరి పొందును మరొకరు కోరుతూ ఆ పొందులోనే అమర సౌఖ్యాలనూ, అనుభవించే ఘట్టాలు కొన్ని వుంటాయి.

కానీ—

సర్వస్వంగా భావించి, ప్రేమించి ఆరాధించి ప్రతిక్షణం వారి కోసమే జీవిస్తున్నా కూడ, వారి సమక్షం మానిన గాయాన్ని రేపి, చిత్రహింస అందింపజేసే ఘట్టాలు ప్రేమికుల జీవితాల్లో ఎంతో అరుదుగా విషాదభరితమైన మైలు రాళ్ళుగా నిలుస్తాయి


బరువుగా లేచిన, శంకర్‌ని కన్నీటితో జాలిగా చూసింది శ్యామల. ఇద్దరి కళ్ళూ క్షణకాలం కలుసుకుని ఆర్ద్రతతో ద్రవించి కన్నీటిని వర్షించాయి

'వెళ్ళిపోతారా శంకర్...!' మెల్లగా లేచిన శ్యామల రెండు చేతులతో మొహాన్ని కప్పుకుంది.

'శ్యామా...!' ఆపుకోలేని ఆవేదనతో ముందు కదుగువేసిన శంకర్...ఎందుకో.. ఆగిపోయాడు.

'ఈ ఊరినుంచే ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళిపోతాను శ్యామా...!' జీవం లేనట్టుగా అంటున్న శంకర్ని జాలిగా చూసింది శ్యామల.

'వద్దు...శంకర్ ... మీరు వెళ్ళొద్దు. మీకెన్నో బాధ్యతలూ ... పిల్లల చదువులూ ... నేనా ... నేనంటే ఎక్కడికి వెళ్ళినా... బాధపడేవారుండరు ... అందుకే ... మొన్న మిమ్మల్ని చూడగనే...ట్రాన్స్‌ఫర్‌కి అప్లై చేశాను...




మీ మీ సరకుల పట్టిలో
ఉండే తీరాలిది
ఆ టీ పేరే A-1 డస్ట్
రుచికి అమోఘం
సువాసనలో గొప్పతనం
తరచి తరచి చూడండి
— డబ్బు ఆదాచేస్తుంది!
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు
హెచ్చు కప్పుల మంచి టీ

—ఆ క్షణంలో శ్యామల హృదయంలో రగిలే బడబాగ్ని ఒక్క శంకర్ కే స్పష్టంగా కన్పిస్తోంది.

—శంకర్ హృదయంలో రేగిన పెను తుఫాను ఒక్క శ్యామలే స్పష్టంగా చూడగలుగుతోంది.

'ప్లీజ్...ఇంక వెళ్ళిరండి శంకర్..!' వస్తున్న దుఃఖాన్ని అతి ప్రయాసమీద ఆపుకుంటూ, క్రింది పెదవి, మునిపళ్ల మధ్య నలిగిపోతూ వుంటే ... మొహాన్ని ప్రక్కకు తిప్పుకుంది...

అతి భారంగా ఎంతో నిర్జీవంగా రెండు అడుగులు ముందుకు వేసిన శంకర్— ఆగిపోయాడు

'శంకర్!'...

శోకమూర్తిలా ముందుకడుగు వేసిన శ్యామల, శంకర్ని తదేకంగా చూస్తూ... తనకు కావల్సిన ఏదో వరాన్ని..., నీళ్లు నిండిన అతని కళ్లలో వెతుక్కుంటోంది...

'నన్ను గుర్తుంచుకుంటావా శంకర్...!'

మూర్తీభవించిన శోక దేవతలా, కట్టలు త్రెంచుకుని ప్రవహించే కన్నీళ్లను ఆపుకోలేక, హృదయభారాన్ని అరికట్టలేక, అతని పాదాలమీద వాలి

ఆత్మార్పణ

పోయింది...

'శ్యామా...!' బలంగా శ్యామల బుజాలను పొదివి పట్టుకుని ఆత్రంగా దగ్గరకు తీసుకోబోయి...

—ఆగిపోయాడు.

శ్యామల శిరస్సును ఆప్యాయంగా నిమురుతూ ... మాటలు రాని మూగగా ... ఏదేదో అనాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.

'...నిన్ను...నిన్ను...మర్చిపోతే...నన్ను నేను మర్చిపోయినట్టే శ్యామా ... !' జాలిగా శంకర్ కళ్లలోకి చూస్తున్న శ్యామల...మరింత జాలిగా అర్థించింది.

'ఆఖరి కోరికగా ఒక్కటి కోరుకుంటాను...దయచేసి...ఇదైనా—!'

'అడుగు...అడుగు శ్యామా...!'

శంకర్ కంఠం బొంగురు పోయింది.

'ఇన్ని సంవత్సరాల తరువాత ... అనుకోకుండా...కల్సుకున్నాము ... మళ్లీ ఇంతటి వరం...మన కందరాని దొరుకుతుందేమో...అందుకని ... ఏ కారణంగానైనా నేను మరణిస్తే...ఆఖరి ఘడియల్లో ... మీ ఒడిలో ప్రాణాన్ని వదిలే అదృష్టం..!'

'శ్యామా...! నన్నింకా చిత్రవధ చెయ్యకు శ్యామా...ఏం...నువ్వే ముందర పోవాలా...అంతటి అదృష్టం...!'

శంకర్ కంఠం విపరీతంగా చలించింది.

'వద్దు...వద్దు శంకర్. ఈ విషయంలో మటుకు ఆ అదృష్టం...నాకే... నాకే కావాలి...వస్తారు కదూ ... ఏదీ ప్రమాణం చెయ్యండి...!'

ముందుకు చాచిన శ్యామలచేతిని, తన మాట జరిగితీరుతుందన్నంత ఆత్మవిశ్వాసంతో, అగ్నిశిఖలా నిలబడ్డ శ్యామలను పిచ్చిగా చూస్తూ వుండిపోయాడు శంకర్.

'శంకర్...నాకోసం ... నా ఆనందం కోసం...!'

శ్యామల చెయ్యి మరుక్షణంలో...బలమైన శంకర్ చేతిలో బిగిసిపోయింది.

—శరీరాలు కలిసేముందు, చేతులు కలవటం సర్వసాధారణం. ఆ కలయికలో మనసులు కలవకపోవటంలో ఆశ్చర్యం లేదు.

—కానీ—

శరీరాలు వేరయేముందు, చేతులు కలవటం దైవఘటన.


—కానీ కలిసిన ఆ మనసులు ఎప్పటికీ విడిపోవు; ఆ ప్రేమ పవిత్రమైనది, ఆ బంధం అమరమైనది.

ఇద్దరికళ్ళూ వర్షిస్తుంటే మౌనంగా తుదిసారిగా చూసుకున్నారు.

—చేతిని వదిలి బరువుగా ,ముందుకు సాగిపోతున్న డాక్టర్ శంకర్, అడుగులు అతి బరువుగా...అతని హృదయం లాగే కృంగిపోతున్నాయి.

—అప్పటికి, ఇప్పటికీ, ఎప్పటికీ భౌతికంగా ఏకాకిగా మిగిలిన డాక్టర్ శ్యామల, మందగించిన కంటిచూపులో మసక మసగ్గా సాగిపోతున్న తన పెన్నిధిని ; కంటి వెలుగు ఆనేటంతవరకూ— చూస్తూ—

—రెండు చేతులతో మొహాన్ని దాచుకుంది. ●




15
సార్లు
లండనుకు
LONDON

పిపాస

మా. హనుమంతరావు



ఒక్కక్షణం రోడ్డుమీద తటపటాయించి ఫాన్సీ షాపులోకి వెళ్ళాడు కుప్పుస్వామి. ఆ షాపులోని కొనుగోలుదార్లు ఒక్కసారిగా వెనక్కి తిరిగారు. షాపు యజమాని రంగనాథం తన బరువైన శరీరాన్ని కొంచం యిబ్బందిగా కుర్చీలో కదిల్చాడు.

అందుకు కారణం లేకపోలేదు. కుప్పుస్వామి తాగుతున్న బీడీని కుడిచేతి బొటనవ్రేలితో ఆర్పి చొక్కాజేబులో వేసుకున్నాడు. ఏ రంగో తెలీని చొక్కాని పట్టుకుని వ్రేలాడుతున్న నల్లని మొద్దు చేతులతో మొహాన్ని తుడుచుకున్నాడు. అతని నడుమునంటుకుని వ్రేలాడుతున్న పాంటో లేక పైజమానో తెలీని జడ పదార్థం ఏదో తెలీని భయంతో వణికింది. అందరూ అతన్ని వన్యమృగంలా చూస్తున్నారు. అతను కళ్ళు దించేశాడు, తాను యిటువంటి షాపులకి రావడం తప్పని. ఒకరకమైన అసహ్య భావంతో అతనివంక చూసి కొనుగోలుదార్లు వాళ్ళపనుల్లో మునిగిపోయారు. అతను చేసిన నేరమేమీ లేదు. కాకుంటే వాళ్ళదృష్టిలో; వాళ్ళందరూ అందమైన అద్దాల షో కేసులలో అమర్చిన ప్లాస్టిక్ బొమ్మలు. కాసిని పనికిరాని కాగితాలు, చిల్లపెంకులు; నల్లమట్టి కలిపి చేసిన ఆకారాలు కుప్పుస్వామి లాంటివాళ్ళు. ఏ పెంటకుప్పమీదనో, మురికి కాలువ గట్లమీదనో వుండవలసినవాళ్ళు; కాసిని పాలూ, మంచుతో తడిసిన మల్లెపూలూ; వెన్నెలా, ఆడదాని అనూయా కలిపి తయారు చేసిన యిటువంటి షాపుల్లోకి అనర్హులని వాళ్ళ భావన.

మిగతా ఖాతాదారుల మనసుల్ని పసిగట్టిన రంగనాథం చిన్నగా దగ్గి, అన్నాడు 'ఏం కావాలి ?'

ఏ సంబోధన లేకుండా కుప్పుస్వామి వొంక చూశాడు.

'చిన్నపిల్లలు ఆడుకునే కారు' అన్నాడు నిర్లిప్తంగా.

'ఏది వాళ్ళు ఎక్కి ఆడుకునేదా ?'

'కాదు...చిన్నది. కీ యిస్తే వెళ్ళేది.'

'ఆఁ అదా...ఆరు రూపాయలవుతుంది'

'ఆరు రూపాయలా?' అని ఒక్కక్షణం మౌనంగా వుండి తిరిగి అన్నాడు 'చూపించండి.'

'చూడదలుచుకుంటే రోడ్డుమీదనుండి

చూడవచ్చు. అద్దాల షో కేసులో వుంది' అన్నాడు రంగనాథం నిర్లక్ష్యంగా. కుప్పుస్వామికి కోపం, బాధా ఒకేసారిగా వచ్చాయి. కాని అతనేమీ చేయలేదు. అతని దగ్గరున్నది నాలుగుసార్లు లెక్కవేసినా మూడు రూపాయల నలభై పైసలకి మించదు. కాని అతను 'కీ'కారు కొనాలి. మూడు రూపాయల కిమ్మత్తు వుంటుందని ఊహించాడు, కాని అది ఆరు రూపాయలు. యింకా ఎక్కువసేపు అక్కడవుంటే మరింత అవమానాలకి గురి కావలసి వస్తుందని నెమ్మదిగా కదిలాడు కుప్పుస్వామి.

'ప్రవేశం పరిమితం' అనే బోర్డు పెట్టడం మంచిది.' అంటూ అంగ్లంలో సలహా యిస్తున్నాడు ఒక తెలుగువాడు. ఉదాసీనంగా అతని కళ్ళల్లోకి చూశాడు కుప్పుస్వామి, అతను చొక్కామీద లేని దుమ్మని దులుపుకుంటున్నాడు.

* * *

సృష్టిలో ప్రతి వస్తువుకీ విలువ వుంది.

ఈ విషయం తెలీదు అలివేలుకి. తెలిసిన ఈ విషయాన్ని ఆమెకి చెప్పడం చేతకాదు కుప్పుస్వామికి. కారణం అతనికి ఎలా చెప్పాలో తెలీదు. అందుకనే అతని ఆఫీసర్ తరుచు అంటూ వుంటాడు —

'మిష్టర్ కుప్పుస్వామీ నీకేమీ తెలియదు. తెలిసినా చెప్పలేవు. నీకు కావలసిన ధైర్యం లేదు. ఆత్మ సౌందర్యం లేదు. పూర్ ఫెలో...'

ఆరు సంవత్సరాల నుండి నేటివరకు విశ్వాసపీఠంలో మకుటంలేని మహారాజులా వెలిగిపోతున్నాడు కుప్పుస్వామి. అతని జూనియర్స్‌కి ప్రమోషన్లు వస్తున్నాయి. కాని కుప్పుస్వామి యథాస్థానంలోనే వుంటున్నాడు. ఆఫీసరుగారి టైగర్ (పెంపుడుకుక్క) బర్త్‌డే పార్టీకి ఆయన కుప్పుస్వామిని మినహాయించి అందరినీ తన గదిలోకి పిలిచి టీ పార్టీకి ఆహ్వానించాడు. పార్టీకి వెళ్ళకపోయినా, టైగర్‌కి బహూకరించిన 'వెండి గిన్నె'కి చందా యివ్వక తప్పలేదు. అంత అనామకుడిగా ఆఫీసులో వెలుగుతున్న అతని కొక విలువుందని ఎవరూ గుర్తించలేదు. ఎవరిదాకా ఎందుకు—అతని అర్ధాంగి అలివేలు ఎప్పుడూ అతనిని అర్థం చేసుకోడానికి ప్రయత్నించ లేదు.

అందమైనదని చెప్పబడుతున్న అలివేలుకి పెండ్లి అవుతుందని ఎవరూ అనుకోలేదు. ఆమె తండ్రి రాఘవయ్య ఎంతో ప్రయత్నం చేశాడు. అనేక సంబంధాలు తీసుకువచ్చాడు. కొన్ని అలివేలుకి నచ్చేవి కావు. కొంతమందికి అలివేలు వచ్చేదికాదు. మరికొన్ని కట్నాల విషయంలో రాఘవయ్యకి నచ్చేవి కావు. పల్లెటూరిలో 'ప్రయివేట్' వ్యవహారాలు చేస్తూ సోమరిపోతులా కాలక్షేపం చేస్తున్న రాఘవయ్యకి అలివేలు పెండ్లి పెద్ద సమస్యలయింది. కాని విచిత్రంగా కుప్పుస్వామితో వివాహానికి ఒప్పుకుంది అలివేలు. దీనికి కారణం లేకపోలేదు. అయిదో క్లాసువరకు చదివిన అలివేలు, తన ఇరవై సంవత్సరాల వయసులో సినిమాలూ, నాటకాలూ, రైళ్ళు, బస్‌లూ, ఎన్నిసార్లు చూసిందో వేళ్ళమీద లెక్కపెట్టగలదు. కుప్పుస్వామికి పట్నంలో ఉద్యోగం. కుప్పుస్వామి కన్నా పట్నవాసంమీద మోజువల్ల ఒప్పుకుంది. రెండువేలు తనవి కాదనుకుని కుప్పుస్వామి కాళ్ళు కడిగాడు రాఘవయ్య. నగరానికి వచ్చిన నాలుగు సంవత్సరాలలోనే చాలా మారిపోయింది అలివేలు. కుప్పుస్వామి వాళ్ళు వుంటున్న యిల్లు చిన్న హాస్టల్ అని చెప్పవచ్చు. సుమారు పన్నెండు కాపురాలుంటున్న ఆ కొంపలో విశ్వవిద్యాలయాల మహారాజ పోషకులైన యిద్దరు విద్యార్థులు ఆమె భక్తులు.

ఆమె చదివిన ఆరు నయాపైసల అద్దె సాహిత్యపు భాషలో వాళ్ళు ఆమె బాయ్‌ఫ్రెండ్స్. తమ కుచ్చ కాళ్ళూ, చేతులూ నలుగురికి చూపించాలని 'నారో' దుస్తులు ధరించి ఏదో కొరివలు అంటుకున్నట్లు పరిగెత్తేవాళ్ళనీ, అసలు కాళ్ళూ, చేతులూ, వున్నాయో, లేవో, తెలీని దుస్తులలో 'ఈదురో' మంటూ వెళ్ళే భర్తనీ పోల్చుకుని బాధపడేది అలివేలు.

* * *

కుప్పుస్వామి నడుస్తున్నాడు. అతని కళ్ళు మండిపోతున్నాయి. ఫుట్‌పాత్‌ల వొంక ఆదుర్దాగా చూస్తున్నాడు. ఎక్కడైనా పిల్లల ఆటసామాన్లు అమ్ముతున్నారేమో అని. అతని గుండెలు పిండిపోతున్నాయి నిరాశతో. కడుపులో ఎలుకలు గోల చేస్తున్నాయి. అతనిచేతులు చలనరహితంగా వున్నాయి. అతను ఆలోచిస్తున్నాడు.

'బలమైన తిండి తినమంటాడు డాక్టర్. 'బలమైన తిండి' అంటూ గాఢంగా నిట్టూర్చాడు. 'తిండికన్నా ముఖ్యమైనది మనసు. ఎప్పుడూ కులాసాగా, నవ్వుతూ, జీవితాన్ని చులకనగా తీసుకుని కాలక్షేపం చేయాలి' యింకో డాక్టరి సలహా. 'నవ్వుతూ కులాసాగా వుండాలి' 'ఎలా ఎలా' అతను ఆగాడు. జేబులోంచి ఒక కాగితం తీశాడు. ఆకాగితం నిండా అంకెలే. ఆరోజు మొదటి తేది. తల్లికి నలభై రూపాయలు మనియార్డరు చేశాడు. లేకపోతే తిరుగుటపాలో ఆవిడ తగవులాటకి వస్తుంది. బాకీలు కొన్ని చెల్లించాడు. క్రొత్త అప్పులు చేయాలంటే పాతబాకీలు చెల్లించాలి. మిగిలింది మూడురూపాయల నలభై పైసలు. అదీ బాకీల క్రింద జమకట్టేవాడే. కాని గత రెండుమూడు నెలలుగా అతని మనసులో ఒక కోరిక వుంది. ఎవరు ఎంత తనని అసహ్యించుకున్నా చీదరించుకున్నా అతని కొడుకు రంగడు మాత్రం 'నాన్నా నాన్నా' అంటూ ఆప్యాయంగా దగ్గరికి వచ్చేవాడు. రంగడికి తల్లి అంటే భయం. అలివేలుకి రంగడంటే వంటిమీద గొంగళీలు ప్రాకినట్లు బాధపడుతుంది. రంగడువల్ల తన వయసు ప్రతి సంవత్సరం పెరుగుతుందని బాధపడుతుంది. ఏదో వేళకింత ఉడకేసి, సినిమాలూ, పత్రికల గురించి గంటల తరబడి, తన పక్కింటి వాళ్ళతో చర్చించేది. అసలు రంగడి వ్యవహారం పట్టించుకునేది కాదు. అప్పుడప్పుడు అనుకునేది 'ఏదో తెలిసీ, తెలియని వయసులో వాడ్ని కన్నాను. బుద్ధి తక్కువ పనిచేశాను.'

రంగడు అంటే కుప్పుస్వామికి ప్రాణం. వాడు అసలు తండ్రిని ఏమీ అడిగేవాడు కాదు. ఎప్పుడూ మూగగా వీధిలో తిరుగుతున్న మనుష్యుల్నీ, కార్లనీ, బండ్లనీ చూస్తూ వుండేవాడు. రెండుమూడుసార్లు రంగడు ఎదురింటి ప్లీడరుగారి అబ్బాయి ఆడుకుంటున్న కీ యిస్తే వెళ్ళే చిన్నకారు

[illegible] గమనించాడు కుప్పుస్వామి.

'నాన్నా! నాకు ఒక కారు తెచ్చిపెట్టవూ' నోరు తెరిచి అడిగాడు.

'తెస్తాను—' అన్నాడు కుప్పుస్వామి దీపాల వెలుగులో నడుస్తున్నాడు కుప్పుస్వామి.

*　　*　　*

'వచ్చేశారా ... వచ్చేశారా మీకోసమే ఎదురు చూస్తున్నాను' అంటూ వీధి గుమ్మం దగ్గరే అలివేలు స్వాగతం చెప్పింది.

ప్రతినెలా ఒకటో తేదీన అలివేలు వీధి గుమ్మం దగ్గర కాపు వేయడం దారిదోపిడి దొంగలా రెండుమూడు రూపాయలు భర్త దగ్గరనుండి గుంజడం మామూలే.

ఈ అలివేలు సంగతి ఆలోచించని కుప్పుస్వామి గుండెలు గుభేలు మన్నాయి 'రంగడు ఏడీ?' అన్నాడు మామూలుగా.

'నిద్ర పోతున్నాడు' ఆమె నేలమీద కుడికాలి బొటనవ్రేలితో రాస్తున్నది.

'అప్పుడే నిద్రపోయాడా?' ఆశ్చర్యంగా ప్రశ్నించడం.

'యిప్పుడు ఎంతయిందనుకుంటున్నారు, ఎనిమిది దాటింది' ఆమెమాట పూర్తి కాలేదు. పక్కింటి పిన్నిగారు బిగ్గరగా అరిచింది.

'అలివేలూ పనయిందా? త్వరగా వెళ్ళాలి. లేకపోతే టిక్కెట్లు అందవు' ఉలిక్కిపడ్డాడు కుప్పుస్వామి.

విలువ

'మూడు రూపాయలివ్వండి'

'ఎందుకు—' అతనికి తెలుసు ఆమె రెండోఆట సినిమాకి వెళ్తుందని

'మన పక్కింటి పిన్నిగారితో సినిమాకి వెళ్ళాలి.'

'ఏ సినిమా?'

'ప్రిన్స్'

'అంటే'

'రాజకుమారుడు — హిందీ సినిమా' అంది కోపంగా అలివేలు

'సినిమాల్లో ఏముందే చెత్త—' అతనిమాట పూర్తి కాలేదు, చురుగ్గా అందుకుంది

'అంతా కుప్పుస్వామిగారి కొంపలో వుంది. బురద. కన్నీళ్ళు, నిట్టూర్పులూ, బాధలూ, వైరాగ్యం, దేవుడు. రండి ... రండి ... అందరూ 'యిక్కడ పొర్లండి '

'ఎందుకే అలా గింజుకుంటావ్? నీకేం లోటు చేశాను'

'ఏం చేయలేదనే బాధ ప్రతినెలా వుండే భాగవతమేగా— యివ్వండి త్వరగా వెళ్ళాలి. అయినా నేను తెలియక అడుగుతాను ప్రతినెలా యింత రాద్ధాంతం చేస్తారెందుకు?'

'మోసేవాడికి తెలుస్తుంది భారం'

అప్పుడు నేను మీకు బరువైపోయానూ అసలు నన్ను పెండ్లి ఎందుకు చేసుకున్నారు'

'బుద్ధిలేక—'

'అయితే అనుభవించవలసినది మీరు. కాని నేను కాదు ... రేపో, ఎల్లుండో మద్రాసు నుండి పిలుపు రాక మానదు నేను సినీ హీరోయిన్ కాక మానను. సత్తు బొచ్చెలో మీరు నా వెంట రాక తప్పదు'

'పగటి కలలు కంటూ వుండు. అతనికి మాటలు తడబడుతున్నాయి. భార్యని ఏమీ అనలేని దుస్థితిలో వున్నాడు.

'పగటి కలలని పరిహాసం చేయకండి. నాకు మంచి రోజులు వస్తాయి — అది సరేగాని డబ్బు అంతా అయిపోయిందా?'

'ఈ నెలలో మూడురూపాయలు పెట్టి ఒక ప్రత్యేక బహుమతి తెచ్చాను'

'ఎవరికి—'

'ఏడీ రంగడు ఏడీ? ఎక్కడ పడుకున్నాడు'

'రంగడు. రంగడు రంగడహా ... ఎదురుగుండా వున్న నేను మీకు కనబడటం లేదు'

'అది కాదే—'

'ఏది కాదు వాడు యిప్పుడు నిద్రలేవడు 'నిద్రమాత్ర' ఒకటి వేశాను నేను సినిమాకి వెళ్ళేటప్పుడు ఏడుస్తాడని'

'ఏడవలేక పోయావు.'


'నేనెందుకు ఏడవాలి? నేను సినిమాకి వెళ్తే వాడితో మీరు ఏడవాలసి వస్తుందని నిద్రమాత్ర వేశాను. వాడు శుభ్రంగా నిద్రపోతున్నాడు, ఇంతకీ మూడు రూపాయలు తగలేసి ఏమిటి తెచ్చారు?'

'కీ—కారు' అంటూ అనాలోచితంగా జేబులోంచి కారు తీశాడు

'ఈ పిచ్చికారుకి మూడు రూపాయలు తగలేశారా? ఆ వెధవ మొహానికి మూడురూపాయల కారా? అదే తక్కువయింది వాడికి—' అంటూ మెరుపులా అతని చేతులోని చిన్నకారుని తీసుకుని దొడ్లో పెంటకుప్పమీదికి విసిరింది.

కుప్పుస్వామికి గుండె ఆగినంత పనయింది. ఒక క్షణకాలం నిర్జీవుడైనాడు. అతనికిప్పుడేమిచేయాలో పాలుపోలేదు. దొడ్డిగుమ్మందగ్గర ఆలోచిస్తూ నించుంది అలివేలు. చివరికి అన్నాడు.

'మనిషివి మనిషివి కాదు—'



'కాబట్టే మీతో కాపురం చేస్తున్నాను. వచ్చిన జీతాన్నంతా అప్పులవాళ్ళకి అమ్మకి యిచ్చేసి వట్టిచేతులతో ఇంటికి వచ్చిన మీరు మనుష్యులు. మనుష్యుల కుండే సహజమైన కోరికలు కోరడం వల్ల నేను మనిషిని కాదు—'

'ఛీ... యింకా సిగ్గులేక మాట్లాడుతున్నావు...పో యిక్కడనుండి' కుప్పుస్వామి మొహంలో రంగులు మారాయి.

'పోతానండి... మీరేమీ ఊరికినే తిండి పెట్టటం లేదు. పగలంతా గొడ్డులా చాకిరీ చేస్తున్నాను. ఈ చాకిరి యింకో చోట చేసుకుంటే నాపొట్ట వెళ్ళిపోతుంది'

'పోవే ... నువ్వుపోతేనేగాని—' అతనికి తరువాత మాటరాలేదు.

'పోతాను... పోతాను...మిమ్మల్నెవరూ అంటిపెట్టుకుని వుండటంలేదు. మీరు నా జీవితాన్ని కడతేరుస్తారని నమ్మకం లేదు—'

అతనేదో అనాలనుకున్నాడు. కాని అంతలో వీధి గుమ్మందగ్గర అలికిడయింది.

'అలివేలు బయలుదేరవమ్మా... నీకో ఫ్రీపాస్ ఆ అబ్బాయి సంపాదించి పెట్టాడు—' అంది పిన్నిగారు. గుమ్మం దగ్గర నించుని.

'ఏ అబ్బాయి—' భర్తవాంక చూస్తూ కసిగా అంది.

'అదే మూడేళ్ళక్రితం వచ్చాడు. మెట్రిక్ చదవాలని— ఆ కుర్రాడు.'

అలివేలు హైహీల్స్ షూస్ శబ్దం చేసుకుంటూ బయటికి వెళ్ళిపోయింది. కుప్పుస్వామికి ఆమె అతని గుండెలమీదనుండి నడిచి వెళ్ళినట్లయింది. బలహీనంగా కొడుకు వాంక చూశాడు. వాడు అమాయకంగా నిద్రపోతున్నాడు.

భవిష్యత్ అంతా అతనికి అగమ్యగోచరంగా కనబడింది. అతని ఆలోచనలు తెగిపోయాయి.

తూలుతూ నడుస్తూ తన మంచం దగ్గరికి చేరుకున్నాడు.

గడియారం తొమ్మిది గంటలు కొట్టింది.

గుండెల్ని అరచేతితో రాసుకుంటూ ప్రేమగా కొడుకు వాంక చూశాడు.

అతని కళ్ళకి చీకట్లు క్రమ్ముకుంటున్నాయి.

ఎవరో బలవంతంగా అతని గుండెల్ని అదిమి పెడుతున్నారు. బిగ్గరగా కేక వేయాలనుకున్నాడు.

కాని వేయలేక మంచంమీదికి ఒరిగిపోయాడు.

* * *

ఉదయం ఆరున్నరగంటలకి రంగడు నిద్రలేచాడు. మొహం కడుక్కుందామని దొడ్లోకి వచ్చాడు. పెంటకుప్ప మీద ఎర్రని చిన్నకారు. వాడికళ్ళు ఆనందంతో మెరిశాయి. ముందు వెనక ఆలోచించకుండా ఆ కారు తీసుకుని వరండాలోకి వచ్చాడు. 'కారుకి 'కీ' యిచ్చాడు. అది పరిగెడుతోంది. నవ్వుతున్నాడు. కేరింతలు కొడుతున్నాడు.

'నాన్నా నాన్నా' అంటూ ఉత్సాహంతో తండ్రిని లేపాడు. కాని కుప్పుస్వామి నిద్ర లేవలేదు—

'అమ్మా...అమ్మా' అంటూ తల్లిని పిలిచాడు.

'ఏమిటా సంబడం. ఎవరో చచ్చినట్లు అలా కేకలు వేస్తావేం!' అంటూ గదమాయించింది అలివేలు. అప్పుడే నిద్ర లేచింది. కొంచం మత్తుగా వుంది ఆమెకి.

'నాన్న నిద్రలేవడం లేదమ్మా' నెమ్మదిగా అన్నాడు రంగడు.

'ఎందుకని ... ఏం రోగమొచ్చిందిగా అంటూ అతని వొంటి మీద చేయి వేసింది. ఆమెకి షాక్ తగిలినట్లయింది. బాబు కేరింతలు కొడుతూ ఆడుతున్నాడు. బాబు ఆనందాన్ని పంచుకోవడానికి కుప్పుస్వామి నేడు లేడు. అలివేలు కళ్ళల్లో నీళ్ళున్నాయి. కాని వాటికి విలువలేదు. ●

డాక్టర్ కబుర్లు

కేస్ కార్డ్


ఒక మనిషి హోటల్లో కూర్చుని ఉన్నాడు. హఠాత్తుగా అతను వెనక్కి వాలి పడిపోయాడు ముఖం పాలిపోయింది. వళ్ళంతా చెమటలు.

చుట్టూ ఉన్న వారు నిస్సహాయులయి చూస్తూ ఉండగా ఎవరో డాక్టరుకి కబురు పంపారు. అతనికి కావలసిన అత్యవసరౌషధం బల్లమీదే ఉంది. అది— చక్కెర!

అతను అతిమూత్రవ్యాధితో బాధపడే వ్యక్తి కాబట్టి ఇన్సులిన్ తీసుకున్నాడు కొంచెం ఎక్కువ తీసుకోవటంతో అలాగ అయిపోయాడు.

మరి అటువంటి వేళలలో చెయ్యవలసింది ఏమిటి? ఏదయినా వ్యాధి లేక బలహీనతవల్ల హఠాత్తుగా దెబ్బతినేవారు తమ చేతికి కాని మెడచుట్టూ కాని తమ బాధకి తగిన చికిత్సని సూచించే 'కార్డు' తగిలించుకుంటే మంచిది

కార్డు వీలు లేకపోతే ఒక గొలుసుకి బిళ్ళ తగిలించి దాని



మీద తగినంత చికిత్స వర్ణన రాయవచ్చు లేదా "నా పర్సులో చూడండి!" వంటి మాటలు రాయవచ్చు.

ఇది ఎందరో అనుసరిస్తున్న పద్ధతి.

హెచ్. ఎల్. హార్వెన్సోన్

(కాపీరయిటు)



గొలుసు నవల

అపరాజిత

నలుగురు రచయిత్రుల సంయుక్త నవల

మొదటి భాగం సి. ఆనందారామం



2

కొందరు కొందరు వ్యక్తులు ఎందుకు పరమ రాక్షసంగా ప్రవర్తిస్తారు అన్న ప్రశ్నకు సమాధానం లేదు — వాళ్ళలో మానవత్వం లేదా? మానవుడై జన్మించాక మానవత్వం లేకుండా ఎలా ఉంటుంది?— ఎప్పుడో మేల్కొంటుంది—అప్పుడు వాళ్ళు మానవులు కావచ్చు—అట్టే మాట్లాడితే దేవతలూ కావచ్చు—కానీ ఆ క్షణంలో మాత్రం రాక్షసులు — మానవుడి భావం మానవత్వం—మానవులంతా ఒకలా ఉండరు —పరిస్థితుల్నిబట్టి విజ్ఞానాన్నిబట్టి, సంస్కారాన్నిబట్టి, వాతావరణాన్నిబట్టి వేరువేరు విధాలుగా ఉంటున్నారు — ఒక పరిస్థితిలో పరమదుర్మార్గుడుగా అనిపించిన వ్యక్తి మరో పరిస్థితిలో ఎంతో సహృదయుడిగా ప్రవర్తించవచ్చు—అలాగే మానవత్వమూ అందరిలోనూ ఒక్కలా ఉండదు — ఎనిమిదేళ్ళు నిండీ నిండని మాధవి మీద రుక్మిణి కెందుకంత ద్వేషమంటే సమాధానం లేదు—నిజానికి అది ద్వేషంకూడా కాదు—ఎదుగూ బొదుగూ లేని ఎలిమెంటరీ స్కూల్ బడిపంతులికి పెళ్ళాం—చాలీచాలని జీతం రాళ్ళు—మేము మేమంటూ ముగ్గురు పిల్లలు—ఇంట్లో ఏమూల చూసినా ఇనపగజ్జెల తల్లి అందెల ఘలంఘల ధ్వని—ఇలాంటి పరిస్థితుల్లో మనసు చికాకుతో సుడులు తిరిగిపోవటం సహజం—ఆ చికాకు కక్కడానికి ఎవరైనా దొరికితే వాళ్ళని ఉపయోగించుకోక మానరు—

రుక్మిణికి తన చిరాకునంతా గుమ్మరించడానికి మాధవి దొరికింది. అలాంటి పరిస్థితుల్లో సహితం నిగ్రహంగా ఉండే వాళ్ళు లేకపోలేదు—వాళ్ళు ఉత్తములు—కాని రుక్మిణి సరాసరి మనిషికి ఒక మెట్టు దిగువలో ఉన్న వ్యక్తి—అందుకే మాధవికి ఎనిమిదేళ్ళకే బ్రతుకులో చేదంతా అనుభవంలోకి వచ్చేసింది—

రుక్మిణిలోనూ మానవత్వం ఉంది—అందుకే—మూడు చెక్కలూ ఆవకాయ ముక్కలయితేనేం గాక—మాధవికి కడుపుకింత అన్నం పెడుతుంది—

అది పెట్టకపోతే మాత్రం అడిగే వాళ్ళెవరూ? తనకూతుళ్ళు బాగా పెరిగి పోయిన పరికిణీలు ఒకటోరెండో (వాళ్ళకుండేవే నాలుగు) మాధవికే ఇస్తుంది—ఎప్పుడైనా పిల్లలొద్దని మిగిల్చేస్తే ఆ కాఫీ మాధవికే ఇస్తుంది—

ఇలా ఇన్నివిధాల చూస్తున్నా ఆపిల్లకు విశ్వాసం లేదు — నీళ్ళకని చెరువు కెళ్ళి గంటకికాని తిరిగి రాదు — ఏదేమంటే 'పెద్దపిందె అత్తయ్యా!' అంటుంది ఏడుపు మొహంతో — దానికీ వాళ్ళమ్మ ముఖమే! ఎప్పుడూ ఏడుపుముఖం, పెద్దపిందయితే మాత్రం? ఆ మాత్రం తేలేదూ? పోతులా తింటుందే! సమయానికి ఒక్క గిన్నె అందివ్వదు—చేతులు బొబ్బలెక్కి పోయాయని ఏడుస్తూ కూచుంటుంది— సుకుమారం కడుక్కుపోతోంది—ఈ దరిద్ర గొట్టుకి సాయం ఈ సుకుమారా లెక్కడివో? ఆరోజు ఉదయమే పాలవాడొచ్చి బెదిరించిపోయాడు—

'రెండు నెలలబట్టీ పాలడబ్బులియ్యటం లేదు—ఇవాళ మొత్తం ఇయ్యకపోతే రేపటినుండి పాలు పొయ్యను—'అని—

రుక్మిణి మనసంతా చికాగ్గా ఉంది—

ఎన్నాళ్ళిలా? పాలవాళ్ళ బెదిరింపులు—కూరగాయలమ్మి దెబ్బలాటలు—ఇట్లా గిలాఖున అరువులు—ఈ సమస్యలన్నీ ఏనాటికి తీరతాయి?

ఆలోచించి ప్రయోజనంలేని ఈ చికాకులతో రుక్మిణి తల పగిలిపోతోంది— ముందు గదిలోంచి గందరగోళం వినిపించింది—విసుగ్గా అక్కడికొచ్చింది రుక్మిణి—

'అమ్మా చూడే! నా పరికిణీ కట్టేసుకుంటోంది—'

మొహమంతా చిందుకుని ఫిర్యాదు చేసింది రుక్మిణి పెద్దకూతురు బాల—

'లేదత్తయ్యా! మడత పెడుతున్నాను—అంతే!'

దిక్కుముఖంతో అంది మాధవి—

'అబద్ధాలు — నువ్వు ఎంటిమీద పెట్టుకోలేవూ?'

'నీవే అబద్ధాలు—నేను పట్టుకుని మడత పెడుతున్నానంతే! నువ్వేగా మడత పెట్టమన్నావ్!'

'మడత పెట్టమంటే కట్టుకోమనా? పైగా నావి అబద్ధాలంటావా?'

'నువ్వు నన్ను అనలా?'

'అబ్బబ్బ! వెధవ దెబ్బలాట!'

కోపంతో ముందుకొచ్చింది రుక్మిణి— విసురుగా చెయ్యెత్తింది — తన ఉడుకు చల్లారాలంటే ఎవరినో బాదాలి—బాల వెందుకు కొట్టటం? మాధవి వీపుమీద దభీ దభీమని దెబ్బలు పడుతున్నాయి— 'అమ్మో! బాబో!' అని అరుస్తూ తప్పించుకోవటానికి ప్రయత్నిస్తోంది మాధవి—మాధవి అలా తప్పించుకోవటానికి ప్రయత్నించిన కొద్దీ మరింత కసిగా బాదుతోంది రుక్మిణి—సరిగా ఆ సమయంలో వచ్చింది పరమేశ్వరి— మెరుపులా మాధవికి అడ్డు నిల్చుని మాధవి మీద పడాల్సిన దెబ్బ తాను అందుకుంది— తెల్లబోతూ క్షణం ఆగింది రుక్మిణి—

'మీరెవరు?' విసురుగా అడిగింది—

రుక్మిణిదెబ్బ తగిలినచోట చేత్తో నిమురుకుంటూ 'పార్వతికి అక్కయ్యని'—ంది పరమేశ్వరి—

'ఓహో! పార్వతిని చూడటానికి వచ్చారా?' వెటకారంగా అడిగింది రుక్మిణి—

'పార్వతిని చూటానికయితే స్వర్గాని కెళ్లాలి—ఇక్కడి కెందుకూ?' శాంతంగా చెప్పింది పరమేశ్వరి — ఆవిడ కంఠం ఎంతశాంతంగాఉన్నా ఆమాటలు చురుక్కున తగిలాయి రుక్మిణికి—

'ఇంతకూ తమరు మా గృహం ఎందుకు పావనం చేస్తున్నారో?'

'చెయ్యవలసి వచ్చింది — మాధవి కోసం—'

'మాధవి కోసమా? దానికీ మీకూ ఏం సంబంధం?'

'మీకున్న దగ్గిర సంబంధమే! దాన్ని నాతో తీసుకుపోదామని వచ్చాను—'

'వీల్లేదు— దాన్ని పంపను — మా అన్నయ్య పార్వతిని నా కప్పజెప్పాడు — ఆ నాడు పార్వతిముఖం చూడటానికైనా మీ రెవ్వరూ రాలేదు–నేనే దిక్కయ్యాను–



కూతురిని మాధవి కావాలని వచ్చింది—'

'మీరు మాధవిని పంపితీరాలి — మీరు పంపకపోయినా నేను తీసుకెళ్ళగలను— పార్వతి ఉత్తరం నా దగ్గరుంది–పార్వతి తన పుట్టబోయే శిశువును కాపాడమని నాకు రాసింది—'

'పార్వతి స్వర్గలోకం లోంచి రాసిందా ?'

'ఈ లోకంలోంచే రాసింది—ఆ లోకం లోంచి రాయగలిగితే మాధవినికూడా తన తోనే తీసుకు పోయేదేమో ?'

'ఎప్పుడో పార్వతి రాసిన ఉత్తరం పార్వతి పోయిన ఎనిమిదేళ్లకు కనిపించిం దన్నమాట మీకు—'

పరమేశ్వరి సమాధానం చెప్పలేదు—

'మాట్లాడరేం ? ఎందుకొచ్చిన అబద్ధాలు ?'

'అబద్ధాలు కాదు–ఆ ఉత్తరం నాతో తెచ్చాను—ఇన్నాళ్ళా ఆ ఉత్తరం నాకు కనబడలేదు—'

'ఏం విడ్డూరం ?'

'ఈ లోకమే ఒక విడ్డూరాల పుట్ట– ఈ ఉత్తరమూ ఇంకా చాలా ఉత్తరాలూ మా వారి కోర్టు కాగితాల డెస్క్‌లో కూలపడి దాక్కున్నాయి ఇన్నాళ్ళా — ఆ లోకంలో ఉన్న పార్వతి ఆత్మ ఎంత క్షోభిస్తోందో, మొన్న నేను ఎన్నడూ అలవాటులేని విధంగా ఆయన డెస్కంతా సర్దటానికి కూర్చున్నాను—అప్పుడు తెలి శాయి అన్ని సంగతులూ — వెంటనే బయలుదేరి వచ్చాను—'

అపరాజిత

'ఉత్తరాలే తొక్కిపట్టిన మీ శ్రీవారు అమ్మాయినే వెంటపెట్టుకు వస్తే ఊరుకుంటారూ ?'

ఒక్క క్షణం పరమేశ్వరి ముఖం నల్ల బడి అంతలో గంభీరమయి పోయింది—

'ఏమో ! ఏం జరుగుతుందో ? కానీ, ఇంకమీద మాధవి నాతోనే ఉంటుంది— ఏం మాధవీ వస్తావా ?'

ఆప్యాయంగా మాధవి శిరస్సు నిమిరింది —

ఆప్యాయతకు అర్థం తెలియని మాధవి బెదిరిపోతూ ఒక్కడుగు వెనక్కు వేసింది — రెండుచేతులూ జాపి మాధవిని దగ్గరగా గుండెల కదుముకుంది పరమేశ్వరి— ఎందుకో తెలియకుండా వెక్కి వెక్కి ఏడ్చేసింది మాధవి—

'నాతో వస్తావమ్మా!' లాలనగా అడిగింది పరమేశ్వరి.

'వస్తాను — ఇక్కడినుండి ఎక్కడికైనా వస్తాను—'

గబ గబ అనేసింది మాధవి—

'రా!' అని కట్టుబట్టలతో బయటున్న రిక్షాలో తనప్రక్కన కూర్చోబెట్టుకుంది పరమేశ్వరి — రిక్షా కదిలింది — వెనుకనుండి 'విశ్వాస ఘాతకురాలు—కృతఘ్నురాలు రాక్షసి—' ఇత్యాది రుక్మిణి దీవెనలు రిక్షాచక్రాలు రేపిన దుమ్ములో కొట్టుకు పోయాయి—

* * *

విస్ఫులు " కురుస్తున్న "శివశాస్త్రి చూపులను జీవితంలో మొదటిసారిగా ఎదుర్కొని నిల్చుంది పరమేశ్వరి—

'వీల్లేదు—ఎంతమాత్రం వీల్లేదు— నా పిల్లలను పోషించుకోలేక నేను అవస్థ పడుతోంటే, ఇంకో ఆడపిల్లా ! దాన్ని వాళ్లింటి దగ్గర దించెయ్యి—'

'దీనికొక ఇల్లంటూ లేదు—అందుకే నేను తీసుకొచ్చాను — మీరు దీనికేం పెట్టక్కర్లేదు — ఇవాళనుంచీ నేను సగమే తింటాను—మిగిలింది దానికి పెడతాను—'

'వెధవ వాగుడు వాగకు—అది ఇంట్లో ఉండటానికి వీల్లేదు—'

కచ్చితంగా అన్నాడు శాస్త్రి—

'సరే — అయితే ! నేనూ వెడుతున్నాను—ఎక్కడైనా కూలి చేసుకుని ఈ పసికందుని పోషించు కుంటాను— శ్యామలా రాధల్ని గురించి నాకు దిగులు లేదు...మీరున్నారు—'

గిరున వెనక్కుతిరిగింది పరమేశ్వరి—

ఏనాడూ తనమాట కెదురుచెప్పని పరమేశ్వరి అలా ఇల్లువదిలి పోబోతోంటె దిగ్భ్రాంతితో చూస్తూ నిలబడిపోయాడు శాస్త్రి — పరమేశ్వరి గడప దాటబోతోంది—గబుక్కునవచ్చి అడ్డుగా నిలుచున్నాడు శాస్త్రి—


'ఏమిటిది పరమేశ్వరీ !'

పరమేశ్వరి శాస్త్రిముఖంలోకి సూటిగా చూసింది—

'మన పెళ్ళయి పన్నెండేళ్ళు నిండుతున్నాయి. ఇంతవరకూ నేను నోరు విప్పి మిమ్మల్ని ఫలానాది కావాలని కోరలేదు— ఈ పసికందును మాత్రం నేనా రాక్షసుల మధ్య వదలలేను — ఈ ఒక్క కోరిక మన్నించండి—లేకపోతే నేను నిజంగానే...'

'సరే ! సరే ! లోపలికి పద ! ఎవరైనా వింటే నవ్వి పోతారు–' ఓటమిని కూడా గెలుపులాగే మార్చుకుంటూ గదమాయించాడు శాస్త్రి—

మాధవి చుట్టూ చెయ్యేసి దగ్గరగా అదుముకుంటూ తలవంచుకుని లోపలకు వడిచింది పరమేశ్వరి—శ్యామలా, రాధా తమ కొత్త సోదరిని వింతగా చూశారు —శ్యామల మాధవికంటె పెద్దది—రాధ చిన్నది—మాధవితో కలిసి తల్లి లోపలి




ఎక్కువ
సువాసన
ఎక్కువ
మెత్తదనము
మెత్తనిది, పూవువలె తాజాయైనది, సువాసనగలది
పోటిలేని క్రిమి సంహారి జి-11 గల
సింథాల్ టాయిలెట్ పౌడరు చాల సేపు నిలిచే
సువాసన మరియు పట్టువంటి మెత్తదనముతో
మీ చర్మమునకు అంటుకొని ఉండి,
మీకు రోజంతా రక్షణ కలిగిస్తుంది.
CINTHOL
CINTHOL
జి-11 గల
సింథాల్ మీకు
రక్షణ యిచ్చినట్లు
వేరే ఏ
పౌడరూ
యివ్వలేదు.

అపరాజిత

కొచ్చేసరికి ఇద్దరూ తల్లిని చుట్టేశారు —

'చిన్న నవగా వెళ్ళావు — ఎక్కడికెళ్ళావమ్మా! నాన్న ఊరెళ్ళావని చెప్పాడు — మమ్మల్నెందుకు తీసికెళ్ళలేదూ ?'

బిక్కముఖాలతో తనను చుట్టిన కూతుళ్ళను ప్రేమగా చూస్తూ 'ఇదిగో! ఇంకో చెల్లాయి నీకు శ్యామూ ! రాధా ! ఇంకో అక్కయ్య నీకు—' అంది పరమేశ్వరి—అప్పటికి శ్యామలా రాధా ఇద్దరూ బత్తాయి వలచుకుని తింటున్నారు—రాధ తన చేతిలో తొనలు గబగబ నోట్లో కుక్కుకుంది—శ్యామల తన తొనల్లో సగం తీసి మాధవిచేతిలో పెట్టబోయింది.

ఇలాంటి ఆదరణ కలవాటు పడని మాధవి భయంతో వెనక్కు తగ్గి 'నా కొద్దు' అంది.

'ఫరవాలేదు—తీసుకో ! నువ్వు తినకపోతే, నేను తినను' బలవంతాన తొనలు మాధవి చేతిలో పెట్టింది శ్యామల— పరమేశ్వరి సంతృప్తిగా నిట్టూర్చి ఆదరంగా చూసింది శ్యామలవైపు

శ్యామలా—రాధా బళ్ళకు వెళ్ళటానికి తయారయ్యారు. చీపురు పట్టుకొని ఇల్లు తుడుస్తున్న మాధవిని ఆశ్చర్యంగా చూస్తూ శ్యామల 'మాధవీ ! నువ్వు బడికి రావా !' అంది—'నేను బడికా?' అంది మాధవి అంతకంతా ఆశ్చర్యపోతూ—

'భలేదానివి — బడి ఎగేసి ఇంట్లో కూర్చుందామనుకున్నావా? ముందు బయలుదేరు—'

పెద్దరికపు హోదా ఉపయోగించి ప్రేమగా కసిరింది శ్యామల.

బిత్తరపోయి నించున్న మాధవిని చూసి పకపక నవ్వింది రాధ— 'ఈ మొద్దుకి చదువేమిటీ?' అంది.

ఇదంతా గమనిస్తోన్న పరమేశ్వరి వంటింట్లోంచి ఇవతలికొచ్చి మాధవి చేతిలో చీపురు తను అందుకొంది 'పెద్దదాన్నయినా చిన్నపిల్లకున్న పాటి జ్ఞానం నాకు లేకపోయింది — త్వరగా ఉమిరి నువ్వుకూడా బడికెళ్ళు—ఇంకా బెంబేలుగా చూస్తోన్న మాధవికి శ్యామలే తల దువ్వి జడవేసింది—తన బట్టల్లోంచి ఒక గౌను తీసి తొడిగింది—ఒక పలక చేతిలో పెట్టి చెయ్యిపుచ్చుకొని బడికి తీసికెళ్ళింది—

కాలచక్రం దొర్లిపోతోంది—శివశాస్త్రి కసురుకొంటున్నా, రాధ వెక్కిరిస్తున్నా, పరమేశ్వరి ఆదరణా, శ్యామల స్నేహంలో రోజులు హాయిగానే గడుస్తున్నాయి మాధవికి—శ్యామల మనస్సులో ఎంత మంచితనముందో మెదడులో అంత మాంద్యముంది — మధ్య మధ్యలో శ్యామల ఫెయిలవుతూ ఉండటం వల్ల శ్యామలా, మాధవీ ఒకే సారి ఎస్.ఎస్.ఎల్.సి. కొచ్చారు. ఆ సంవత్సరం మాధవి పాసయింది— శ్యామల ఫెయిలయింది—తన పిల్లల్లో ఒకరయినా ప్యాసయ్యారని తృప్తిపడింది పరమేశ్వరి.

శివశాస్త్రి ఈర్ష్యతో భగ్గుమన్నాడు.

'నువ్వు పాసయినందుకు ఇదిగో నీకు మిఠాయి—' స్వచ్ఛమైన చిరునవ్వుతో తననోటికి మిఠాయి అందించే శ్యామలను ఆప్యాయంగా కౌగలించుకుంది మాధవి—

* * *

మాధవికి ఎలాగైనా పైకి చదవాలని కోరిక కలిగింది—భయపడుతూ ఎంతో బిడియంగా ఆవిషయం పరమేశ్వరికి చెప్పింది—పరమేశ్వరి ఒక నిట్టూర్పు విడిచి 'మీ పెద్దనాన్నగారికి చెప్పి చూస్తాను—' అంది—

మాధవి కాలేజీ చదువు ప్రస్తావన వింటూనే భగ్గుమన్నాడు శివశాస్త్రి—

'మీరందరూ ఏమనుకుంటున్నారే! గుమస్తాని — మామూలు గుమస్తాని— ఇప్పటికే నా రక్తమాంసాలు పిండి మీ కప్పగిస్తున్నాను — నావల్ల కాదు— కన్యకూతుళ్ళకి దిక్కెలాగో అని నేను ఏడుస్తుంటే ఎవతినో తీసుకొచ్చి కాలేజీలో జేర్పించమంటావా?'

పరమేశ్వరి తలవంచుకు నిలబడింది. అవును—భర్త మాటలో మాత్రం అసత్యం ఏముంది? ఇప్పటికే ఆయన మోయలేని బరువు మోస్తున్నారు

'మాధవికి పెళ్ళిచేసి పంపేద్దాం!' పరమేశ్వరి వంక చూడకుండా అన్నాడు శివశాస్త్రి—

ఉలికిపడింది పరమేశ్వరి—

'మాధవికి పెళ్ళా? పెద్దది శ్యామలకి కాకుండా! — అయినా సంబంధం కుదిరిందా?'

'మాధవికి పెళ్ళి చేస్తేనే శ్యామలకి చెయ్యడానికి వీలవుతుంది—మాధవికి రాజాలాంటి సంబంధం చూశాను'—

చెవులప్పగించి తెల్లబోయి నిలబడింది పరమేశ్వరి—

'బోలెడంత ఆస్తిపరుడు — దబ్బపండులాంటి ఛాయ—మంచి గౌరవ కుటుంబం...'

తను వింటున్నది నిజమో వేళాకోళమో తెలీలేదు పరమేశ్వరికి—

'అతనంతట అతను చేసుకుంటానన్నాడు మన అందరి అదృష్టమూ—'

'ఎవరతను?'

'జగన్నాథం—నా ప్రాణ స్నేహితుడు...'

కెవ్వున కేకపెట్టింది పరమేశ్వరి —

'భగవంతుడా! అరవై నిండిన ఆ వృద్ధుడా?'

'ఆ! మొగవాళ్ళకి ముసలితనమేమిటే? ఆయుర్దాయం ఉంటే నిండా నూరేళ్ళా బ్రతుకుతారు—లేకపోతే పాతికేళ్ళకే చస్తారు — కాస్త వయసెక్కువయితే మించిపోయిందేముందీ?'

'మీ తర్క పాండిత్యం ప్రకటించుకోవటానికి మీ మాటలు చాలా బాగున్నాయి—కానీ, అనుభవించటానికి కాదు — పట్టుమని పదహారునిండని పిల్లను అరవైయేళ్ళవాడి చేతిలో పెట్టి లేనిపోని సిద్ధాంతాలతో దాని గొంతు కొయ్యకండి—'

'ఎవరిగొంతూ నేను కొయ్యను—మీరంతా కలిసి నా గొంతు కొయ్యండి — మాధవిని తనకిస్తే జగన్నాథం నాకు అయిదువేలు ఇస్తానన్నాడు—అది కట్నంగా ఇచ్చి శ్యామల పెళ్ళిచేద్దాం అనుకున్నాను —ఇంక రాధ మిగులుతుంది...'

'అబ్బబ్బా! ఆపండి — నేను వినలేకుండా ఉన్నాను—నాకు మాధవీ, శ్యామలా రాధా ముగ్గురూ కూతుళ్ళే! ఒక బిడ్డ జీవిత సమాధిపైన మరొకబిడ్డ జీవిత సౌధాన్ని నిర్మించనా? అంతటి కసాయితనమా?'

'అవును—ఇది కసాయితనం—మీరంతా చేరి నా రక్తమాంసాలు కొరుక్కుతినటం మాత్రం గోసాయితనం—నావల్లకాదు— ఇంక ఇంతమందిని పోషించలేను— కాలేజి చదువులు అసలు వీల్లేదు — పెళ్ళి చేసుకుంటె జగన్నాధాన్ని చేసుకోమని — లేకపోతే వెంటనే ఇంట్లోంచి పొమ్మను — జాగ్రత్త! అది పోకపోతే నేనే పోతాను— ఆ తరువాత మీరంతా తిందురుగాని — గడ్డి!—'

విసురుగా వెళ్ళిపోయాడు—

పరమేశ్వరి కుప్ప కూలిపోయింది—

మాధవి, పరమేశ్వరి దగ్గరగా వచ్చి కళ్ళు తుడిచింది—

'బాధపడకు పెద్దమ్మా పట్టుదల ఉండాలే కాని ఎలాగో ఒకలా సాధించలేకపోను — హెచ్.ఎస్.సి పాసయ్యాను కదా! ఏదైనా నర్సరీ స్కూల్లో టీచర్‌గా చేరి, నైట్ కాలేజీలో జేరి బి.ఎస్‌సి పాసవుతాను—'


సమాధానం చెప్పేందుకేంలేదు గనుక పరమేశ్వరి మాట్లాడలేదు — జగన్నాధాన్ని చేసుకోనందుకు మొదట్లో శివశాస్త్రి చిందులు తొక్కినా, మాధవి నర్సరీ స్కూల్లో టీచర్‌గాచేరి నెలతిరిగేసరికల్లా తనచేతికి వందరూపాయలిచ్చేపరికి కొంత శాంతించాడు—

అన్నట్లుగానే మాధవి నాలుగేళ్ళలో నైట్ కాలేజీలో చేరి బి.ఎస్.సి. డిగ్రీ సంపాదించుకుంది — శ్యామల చదువుకి స్వస్తి చెప్పేసి ఇంట్లో కూర్చుని అల్లికలూ, కుట్లూ వీటితో కాలం గడుపుతోంది—రాధ కాలేజి కెళ్ళివస్తోంది కాని ఆ అమ్మాయికి చదువుమీదకంటె కబుర్లమీదే శ్రద్ధ ఎక్కువ. అప్పుడప్పుడు పత్రికలకు వ్యాసాలు రాసి పంపి రచయిత్రిగా పేరుకూడా సంపాదించుకుంది.

చాలారోజులుగా తాళంపెట్టి ఉన్న వీధివైపు గదిని ఇంటివారు కడిగిస్తుంటే ఎవరో అద్దెకి రాబోతున్నారని ఊహించుకుని, ఆ రాబోయేవాళ్ళకోసం ఉత్సుకతతో ఎదురు చూడసాగారు శ్యామలా రాధా. మరో నాలుగురోజుల్లో మధు దిగాడు ఆ గదిలోకి సూట్‌కేస్, హోల్డాలూ, చెరో చేత్తో పట్టుకుని—

తనతో స్నేహం చేసుకునే ఆడవాళ్ళెవరూ లేకపోయేసరికి శ్యామల ఉత్సాహం చచ్చిపోయింది—ఆడా మొగా భేదంలేకుండా వినేవాళ్ళుంటే చాలు, వసపిట్టలా వాగే రాధ రెండు రోజుల్లోనే మధుతో మాటలు కలిపేసింది. పరమేశ్వరికి కూడా మధు పట్ల ఏదో వాత్సల్యభావమే కలిగింది— రోజూ న్యూస్‌పేపర్ అరువివ్వటం ద్వారా శివశాస్త్రితో కూడా స్నేహం చేసుకోగలిగాడు మధు.

(ఇంకా ఉంది)





"కథ 'నాయిక మొల్ల'లో వాణిశ్రీ.

చిత్రసమీక్ష :

కథానాయిక మొల్ల

దేవుడ్ని ప్రసన్నుడ్ని చేసుకోడానికి ఆరాధన సులభమార్గమని అందరూ అదే విధంగా ఆచరిస్తూ వుంటారు. ధిక్కరిస్తూ దేవుడ్ని జయించిన సంఘటనలు అరుదు. ఈ పద్ధతిలో కుమ్మరి మొల్ల కృతకృత్యురాలయింది. శ్రీ రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్‌వారి 'కథానాయిక మొల్ల' చిత్రంలో చూడగలుగుతాం.

అసలు మొల్ల దేవుడ్ని సంకీర్తించి తరించిందా? లేక తిరస్కరిస్తూనే అఖండ ప్రతిభావంతురాలయిందా అనే ప్రశ్న అలా వుంచి—నిర్మాతలు మొల్ల పాత్రను ఎంత రసభరితంగా మలిచారు అన్న విషయాన్ని తీసుకుంటే తిరస్కరణలో వున్న తియ్యదనం ఆరాధనలో వుండదని తప్పకుండా నమ్మవలసి వస్తుంది. మొల్ల కథను విప్లవాత్మకంగా, ఆ పాత్రను ఒక ఉద్యమ నాయకురాలిగా సృష్టించడం అపూర్వమైనది. ఈ సృష్టిలోనే కథ ఆద్యంతమూ ఉత్సాహంగాను, అత్యంతాకర్షణీయంగాను సాగిపోయింది.

ఇటువంటి వెంకటేశ్వరరావుగారి ఇంత మంచికథ చిత్రముగా రూపొందించడానికి ఇన్నేళ్ళు పట్టింది అంటే ఆశ్చర్యంగా వుంటుంది. అంతేకాదు, పద్మనాభం మొల్లకథను నిర్మించడం అతని ఉత్సాహాభిరుచికి కళాతృష్ణకి ఒక మంచి ఉదాహరణ. అతని కృషి ఎంతయినా ప్రశంసనీయం.

దర్శకుడుగా పద్మనాభం ఎంతబాగా రాణించారో తెలుసుకోడానికి ఉదాహరణగా ఏ చిన్న సన్నివేశం పట్టుకున్నా చాలు! కథని బిగిగా నడిపించడంలోను, సన్నివేశాలని రసభరితం చెయ్యడంలోను దర్శకుని చాతుర్యం కరతలామలకం!

మొల్ల ధిక్కరణలోనుంచి ఆరాధనలోకి మారే సంఘటన—దాని రూపకల్పన మరింత బలంగావుంటే చివరిసగం ఇంకా రక్తి కట్టి వుండేది. అలానే అంతంలో మొల్ల అంతర్ధానం కూడా అర్థవంతంగా వున్నట్టు తోచదు. మొత్తంమీద, ప్రేక్షకుడు—సాంఘిక, జానపద, పౌరాణిక, చారిత్రక అభిరుచుల్లో ఏ జాతికి చెందిన వాడయినా ఈ చిత్రాన్ని ఒకసారి తప్పక చూస్తాడని ఆశించవచ్చు. అన్ని రకాల ప్రేక్షకుల్ని సంతృప్తి పరచగల చిత్రీకరణ ఇందులో వుంది.

కథానాయికగా వాణిశ్రీ నటించిన ఈ చిత్రంలో పరిణతి నందుకున్నదని చెప్పొచ్చు. మొల్ల పాత్రలో వాణిశ్రీ, వాణిశ్రీ నటనలో మొల్ల ప్రేక్షకుల మనసుల్లో సుస్థిరంగా వుంటారు. ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షించే మరో పాత్ర తెనాలి రామకృష్ణ—పాత్ర చిన్నదయినా కథా వస్తువును బాగా సానపట్టింది. ఈ పాత్రలో పద్మనాభం మంచి రిలీఫ్ నందించారు. అలానే నాగభూషణం తనపాత్రని జనరంజకం చెయ్యగల్గారు. పాత్ర ప్రాముఖ్యతని ఉదాత్తతని నిలబెట్టిన గౌరవం గుమ్మడికి దక్కుతుంది. జ్యోతిలక్ష్మి నృత్యం విశేషాకర్షణగా వున్న ఈ చిత్రంలో గీతాంజలి, హేమలత, రాజ్‌బాబు, మిక్కిలినేని, హరనాథ్, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య మొదలైనవారు ముఖ్యపాత్రల్ని చక్కగా పోషించారు.

కోదండపాణి కథానుగుణమైన సంగీతాన్ని అద్భుతంగా చిత్రానికి వన్నె తెచ్చారు. నిర్మాత బి. పురుషోత్తం. విడుదల లక్ష్మీ ఫిలింస్.

— సికరాజు ●



"మా[illegible]"లో [illegible]

సేవాసదనంలో తలదాచుకున్న సరోజాదేవి

సరోజాదేవి రామారావుగార్లు ఒకర్నొకరు అన్యోన్యంగా ప్రేమించుకున్నారు పెండ్లి చేసుకోవాలనుకున్నారు కానీ విధి ఆమె జీవితంతో ఢీ కొంది. ఆమె తండ్రిని భగవంతుడు పొట్టన పెట్టుకున్నాడు ఆమెను ఆదుకోవలసిన అన్నయ్య అడ్రస్ లేకుండా పోయాడు తను ఎవర్నయితే ఆరాధించి పరిణయమాడదలచిందో, ఆ యింటి గుమ్మంలో అడుగు పెట్టబోయి, తన ప్రియుని మాతృశ్రీ తన శీలాన్ని శంకిస్తూ ఆడిన మాటలు శూలాల్లా గుచ్చుకున్నాయి. వీధిలోకి వచ్చింది ఏమీ చెయ్యలేక, బ్రతుకు దుర్భరమనిపించింది. బుర్ర ఆలోచనలతో వేడెక్కింది ఆత్మహత్య చేసుకోబోతుంటే, ఒక ఆపద్బాంధవుడు ఆమెను కాపాడాడు ఆమె (సరోజాదేవి) సేవాసదనంలో టీచరమ్మ అయింది. చిన్న పిల్లలతో ఆడుతూ పాడుతూ ఎలాగో తన మోడుపోయిన జీవితాన్ని గడుపుతూ వుంది ఒకరోజు సేవాసదనంలోని బాలబాలికలను చేరదీసి 'మీకొక మంచికథ చెప్తాను వింటారా' అని ప్రారంభించింది.

అనగనగా ఒక మహారాజు
అతనిపేరు ఉదయనుడు.
రూపంలో చంద్రుడు
గానంలో గంధర్వుడు
పిల్లలందరూ . అయితే యేం?
అనగనగా ఒక రాజకుమారి
ఆవిడపేరు వాసవదత్త
అందంలో అపరంజి బొమ్మ



'భలేపాప'లో బేబీరాణి

సినిమా

ఆమె మనసే పూలరెమ్మ

అని సరోజాదేవి పాడుతుంటే, ఆమె కళ్ళంట నీళ్ళు బొటబొట రాలసాగాయి. 'కట్' అన్నారు దర్శకుడు కామేశ్వరరావుగారు ఓకే అన్నారు ఎల్లప్ప ఈ సన్నివేశం భవానీ ఫిలింస్ 'మాయని మమత' చిత్రంలో హైలైటుగా అమరింది. శ్రీ బాపయ్యపంతులు, ఎన్ ఎల్ ఎన్. శాస్త్రి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్వద్ధామ సంగీత దర్శకునిగా పూర్ణా పిక్చర్స్ ద్వారా ఆంధ్రాలోను, ఉషా ఫిలింస్ ద్వారా నైజాంలోను విడుదలవుతుంది.

* * *

'కథానాయకుడు' చిత్రంలో నటి జయలలిత జామపండ్లు అమ్మింది. 'ఆస్తులు—అంతస్తులు'లో వ్యాంప్ విజయలలిత రేగుపండ్లనమ్మింది ఇప్పుడు 'సెక్సుబాంబ్ షెల్'గా వినుతి కెక్కిన డ్యాన్సరు జ్యోతిలక్ష్మి 'భలేపాప' చిత్రంలో [illegible]

* * *

శోభన్‌బాబు, రాజబాబు ఒక కంచంలో తిని, ఒక మంచంలో పడుకునేంతటి ఆప్తమిత్రులు ఇద్దరికీ పనీపాటా లేదు. ఒకరోజు రాజబాబు మార్కెట్టుకి వెళ్ళాడు ఒక కొట్లో మీనాకుమారిని చూశాడు. ఆమెను అరగంటసేపు అలా కళ్ళప్పగించి చూశాడు ఆమెను వెంబడించాడు ముక్కు, మొఖం తెలియని తన్ను ఎలా పరిచయం చేసుకోవాలో అని ఒక దమ్ముకొట్టాడు చిట్కా దొరికింది సరాసరి మీనాకుమారి ఇంట్లోకి వెళ్ళిపోయాడు ఏడుస్తూనే ఆమెను సమీపించాడు రాజబాబు ఎవరు? ఎందుకు ఏడుస్తున్నాడో ఆమెకు బోధపడలేదు. 'ఏం, ఎందుకు ఏడుస్తున్నావ్ ఎవరు నువ్వు?' అని ప్రశ్నించింది. 'మీ మామయ్య, అయ్యో ఎలా చెప్పను?' అని పెద్దగా ఏడ్వసాగాడు రాజబాబు 'ఎవరు, పెద్దమావయ్యగా, అలాగా, అంటే నువ్వు నా బావ వన్నమాట' 'అవునే. నిన్ను చిన్నప్పుడు పావడాతో చూశాను ఎంతగా మారిపోయావే' అంటూ మీనాకుమారిని తాకబోయాడు. 'అవును, బావా. నిన్ను కూడా నిక్కరుతో చూశావంటే సరేలే నిన్ను యిక్కడ్నుంచి యింక ఎందుకు పోనిస్తాను నాకు కాస్త సహాయంగా వుందువుగాని నాతోబాటు ఆవకాయ అమ్మి పెడుదువుగానిలే సరేనా, బావా' అంటూ రాజబాబును తన చీరె కొంగుతో ముడి వేసింది ఆమె స్పర్శకి రాజబాబు ఒళ్ళు సిగ్గుతో వణక సాగింది 'కట్' అన్నారు దర్శకుడు సుబ్రహ్మణ్యం. ఈ హాస్య ఘట్టం ఉషశ్రీ పిక్చర్స్ 'పసిడిమనసులు' చిత్రంలో కనిపిస్తుంది. పి. చిన్నపరెడ్డి ఎం ఎస్ సి నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'ఊర్వశి' శారద కథానాయిక. ఈ చిత్రం నవయుగా ద్వారా విడుదలవుతుంది.

* * *

'మనుషులు మారాలి' చిత్రవిజయంతో శోభన్‌బాబుకు మార్కెట్టు పెరిగింది. ప్రముఖ నిర్మాణసంస్థలు ఆయన్ను హీరోగా బుక్ చేశాయి ప్రస్తుతం శోభన్ ప్రొడ్యూసర్స్ కంబైన్స్ (ఈస్టుమన్ కలర్) భావనారాయణ, కన్నయ్య, శ్రీచిత్ర



'మూగప్రేమ'లో వాణిశ్రీ, విజయలలిత.

ఫిలిం క్రాఫ్ట్స్, విజేతా, భాస్కర్ పిక్చర్స్ నిర్మించనున్న చిత్రాల్లో కథానాయకుడిగా, నటిస్తారు.

*   *   *

గారెల గారడీతో హీరో అయిన బురిడీ

అది నడిబజారు. తోపుడు బండిని తోసుకుంటూ జ్యోతిలక్ష్మి వచ్చింది. వీధిలోని జనమంతా ఆమెను, ఆమె బండిని అదే పనిగా చూస్తూ వున్నారు ఆమె బండిలో రకరకాల పిండివంటలున్నాయని తెలిసింది జనం తన్నే చూస్తున్నట్టు జ్యోతిలక్ష్మి పసిగట్టింది ఇదే బేరానికి మంచి సమయం అనుకుంది.

ఓహో రండిరండి
సినిమా
నాణెమైన సరుకురా
చేరెడంత జిలేబిలు
పట్టిడేసి లడ్డూలు
కమ్మనైన కాజాలు
ఊరించే బుజ్జ బూరెలు

(అవి చాలకపోతే యింకా వున్నాయి రండి రండి—అంటూ అందర్నీ ఆకర్షించింది)

సిల్లిగారె లుండాయి
ఉల్లిగారె లుండాయి
పొంకాయలుండాయి—
యియన్ని తింటే మీ జాతకాలే మారిపోతాయి తెలుసా? నా దగ్గర కొన్నవాళ్ళ తడాకా చూసుకో!

ఊరిగాడు తిన్నాడు హీరో అయిపోనాడు
వెంకమ్మ తిన్నాది వెంకుశ్రీ అయినాది
నాకాడా తిన్నోళ్ళు నాయకులైపోనారు.

చూసారా బాబూ, ఇంకా అలా చూస్తారేం. రండి రండి వచ్చి బోణీ చెయ్యండి అంటూ తన దగ్గరున్న సరుకు నంతా అమ్మేసింది.

ఈ పసందయిన పిండివంటల పాటను కొసరాజు వ్రాయగా, ఎ.వి.ఎం.సుదర్శనం వేసిన సంగతులకు ఈశ్వరి పాడింది. ఈ పాట నటి వాసంతి నిర్మిస్తున్న 'భలేపాప' చిత్రంలో మిమ్మల్ని చక్కలిగింతలు పెడ్తుంది శ్రీ ఫిలింస్ విడుదల చేసే ఈ చిత్రం పదమూడు రీళ్ళు తయారైంది.

నవ్వు తెచ్చిన అదృష్టం

హీరో కృష్ణ చేతిలో కెమెరా పెట్టుకుని నిలబడి వుంటాడు కాస్సేపటికి విజయనిర్మల అక్కడికి వస్తుంది ఆమె రావడం, కృష్ణ కెమెరా 'క్లిక్' అనడం ఒక్కక్షణంలో జరిగిపోయింది కృష్ణ యొక్క దుడుకుతనానికి, కొంటెతనానికి విజయనిర్మల ఆశ్చర్యపడింది అతనిమీద విరుచుకు పడింది మర్యాదగా ఆ ఫిలిం యిలా యిచ్చెయ్యండి 'ఇచ్చెయ్యొచ్చు. కానీ యిందులో యింకా చాలా అందమైన పిట్టలు, చిలకలు ఫోటోలు వున్నాయి. దయచేసి ఒక్కరోజు టైం యివ్వండి. ఇచ్చేస్తాను' అంటాడు కృష్ణ ఆమె ఫక్కున నవ్వింది. ఇద్దరి నవ్వులు మనస్సులు కలిసాయి. అది పెండ్లి వరకు వచ్చింది. ఇద్దరూ హైదరాబాదుకు వెళ్ళారు. అక్కడి సుందర ప్రదేశాల్లో తమ యిష్టానుసారంగా సంచరించారు యుక్త వయస్సులోవున్న ప్రేమికులు గదా!

ఇద్దరూ కమ్మటి పాటను పాడారు.

విజయనిర్మల:

ఎవరన్నారు నువు మగవాడివని
నేనంటాను నా మగవాడివని
అవునంటావా? కాదంటావా?


కృష్ణ:

ఎవరన్నారు నిన్నాడదానివని
నేనంటాను నువు ఈడుదానివని
అవునంటావా? కాదంటావా?



'శీతాన్నాయికి మొల్ల'లో గీతాంజలి.

అంటూ వాదోపవాదాలు చేసుకుంటూ, కాలాన్ని వెళ్ళబుచ్చారు ఈ సంఘటన నిజంగా జరిగిందనుకునేరు సుమా. కాదు కాదు ఇలాంటి దృశ్యం జయలక్ష్మి ఆర్ట్సు 'తాళిబొట్టు' చిత్రంలో కనిపిస్తుంది. పై పాటను ఆచార్య ఆత్రేయ వ్రాయగా, మహదేవన్ సారథ్యంలో సుశీల, ఘంటసాలగార్లు పాడారు వెంకట్రామరాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మాధవరావు దర్శకుడు, పూర్ణ సంపిణీదారుట



'మాయని మమత' లో రమాప్రభ, త్యాగరాజు.

* * *


బృందావన్ గార్డెన్స్‌లో
కాంచన, నాగేశ్వరరావుల ఆటపాటలు

హీరోగా నాగేశ్వరరావుగారికి వయస్సు పెరిగేకొద్దీ పడుచుదనం + పసిడి అందం పోటీపడుతూ వుంది ఇటీవల శ్రీ అక్కినేని చాలా గ్లామరస్‌గా కనిపిస్తున్నారు హీరోగారికి చిత్రాల్లో నాయికలతోనే ఎక్కువ కార్యక్రమం వుండడం సహజం అందుకేమో గత వారం శ్రీ నాగేశ్వరరావు నటి కాంచనను, మరి కొంతమంది సుందరాంగనలను మైసూరు బృందావనం గార్డెన్స్‌కు తీసికెళ్ళారు ప్రకృతి రామణీయకతతో శోభిల్లే బృందావనం యొక్క అందాన్ని కాంచన, నాగేశ్వరరావుగార్లు వృథా చేస్తే ఎలా అందుకే ఇద్దరూ ఆట పాటల్లో తేలియాడారు


హల్లో ఇంజనీయర్
కం హియర్ మై డియర్—

అంటూ పిలిచి తలపుల పలుపు పాటలో కాంచన నాగేశ్వరరావులు తన్మయులయ్యారు ఈ శృంగార ఘట్టాన్ని దర్శకుడు శ్రీ సంజీవి రవీంద్రా ఆర్ట్సు పిక్చర్స్ 'ధర్మదాత' చిత్రానికిగాను ఛాయాగ్రాహకుడు శ్రీ వెంకటరత్నం సహాయ సహకారాలతో పంచరంగుల్లో చిత్రీకరించారు ! అక్కినేని ద్విపాత్రాభినయం చెయ్యడంలో అందెవేసిన చేయి అని మూడు సార్లు నిరూపించారు 'ఇద్దరు మిత్రులు', 'బుద్ధిమంతుడు', 'సిపాయి చిన్నయ్య', చిత్రాల్లో వైరుధ్య స్వభావాలు గల్గిన పాత్రలను సమర్థవంతంగా పోషించారు ఇప్పుడు 'ధర్మదాత'లో తండ్రి + కొడుకుగా అనితర సాధ్యమయిన నటనను చూపెట్టినట్టు చెప్తున్నారు ఈ పాత్రలను తమిళంలో శివాజీ గణేశన్ పోషించారు తండ్రీ కొడుకుల పాత్రల్లో గల వైవిధ్యాన్ని తన సహజనటనా వైదుష్యంతో అక్కినేని విశిష్టంగా ప్రతిఫలింప చేసారని తెలుస్తోంది.

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మిస్తున్న 'ధర్మదాత'కు పినిసెట్టి మాటలను, చలపతిరావు సంగీతాన్ని సమకూర్చారు లక్ష్మి ఫిలింస్ విడుదల చేసే ఈ చిత్రానికి వెంకటరత్నం ఛాయను, జి వి సుబ్బారావు శిల్పాన్ని, కె ఎస్ రెడ్డి నృత్యాన్ని నిర్వహించారు అక్కినేని సంజీవి నిర్దేశకత్వంలో తయారయ్యే ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, నాగభూషణం



'తాళిబొట్టు'లో విజయనిర్మల, కృష్ణ



'పెళ్ళిసంబంధం'లో వాణిశ్రీ, కృష్ణ.

పద్మనాభం, రేలంగి, కాంచన, గీతాంజలి, విజయలలిత, అనిత, ఝాన్సీ, అల్లురామలింగయ్య మరియు 'షావుకారు' జానకి ధరించారు

* * *

'మంచి కుటుంబం', 'మంచి మిత్రులు' లాంటి మంచి చిత్రాలను నిర్మించి, మీ అభిమానాన్ని చూరగొన్న మధుపిక్చర్స్ మరలా మీకొక మంచి నీతి

సినిమా

దాయకమయిన సాంఘిక చిత్రాన్ని చూపించనున్నారు ఈ చిత్రాన్ని 'బుద్ధిమంతుడు' ఫేం శ్రీ బాపు డైరెక్టు చేస్తారు మాటలను శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ, సంగీతాన్ని కోదండపాణి నిర్వహిస్తారు శ్రీ పి మల్లికార్జునరావు నిర్మించే యీ చిత్రంలోని

సినిమా డైరీ

● శ్రీ వి బి రాజేంద్రప్రసాద్ నిర్మించనున్న "దసరాబుల్లోడు" చిత్రంలో నాయికపాత్రను వాణిశ్రీ ధరిస్తుంది నాయకుడు శ్రీ నాగేశ్వరరావు

● శ్రీ చలం సమర్పించనున్న రెండవచిత్రానికి "మట్టిలో మాణిక్యం" అని పేరుపెట్టారు మార్చిమొదటి వారంలో షూటింగు ప్రారంభమవుతుంది

● శ్రీ నాగేశ్వరరావు వెంకటేశ్వరయూనివర్సిటీకి, మైసూరు యూనివర్శిటీకి రు 25వేలు + రు 25వేలు విరాళంగా యిచ్చినారు చెక్ ప్రెజెంటేషన్ సభలు తిరుపతి, బెంగుళూరులలో వైభవంగా జరిగాయి

● కె జి ఆర్ పిక్చర్స్ షూటింగు వాహినీలో ఫిబ్రవరి 20 నుండి 28 వరకు జరిగింది శ్రీ విఠలాచార్య దర్శకత్వంలో ఎన్ టి రామారావు, దేవిక, సత్యనారాయణ, బాలకృష్ణ, మీనాకుమారి నటించారు

● రవిచిత్ర "పగసాధిస్తా", నశీం ఎంటర్‌ప్రయిజ్ "మూగప్రేమ" షూటింగులు గోల్డెన్‌లో ఫిబ్రవరి ఆఖరి వారంలో జరిగాయి

● శ్రీ పద్మాలయా నిర్మిస్తున్న "అగ్నిపరీక్ష"తో నర్తకి విజయలక్ష్మి ఒకనృత్యాన్ని చేసింది హీరో కృష్ణ తమ్ముడు ఒక ప్రముఖపాత్రను పోషిస్తున్నారు ఈ చిత్రం ప్రసాద్‌లో షూటింగు జరుపుకుంటూంది

● అన్నపూర్ణా పిక్చర్స్ "జైజవాన్" చిత్రం నవయుగా ద్వారా ఫిబ్రవరి 26న విడుదల అయింది శ్రీ మధుసూదనరావు నిర్మించిన యీ చిత్రాన్ని శ్రీ యోగానంద్ డైరెక్టు చేసారు

● నటి వాసంతి నిర్మిస్తున్న "భలేపాప" చిత్రాన్ని శ్రీ కె ఎస్ ప్రకాశరావు డైరెక్టు చేస్తున్నారు

ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, షావుకారు జానకి, నాగభూషణం ధరిస్తారు షూటింగు ఏప్రిల్‌లో ప్రారంభమై జూన్‌కు పూర్తికాగలదని తెలుస్తూంది.

ఆటతో ఆకట్టుకున్న అబల

ప్రసాద్ స్టుడియోలో 30 వేల రూపాయలు వెచ్చించి, శ్రీ వెంకటేశ్వరరావు, రాఘవలు డెన్ సెట్టు వేసారు. ఈ సెట్టు చాలా బాగుంది సహజంగానూ వుంది నిజమయిన డెన్ అనిపించింది. 'డెన్' లోపలికి అడుగెట్టాము 'డెన్'కు నాలుగు ప్రక్కలా ద్వారాలు, ఒక్కొక్క ద్వారం వద్ద అజాను బాహులయిన ముసుగు మనుషులు భయంకరంగా నిలబడి వున్నారు వాళ్ళను కళ్ళప్పగించి చూస్తున్న నాకు ఒక ఆరడుగుల విగ్రహం నన్ను సమీపిస్తున్నట్టుగా అగుపించింది కానీ ఆ విగ్రహం అల్లంత దూరంలో ఆగిపోయింది ఆ వ్యక్తి వచ్చి రాగానే ఒక కుర్చీలో కూలబడ్డాడు చేతిలో సూటు కేసును టేబిలుమీద పడేసాడు అతను వచ్చి కూర్చున్నాడో లేదో ఒక అందమయిన సుందరాంగి తన అందాన్ని అతనికి అర్పితం చేద్దామనుకుని అతన్ని తాకబోయింది. అతగాడు విదిలించాడు ఆమె వూరుకుందా? చూసుకో నా తడాఖా అంటూ ఆడసాగింది పాటలేని ఆట రక్తిగట్టదు గదా? అందుకే ఆటకు పాట జోడించింది.

'జానీ జింజర్ స్పైరా సర్దార్
వారే వారే బలే హుషార్
రాయిరాయి రాసుకుంటే నిప్పు పుడతదీ
చేయిచేయి కలుపుకుంటే
డబ్బొచ్చిపుడతదీ
నిప్పుకుగాలికి యిపుడు నేస్తమయినదీ
ఇక చూస్కో నా రాజా మజాగుంటదీ'

అంటూ వలపువర్షాన్ని కురిపించింది ఈ జోరయిన హుషారయిన, సన్నివేశం 'జగజ్జెట్టీలు' చిత్రంలో కనిపిస్తుంది. ఆ ఆజానుబాహువు మరెవ్వరో కాదు. ప్రభాకరరెడ్డిగారే ఆ జవ్వని, నవమోహిని ఎవరో తెలుసా? విజయలలితే శ్రీ ఎస్వీ రంగరావు, ముఖ్యపాత్రను


తప్పక చూడండి!

ప్రగతి పిక్చర్స్.....చిత్రం...

విధివిలాసం

దర్శకత్వం: చాణక్య * నిర్మాత: సి.వి. ఆర్. ప్రసాద్

సంగీతం: మాస్టర్ వేణు



ఆంధ్ర
విజయా కంబైన్స్
నైజాం
మారుతేశ్వరరావు & కంపెనీ

సినిమా

ధరిస్తున్న 'జగజ్జెట్టీలు' చిత్రానికి పందనరావు దర్శకుడు మాటలను పిని సెట్టి వ్రాసారు ఛాయను కన్నప్ప, సంగీతాన్ని కోదండపాణి నిర్వహిస్తున్నారు శోభన్‌బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలోని సహాయపాత్రలను గుమ్మడి, రాజబాబు, కె. వి చలం, రేణుక, స్నేహప్రభ, మాలతి పోషిస్తున్నారు వాణిశ్రీ నాయికగా నటిస్తున్న ఈ క్రియం ఫిల్మ్ లక్ష్మీఫిలింస్ ద్వారా విడుదలవుతుంది

నటుడయిన నిర్మాత

ఫల్గుణా అధినేతల్లో ఒకరయిన శ్రీ ఏకామ్రేశ్వరరావు 'జగజ్జెట్టీలు' లో ఒక ప్రముఖపాత్రను ధరించారు అయన్ని మేకప్‌లోచూచి ఆశ్చర్యపోయాను చక్కటి పర్సనాలిటీ, మంచి వాచికం, హుషారయిన నటన ఆయనలో చూడగలిగాను. వెండితెరకు పనికివచ్చే (నటుడిగా) క్వాలిఫికెషన్సు శ్రీ ఏకామ్రేశ్వరరావుకు వున్నాయనే అనిపించింది ముమ్ముందు నటుడిగాకూడా రాణించగలడనే నమ్మకం కూడా యేర్పడింది

ఎందుకీ ఆడజన్మ ?

సిరిసంపదలతో తులతూగే మాలతి, నాగభూషణంగార్ల జ్యేష్ట పుత్రికయే జమున రెండవకుమార్తె గీతాంజలి మొదటమ్మాయి సహనానికి, శాంతికి, భక్తికి ప్రతిరూపమయితే రెండవ అమ్మాయి మొండితనానికి, పెంకెతనానికి



'తల్లి బొట్టు'లో కృష్ణంరాజు, విజయలలిత.

మీకు తెలుసా?

నటీ, నర్తకి రాగిణికి నాలుగేళ్ళ కుమార్తె వుంది ఈ నాలుగేండ్ల అమ్మాయి 'శాకుంతలం' నృత్యనాటికలో భరతునిగా అభినయిస్తున్నదట

ప్రముఖ గాయకి ఎల్ ఆర్ ఈశ్వరి అసలు పేరు టి. ఎల్ రాజేశ్వరి ఎం ఎస్ రాజేశ్వరి అనబడే మరొక గాయకి వుండడం వల్ల చాలా మంది కన్ఫ్యూజ్ అయ్యేవారట అందుకే టి ఎల్ రాజేశ్వరికి శ్రీ ఏ పి నాగరాజన్ ఈశ్వరి అనే పేరు పెట్టారట.

హాస్యనటుడు రాజబాబు 'మానాన్న నిర్దోషి' చిత్రంలో నటించడంతో వంద చిత్రాలు పూర్తయినాయి.

నటి భారతి స్కూలు + కాలేజి గేమ్సులో ప్రథమంగ వుండేదట ఈమె ఎక్కువగా అభిమానించే ఆట క్రికెట్టు

ఆడంబరానికి మారుపేరు అనే చెప్పాలి. తన కుమార్తెను వివాహమాడిన వ్యక్తిని తన యింట్లోనే వుండమంటాడు నాగభూషణం అలా అయిన అనర్థానికి కారణం తన అల్లుడి దారిద్ర్యమే తన కూతురు కష్టపడటం ఏ తండ్రికి నచ్చుతుంది చెప్పండి అందుకే అమ్మాయిని తనయింట్లోనే పెట్టుకుంటాడు ఒకరోజు జమున పేరంటాలకు వెళ్తుంది. అక్కడ గుమిగూడిన అమ్మలక్కలు తలకొకమాట కటువుగా అనడంతో పాపం జమున మనస్సు చివుక్కుమంది. ఇంట్లోకెళ్ళి భోరున ఏడ్చింది — ఆరోజు నాగభూషణం వూర్లోలేడు తల్లి మాలతి తనకూతురు పడుతున్న బాధను చూడ లేకపోయింది జమున తన తల్లిదండ్రులకు తను ఎంతగా నొచ్చుకుందో తెలుసా?

తన కోసమని
తన హాయికని
నా బాధను నేనే
ఎన్నాళ్ళు అని
ఎలాగనని

ఇలా మోసుకోనా?

అంటూ బాధపడ పోంది.' ఈ పాటను దేవులపల్లి కృష్ణశాస్త్రి వ్రాసారు దర్శకుడు అయ్యన్‌మూర్తి 'ఆడజన్మ' కు గాను వాహినీలో చిత్రీకరించారు

'ఆడజన్మ' చిత్రాన్ని ఒకప్పుడు సేలం మోడరన్ థియేటర్సువారు నిర్మించారు ఆ చిత్రం బహుళ ప్రజాదరణ పొందింది. అదే కథను యిప్పుడు విజయలక్ష్మీమూవీస్ నిర్మిస్తున్నారు ఈ చిత్రం యొక్క షూటింగు ఫిబవరి 23 న వాహినిలో ప్రారంభమైంది శ్రీ నాగిరెడ్డి స్విచ్ ఆన్‌చేసారు శ్రీ ఎన్ టి రామారావు క్లాప్ కొట్టారు శ్రీ జి వి ఎస్ రాజు నిర్మిస్తున్న 'ఆడజన్మ'కు మాటలను భమిడిపాటి, సంగీతాన్ని వేణు, శిల్పాన్ని చలం, ఛాయను కన్నప్ప, సహకార దర్శకత్వాన్ని దుర్గా నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు ముఖ్య పాత్రలను జమున, హరనాథ్, నాగభూషణం, గీతాంజలి, రాజబాబు, చంద్ర మోహన్, విజయలలిత, మాలతి, సత్యనారాయణ నాగయ్య, రామలింగయ్యలు ధరిస్తున్నారు

* * *

'నిండు హృదయాలు' నిర్మించిన శ్రీ జగన్నాథరావు అతి త్వరలో 'నిండు దంపతులు' అనేడి చిత్రాన్ని నిర్మించే ప్రయత్నాల్లో వున్నట్లు తెలుస్తోంది ఈ చిత్రానికి శ్రీ కె విశ్వనాథ్ నిర్దేశకుడు ప్రధాన పాత్ర ను రామారావు ధరిస్తారు

* * *

నటి జయంతికి తే 27–2–70 మధ్యాహ్నం 12 గంటలకి మదరాసులోని మైలాపూర్‌లో ఉన్న ఇసబెల్లా ఆస్పత్రిలో మగశిశువు కలిగాడు పుట్టినప్పుడు బిడ్డబరువు 8 పౌన్లు 6 ఔన్సులు

* * *

డాక్టరు గరికపాటి రాజారావు స్మారక నాటక కళాపరిషత్తు శ్రీ డి వై సంపత్‌కుమార్ అధ్యక్షతన జరిగింది అఖిలభారత స్థాయిలో నాటక, నాటిక, లలిత సంగీతపోటీలు మే 5, 6, 7 తేదీల్లో విజయనగరంలో నిర్వహించడానికి నిర్ణయించారు వివరాలకి కార్యదర్శి, డాక్టరు రాజారావు స్మారక కళాపరిషత్తు విజయనగరం–2కి రాయవచ్చు

—శ్రీనివాస్

అవీ-ఇవీ ..

ఆంధ్రమహిళ వార్షికోత్సవం

డా॥ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆధిపత్యంలో విస్తృత పథకాలతో ప్రశంసనీయమైన కృషిచేస్తున్న సంస్థ 'ఆంధ్ర మహిళా సభ' ఆరోగ్యము, విద్య, సాంఘిక సంక్షేమ కార్యకలాపాల్లో ఆంధ్రమహిళకు అగ్రస్థానం వుంది ఈ సంస్థ 33వ వార్షికోత్సవ సందర్భంగా మద్రాసులో ఎక్స్‌రేబ్లాకుకు కేంద్ర మంత్రి శ్రీ బి యస్ మూర్తి శంకుస్థాపన చేశారు శ్రీ పి నాచిముత్తు గౌండర్ జ్ఞాపకార్థంగా ఆకుపేషనల్ థెరపీ బ్లాకును డా॥ చింతామణి దేశ్‌ముఖ్ ఆవిష్కరించారు

పిల్లల వార్డుకు డా॥ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ శంకుస్థాపన చేశారు మెడికల్ సెంటర్‌ని మద్రాసుమంత్రి శ్రీ వి ఆర్ నెడుంచెజియన్ ఆవిష్కరించారు డా॥ శ్రీమతి విశాలాక్షి నెడుంచెజియన్ కొత్త లేబర్ ఎక్స్‌టెన్షన్ వార్డుకి ప్రారంభోత్సవం చేస్తూ శిక్షణపొందిన నర్సుల 'కేపింగ్' ఉత్సవంలో పాల్గొన్నారు ఎక్స్‌రే బ్లాకు నిర్మాణానికి మద్రాసు లయన్స్ క్లబ్‌వారు, పిల్లల వార్డు నిర్మాణానికి శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు భూరి విరాళాలను అందజేశారు 'ఆంధ్రమహిళ' డా॥ శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ సంస్థ కార్యకలాపాలను వివరిస్తూ మద్రాసు, హైదరాబాద్, మెహబూబ్ నగర్, సంగారెడ్డి కేంద్రాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలని విశదీకరించారు

శ్రీమతి విశాలాక్షి నెడుంచెజియన్, శ్రీయుతులు బి యస్ మూర్తి, నెడుంచెజియన్, రేబాల లక్ష్మీనరసారెడ్డి గారలు ఉత్తమ సాంప్రదాయము ఆశయాలుగల ఆంధ్రమహిళ కృషిని ప్రశంసిస్తూ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవని కొనియాడారు. —సితరాజు

ఉగాది కల్చరల్ అకాడెమీ

మద్రాసులోని ఉగాది కల్చరల్ అకాడమీ వారు సంక్రాంతి వేడుకలు రెండు రోజులపాటు ఉత్సాహంగా జరుపుకున్నారు వైణిక సార్వభౌముడు శ్రీ చిట్టిబాబు వీణాకచేరి ఈ కార్యక్రమానికి విశేషాకర్షణ శ్రీమతి పి లీల గానకచేరి, సీతా రామాంజనేయ భాగవతార్‌గారి 'సీతా కల్యాణం' హరికథ కార్యక్రమాన్ని మరింతప్రాధ్యాంగమం చేశాయి

*　*　*

ఉజ్జయినిలో ఆంధ్రులు 14 వ తేదీన సంక్రాంతి వేడుకలని వైభవంగా జరుపుకున్నారు వీటిలో ముఖ్య అతిథి డా॥ భగవత్‌చరణ ఉపాధ్యాయ ఉపన్యాసాలు, పాటలు, నాటక ప్రదర్శనలు జరిగాయి

*　*　*

భిలాయ్‌లోని ఎం వి ఎస్ రావు మెమోరియల్ స్కూల్‌వారు రిపబ్లిక్ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. (ఒ వి)

*　*　*

దక్షిణభారత నటీనటసమాఖ్య నిన్న(14 2 70) సాయంత్రం "ఊర్వశి" బహుమతి గ్రహీత శ్రీమతి శారదకు, ఆమె భర్త ప్రముఖ సినీ నిర్మాత, నటుడు అయిన శ్రీ చలంకు ఘనమైన సన్మానం చేసింది (ఒ వి)

*　*　*

తారకా ఆర నైజర్స్ వారు 'ఉగాది'పై 'వచన కవిత'ల పోటీకి రెండు అరటావు (8 12) పేజీలలో ఒకేవైపున వ్రాసి ఫిబ్రవరి 15 వ తేదీలోగా కవితలను ఈ క్రింది చిరునామాకు పంపవలసిందిగా కోరుతున్నారు

సాహిత్య కార్యదర్శి, కేరాఫ్ తారకా ఆర్ట్స్
నైజర్స్, 1—8—43, చిక్కడపల్లి,
హైదరాబాదు—20 ●

ఉత్తరాలు


(4వ పేజీ తరువాయి)

ఈ కట్నాల కానుకల, కాలంలో ఆడపిల్ల జీవితము ఏ విధంగా ఉంటుందో అనుభవపూర్వకంగా, వాస్తవానికి తగట్లుగా రచయిత్రి కె గౌరీ సుందరిగారి కథపేరు "తీరనిబాధ" కంటె "తీరని కోరిక" అని పెట్టిన బాగుండును

ప్రస్తుత కాలంలో నిజంగా అటువంటి అత్తగారు,ఆవిడ కొంగు పట్టుక తిరిగేకుమార రత్నము, (లు) ఈ రోజుల్లో కొల్లలుగా ఉన్నారు తనకు అరడజను మంది పిల్లలైనా తల్లి మాట జవదాటక భార్య అంటె "ఇంటి కక్క"గా భావించే అత్త మామలు, వారి జ్ఞానములేని కుమారత్నములు, నిజంగా వచ్చినసంసారములో నిప్పులు పోయటానికి గాక మరిదేనికి?

ఎన్ని వ్యాసాలు, కథలు వ్రాసినా, చదివినా ఈ "తీరని బాధ" ప్రతి స్త్రీకి ఉండవలసిందేనా? ఇందుకేనా స్త్రీ పుట్టింది? దీనికి జవాబు లేదు. ఇది "తీరని కోరికే" విజయ క మూర్తి,(కానూర) ●





సూళ్ళూరుపేట ప్రకృతి నాటక కళా పరిషత్ అయిదు రోజులపాటు జరుపుకున్న సాంస్కృతి కోత్సవాల సందర్భంగా తొలిరోజున పరిషత్‌ని ప్రారంభించిన శ్రీ రామారావు ఉపన్యసిస్తున్నారు. ముగింపు రోజున కుమారి చంద్రకళ, శ్రీ ఆదుర్తి సుబ్బారావు, శ్రీ సి ఎస్. రావు ఆశీనులై ఉన్నారు శ్రీ టి. వి. రాజు ఉపన్యసిస్తున్నారు.

పుస్తకాలు

రెండు నవలలు

(1) గద్వాలచీర 168 పేజీలు (2) మేఘాల మేలిముసుగు 157 పేజీలు ఒక్కొక్కటి రెండేసి రూపాయలు. ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కో, మద్రాసు, మచిలీపట్నం, సికిందరాబాదు

రెండూ ఎమెస్కో నవలలే మొదటిది ప్రసిద్ధ కథకుడు శ్రీ నల్లా రంగనాధరావుగారిది రెండవది— పాఠకుల మనస్సు దోచుకొన్న శ్రీమతి మాలతీ చందూర్ రచన. కథావస్తువుల్లో చెప్పతగ్గ పోలికలూ వ్యత్యాసాలూ కొన్నికొన్ని ఉండటంచేత రెండింటినీ జంటగా పరిశీలించడం ఉచితమనిపిస్తుంది

రంగనాధరావు నవలకి రంగం హైదరాబాదు. మాలతీ చందూర్ నవలకి రంగస్థలి మదరాసు

టీచరమ్మ మరణం అరుగాగిలో సంచలనం కలిగిస్తే, గుమ్మంలో సారథి అడుగుపెట్టినప్పటి నుంచీ సోమసుందరం కుటుంబంలో ఉన్న శాంతి గమ్మున ఆగిపోతుంది రెండు నవలలకూ చెప్పుకోతగ్గ పోలిక ఇది

గద్వాలచీర వెనక బోలెడంత కథ ఉండగా, మేఘాల మేలిముసుగులో వస్తువు పాళ్ళు తగ్గిపోవటం ఒకవిధంగా ఆశాభంగం

శ్రీమతి చందూర్ మొదటి ఎమెస్కో నవల 'లావణ్య'లో వస్తు, ఒడుపూ పాఠకలోకానికి ఎంతో ఉత్సాహాన్ని కూర్చింది దాన్నిబట్టి చూస్తే, ఇప్పుడీ నవలలో పకడ మరీ హీనంగా కనిపిస్తుంది అంతే ఇందులో కథావస్తువూ పాత్రలూ కొంత, వరకు కారణమని చెప్పాలి

గద్వాలచీరలో ఈనాటి పాఠకులకు కావలసిన హంగులన్నీ సమపాళ్లలో మిశ్రమమై వున్నాయి అందుకే అందరికీ నచ్చుతుంది అయితే—ఈ నవల చదివాక ఏ ఇల్లాలూ గద్వాలచీర కావాలని, మాత్రం అడగదు కారణం?—

మాలతీ చందూరు నవలలో మదరాసు వాతావరణం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది కానీ, నల్లావారి నవలలో—కథకు సంబంధించిన ధోరణే ఎక్కువ కనుక— హైదరాబాదును అంత స్పష్టంగా మనం చూడలేం

ఆహ్లాదం, ఆనందం కలిగించే ఈ చక్కటి నవలలు రెండూ తెలుగువారి ఆదరణ తప్పక పొందుతాయి.

హాట్ హోం

ఎమెస్కో నవల 176 పేజీలు రచన శ్రీ కార్వారి వెల రు 2 ప్రచురణ యం. శేషాచలం అండ్ కో, మద్రాసు— మచిలీపట్నం— సికింద్రాబాదు

లోగడ శ్రీమతి రంగనాయకమ్మ రచన 'స్వీట్ హోం' చదివాం ఇప్పుడీ 'హాట్ హోం' అలాంటిదే. అది స్వీటు, ఇది హాటు ఈ 'హాట్' తయారీలో రచయిత అసలు నవలా రచయిత్రిని అనుసరించారని వేరే చెప్పాలేమిటి?— ఇది మగవారి వంట అయినా తాళింపులు ఘాటుగానే వున్నాయి

బుచ్చిని విమలని రంగనాయకమ్మ పరిచయం చేస్తే, ఆనందరావుని రాధని కార్వారి ప్రవేశ పెట్టారు రచయిత్రి కూర్చింది 'స్వీట్ హోం' అయితే, ఈ రచయిత చేసిన అనుకరణం 'స్వర్గ ధామ్' ఇవి బాగా అగుపించే తేడాలు

పోతే— రెండింటి ప్లాటు తీసుకున్నా పోలికలు కావలసినన్ని. పోలికలూ తేడాలు ఎన్ని ఉన్నా స్వీట్ స్వీటే, హాట్ హాటే అనే సంతృప్తి పాఠకులకు మిగులుతుంది.

రచయిత్రుల రచనలకు తెలుగు దేశంలో ఈనాడు ఎంతటి ప్రభావం వుందో ఇట్టే తెలుసుకో వచ్చు ఏ రచయిత్రి రచనకి మార్కెట్టులో గిరాకి ఉందో మాచనగా తెలుస్తూనే వుంటుంది అటు వంటప్పుడు అసలు రచనకి నకళ్లు బయల్దేరడం లోకసహజమే.

ఇటీవలనే 'స్వీట్ హోం' రెండోభాగం వెలువడింది మరి— 'హాట్ హోం' పాఠకులు కూడా మూడో భాగం కోసం ఎదురు చూస్తారేమో [illegible]?

పన్నెండు సంపుటాలలో మహామాయ మజిలీలు!

రచన శ్రీ [illegible] (పన్నెండు ఒక్కొక్క) సంపుటి 200 పేజీలు. రెండేసి రూపాయలు. ప్రచురణ: జయంతి పబ్లికేషన్స్, గవర్నర్‌పేట రోడ్, విజయవాడ—2

కథలంటే చెవి కోసుకునే లక్షణం అనాదిగాంచీ మానవుడ్ని ఆవరించుకుని వుంది అందులోనూ దేవుళ్లూ దెయ్యాలూ, మంత్రాలూ తంత్రాలూ భూత ప్రేత పిశాచాలూ లాంటి మానవాతీత శక్తుల్ని గురించి అనంతంగా చెప్పే కథలు తరం తరంగా వస్తున్నాయి. వీటనే జానపదమంటున్నాం.

బేతాళ, కథాసరిత్సాగరం, కాశీమజిలీలు వంటి కథా సాహిత్యంలో ఇలాంటి శక్తులు కోకొల్లలుగా నిండి వున్నాయి.

ఈ రకం కథలూ గాథలూ చెప్పుకుపోతు వుంటే సేవా శ్రోతలు రెప్పవాల్చకుండా వింటూనే



ఫిబ్రవరి 2న బందరు నాటక కళాపరిషత్ వారు, వృద్ధ రంగస్థల నటుడు శ్రీ కత్తా అప్పయ్యకు, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుద్వారా సన్మానం జరిపినప్పటి చిత్రం

వుంటారు అంటే— వీటి నెవరైనా నవ్వుతున్నారా?— అనే సంశయం కథకుడికి కలగనే కూడదు కథకుడికే ఈ ప్రశ్న కలిగితే శ్రోతల ఆసక్తి చప్పగా చల్లారి పూరుకుంటుంది

ఇప్పుడీ కథారచయిత మనస్సులో అటువంటి జంకే కనబడుతూంది హేతుబద్ధమైన అభ్యుదయం వైపు నడక సాగించాలనే ప్రబల యత్నంలో పొందిన మూఢాచార మౌఢ్యాలను తప్పించుకోలేక పోయారు

మొత్తం సంపుటాలన్నింటిలో మూలాధారమయిన ప్రధాన కథ ఇది—

అనగనగా ఒక మహారాజు కిద్దరు కొడుకులు— వేంకటపతి, రమాపతి రాజు తదనంతరం వేంకటపతి పట్టాభిషిక్తుడయ్యాడు రమాపతి అరణ్యాలను వేటాడుకుంటూ అమరావతీనగరం చేరుకున్నాడు రమాదేవి అనే భక్తురాలూ అతడూ పరస్పరం ప్రేమించుకుంటారు ఇదర్శనీ శివశాంకరీ దీక్షా పరురాలు మహాదేవి శపిస్తుంది శాప విమోచన కోసం ఉభయులూ తీర్థయాత్రలు చేసి రావాలి ఇది ప్రారంభం

ఇద్దరికీ తోడు అంజి—ఒక బంటూ, నంది వాహనం అంతా మజిలీలు చేసుకుంటూ వెళతారు దోవలో అంజి అడగటం, రమాదేవి శివుణ్ణి మూడో కంటితో చూసి కథలు కథలుగా జవాబు చెప్పడం చిట్ట చివరి మజిలీ కథ శ్రీపురం సత్రాధికారి చెబుతాడు శివరాత్రి

పుస్తకాలు

వాడు శ్రీశైలంలో శాపవిముక్తి కాగా, రమాపతి రమాదేవి ఒకటవుతారు

ఈవిధంగా పన్నెండు సంపుటాలు—44 మజిలీలలో నడిచిన ఈ మహాకాయ కథలు చక్కటి శైలిలో, కొత్త బాణీలో ఏక బిగిని చదువుకు పోవటానికి చాలా బాగున్నాయి

దేవలోకంలో అప్సరసల విప్లవం—ఆదిశేషు నెత్తికెక్కిన కప్పనోటిలో గిలగిల తన్నుకుంటున్న గరుత్మంతుడి గాథ— దేవుడు లేని గుడి— గండుపిల్లి చెవి పట్టుకు లాక్కుపోతున్న ఎలకపిల్ల బ్రహ్మదేవుడికే తెలియకుండా పుట్టి పెరిగిన అమ్మాయి—పులితోక కరిచిన మేకపిల్ల— బేతాళుణ్ని పీడించిన పసివాడు— ఇలాంటి చిత్రాతి చిత్రమైన కథలు ఎవరి నాకర్షించవు? ఎందుకు ఆకట్టవు?—పాఠకుల దృష్టిలో ఈ నూతన కథా సృష్టి ఒక విప్లవమే అనిపించవచ్చు

సినిమా రంగానికి పనికివచ్చే లక్షణాలూ హంగులూ ప్రతి సంపుటిలోనూ స్ఫురిస్తాయి జానికి, ఆ పరిశ్రమకు అనుకూలంగా జానపద కథలను మలచటమే రచయిత ముఖ్యోద్దేశం

ఇటువంటి గొప్ప ఉద్యమాన్ని తలపెట్టిన రచయితకూ, ప్రకాశకులకూ మా అభినందనలు

—శివకుమారి



గుంటూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన జరిగిన లేడీస్ నైట్ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీమతి జమునారమణారావు ప్రసంగిస్తున్న దృశ్యం. కుడిపక్కన ఉన్నవారు శ్రీమతి సుశీలామహంతి, ఎడమవైపున శ్రీమతి రామకుమారి.

వీరేశలింగ కవి రచనలు

(1) హాస్య సంజీవని — పాకెట్ సైజు 216 పుటలు, వెల 2 రూ ప్రకాశకులు యం శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు

గతశతాబ్దం చివరపాదంలో తెలుగు దేశంలో వుండే సాంఘిక దురాచారాలనూ, అన్యాయాలనూ అరికట్టడానికి శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులు గారు 'హాస్యసంజీవని' లో కొన్ని ప్రహసనాలు ప్రకటించారు వాటిలో 'బ్రాహ్మ వివాహము, వ్యవహారధర్మ బోధిని, అపూర్వ బ్రహ్మచర్య ప్రహసనము, మహారణ్యపురాధిపత్యము' అనేవి యిందులో ఉన్నవి సంఘంలో అవినీతీ, దురాచారాలూ, వ్యభిచారం, మోసం, లంచగొండితనం ఎంత విస్తరించి వున్నదీ యీ ప్రహసనాలు వ్యక్తం చేస్తున్నవి ఇవి ఆకాలంలో ఎంతో సంచలనం కలిగించి, పంతులుగారికి గొప్ప కీర్తినీ, వారి ఉద్యమానికి గొప్ప ప్రచారాన్నీ కలిగించాయి.

(2) సత్యరాజా పూర్వ దేశయాత్రలు—క్రౌను సైజు 156 పుటలు, వెల రు 2—50 ప్రకాశకులు యం శేషాచలం అండ్ కో, మచిలీపట్నం మద్రాసు, సికింద్రాబాదు

ఆంగ్లంలో సుప్రసిద్ధ రచయిత స్విఫ్టు రచించిన గలివర్స్ ట్రావెల్స్ ఆంగ్ల సమాజంలోని రాజకీయ వేత్తల కుతంత్రాలనీ, అల్పత్వాన్నీ మూఢనమ్మకాలనూ, దురాచారాలనూ అధిక్షేపించిన రీతిగా— దాన్ని అనుసరించే శ్రీ వీరేశలింగం పంతులుగారు తెలుగు దేశంలోని ఆనాటి పరిస్థితులను మనస్సులో పెట్టుకుని దీన్ని రచించారు ఆంగ్ల గ్రంథంలో 'లిల్లిపుట్, బ్రాబ్డింగ్నాగ్' భాగాలున్నట్లే యిందులోనూ 'అడుమలయాళం, లంకాద్వీపం' అనే రెండు భాగాలున్నవి మొదటి భాగంలో స్త్రీల పరిస్థితులూ, రెండవదానిలో మూఢ విశ్వాసాలూ తీవ్రంగా విమర్శించబడినవి. ఈ పుస్తకం కూడా ప్రజల ఆదరాన్ని చూరగొని ఎక్కువ ప్రచారాన్ని పొందినది

అపేక్షణీయాలూ, అముల్యాలూ అయిన ఈ పుస్తకాలను వర్ణముఖ చిత్రాలతో కూడా మేలు కాగితాలపయి చక్కగా ముద్రింపించి వాఙ్మయ సేవ చేయబూనుకున్న శేషాచలం కంపెనీ వారిని అభినందించవలసి ఉన్నది

—అంగీరస

విశాలాంధ్ర సమైక్యత

తెలుగువారు చదువతగ్గ పుస్తకం రచన శ్రీ కాశీరాజు హనుమంతరావు, 80 పేజీలు వెల రూపాయి ప్రాక్ప్రతీచి గ్రంథమాల కార్యాలయం, దానవాయిపేట, రాజమండ్రి—3

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor, S. Sambhu Prasad.



అరిగిపోతున్నది వళ్ళు!

కష్టించి పనిచేసే ప్రతినిమిషం ఖర్చవుతుంటుంది వంట్లో గ్లూకోస్.






అలుపు అనగా గ్లూకోస్‌కొఱకు శరీరము పెట్టు మొఱ. గ్లాక్సోస్-డి, శుద్ధ గ్లూకోస్ పౌడర్, నిమిషాలమీద తిరిగి శక్తి కలిగిస్తుంది.

మీ శరీరంలో శక్తిని పుట్టించే మూలధనమే గ్లూకోస్. శరీరంలో గ్లూకోస్ తగ్గినకొలది మీరు బాగా డస్సిపోతారు. అప్పుడే వెంటనే గ్లూకోస్ పుచ్చుకోండి. తీయగనుండు గ్లాక్సోస్-డి పాలలోగాని, పళ్ళరసాలలోగాని, మంచి నీళ్ళలోగాని, లేదా వట్టిగగాని తీసుకోవచ్చు. గుర్తుంచుకోండి, అందరు కోరేది గ్లాక్సోస్-డి యే.

కొన్ని పైసలకే దొరకును తక్షణ శక్తి



గ్లాక్సోస్-డి

గ్లాక్సో యొక్క గ్లూకోస్ పౌడర్

dCA-GL 4a tel